# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

సోమవారం, మార్చి 16, 2015

**MONDAY, 16TH MARCH, 2015**

14వ శాసన సభ 4 వ సమావేశం, వాల్యూం–7 నంబరు–1

**14TH L.A. IV – SESSION, VOL- 7NO.-1**

శక సంవత్సరం–1936, ఫాల్గుణ –26

**26- Phalguna, 1936 – S.E.**

శాసన సభ సచివాలయం
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు– 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS, NAMPALLY**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | డా. కోడెల శివప్రసాదరావు |
| ఉప సభాపతి | : | శ్రీ మండలి బుద్ధప్రసాద్ |
| కార్యదర్శి(ఇంచార్జ్) | : | శ్రీ కె.సత్యనారాయణ రావు |
| ఉప కారదర్శులు | : | శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎం. విజయరాజు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.వి.సుబ్బారెడ్డి<br>శ్రీ కె.రాజకుమార్<br>శ్రీమతి ఆర్.వనితారాణి<br>శ్రీ పి.నరసింహ<br>శ్రీ బి.కమలాకర్<br>డా. వై.కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె.వెంకటేశ్వరరావు<br>శ్రీ డి.జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి.ప్రభాకర్‌రావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ శ్రీనివాస్ అల్లాడి |

---

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

**(14వ శాసన సభ)**
**(నాల్గవ సమావేశము : - ఆరవ రోజు )**

**సోమవారం, మార్చి 16, 2015**
**సభ ఉ.గం.9.00 ని. లకు ప్రారంభమైనది**
**(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)**

--------------

## విషయ సూచిక


| | | | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | సభా సమావేశం (ఉ.గం.9.00 ని.) | ..... | 5 |
| 2. | వాయిదా తీర్మానం – తిరస్కృతి (సుబాబుల్ మరియు జామాయిల్ రైతులకు గిట్టుబాటు ధరను కల్పించుటకై మరియు వారి సమస్యలపైన) | .... | 5 |
| 3. | నక్షత్ర గుర్తు గల ప్రశ్నలు–సమాధానాలు | ..... | 6–43 |
| 4. | సభాపతిచే ప్రకటన **(Cut Motions on Demands for Grants on Budget 2015-16)** | ..... | 43 |
| 5. | సభా సమక్షంలో ఉంచిన పత్రములు | ..... | 44 |
| 6. | ప్రభుత్వ బిల్లును సభలో ప్రవేశపెట్టుట **moving of Government Bills.** | ..... | 44 & 45 |
| 7. | జీరో అవర్ | ..... | 45–53 |
| 8. | నిబంధన 344 క్రింద చర్చ (నదుల అనుసంధానం గురించి) | ..... | 53/67–81 |
| 9. | సభాపతిచే ప్రకటన (అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి 115వ జయంతి సందర్భంగా నివాళి) | ..... | 81–82 |
| 10. | నిబంధన 344 క్రింద చర్చ కొనసాగింపు | ..... | 82–87 |
| 11. | సభ వాయిదా(మ.గం.2.00 ని.) | ...... | 87 |

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## 14వ శాసనసభ, 4వ సమావేశం

## సోమవారం, 16వ తేది మార్చి, 2015

* * *

**(సభ ఉదయం 09.00 లకు సమావేశమైనది.**
**గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

**గౌరవ సభాపతి : వాయిదా తీర్మానం. సుబాబుల్ మరియు జామాయిల్ రైతులకు గిట్టుబాటు ధరను కల్పించుటకై మరియు వారి సమస్యల పైన శ్రీ ఎ.సురేష్ మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడమైనది.**

(ఈ దశలో 'రైతుల బకాయిలను పేపర్ మిల్లు యజమానులు వెంటనే చెల్లించాలి ', 'సుబాబుల్ బోర్డును తక్షణం ఏర్పాటు చేయాలి' మరియు 'మార్కెట్ కమిటీల ద్వారా కొనుగోలు ఒప్పందాలను కల్పించాలి' అని వ్రాసి ఉన్న ప్లకార్డులను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు సభలో ప్రదర్శించారు)

శ్రీ ఎ.సురేష్ (సంతనూతలపాడు)ః కోట్ల రూపాయలు రైతుల బకాయిలు మిగిలిపోయాయి సార్. (మైక్ లేకుండా)

శ్రీ జి.రవికుమార్ (అద్దంకి) ః రైతులు ఇబ్బందులు పడుతున్నారు సార్. (మైక్ లేకుండా)

గౌరవ సభాపతి ః సుబాబుల్ మరియు జామాయిల్ ఫార్మర్స్ ఇష్యూస్ ఉన్నాయి. మీరు ప్రాపర్ ఫామ్‌లో నోటీసు ఇవ్వండి, we will take up in the next Agenda. That is what I am saying. Let us go to the Question Hour. Ok, agreed.

శ్రీ ఎ.సురేష్ః ఇది ఇంపార్టెంట్ ఇష్యూ సార్.

MR.SPEAKER: Every item in the agenda is important. మీరు ప్రాపర్ ఫామ్‌లో నోటీసు ఇవ్వండి. We will take it in the Agenda. Please be seated.

(అంతరాయం)

**Now, Question Hour please. Question No.812. Minister for Rural Development.**

Please cooperate and be seated. We will take it during the appropriate time. Please give Notice to it.

**MR.SPEAKER: Now, Question No. 812 ; Minister Garu.**

**ప్రశ్న నెం.812 (51) శ్రీ పెన్మత్స విష్ణు కుమార్ రాజు, ఎం.ఎల్.ఏ.,**

**గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, గృహనిర్మాణం, పారిశుద్ధ్యశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?**

అ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వృద్ధాప్య పింఛను, వితంతు పింఛను మరియు వికలాంగ పింఛన్లకు అర్హులైన ప్రజలు చాలా మంది ఉన్నారనే విషయం వాస్తవమేనా? అయితే, సదరు వ్యక్తులకు కొత్త పింఛన్లను ఎప్పటిలోగా పరిశీలించడమవుతుంది?

ఆ) తపాలా కార్యాలయాల ద్వారా పింఛన్లను జారీ చేస్తున్నప్పటి నుండి వృద్ధాప్య, వితంతు మరియు వికలాంగ పింఛనుదారులు తీవ్రమైన అసౌకర్యము, సమస్యలను ఎదుర్కొంటున్న విషయం ప్రభుత్వానికి తెలుసా? అయితే, పింఛనుదారులకు అసౌకర్యాన్ని తొలగించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యుపాయ చర్యలు ఏమిటి?

ఇ) 2014, అక్టోబరు నుండి అధిక సంఖ్యలో పింఛన్లను నిలుపుదల చేయబడిన విషయం, విశాఖపట్టణం నగరంలో అర్హత గల 4,868 పింఛన్లను పునరుద్ధరించడం కోసం ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద పెండింగులో ఉన్నాయని ప్రభుత్వానికి తెలుసా? అయితే, అర్హులైన వారికి ఎప్పటిలోగా పింఛన్లను పునరుద్ధరించడమవుతుంది?

**గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, గృహనిర్మాణం, పారిశుద్ధ్యశాఖ మంత్రి (శ్రీమతి కె.మృణాళిని):**

అ) 25-10-2014 నాటికి అర్హులైన మొత్తం 2,36,391 మందికి ప్రభుత్వం కొత్త పింఛన్లను మంజూరు చేసింది. పింఛను మంజూరు కోసం 05.03.2015 నాటికి ఆన్‌లైన్ ద్వారా అందిన 5,21,210 కొత్త దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయి. వీటిని రాష్ట్ర స్థాయిలో పరిశీలన చేసి, గ్రామ స్థాయిలో పని చేస్తున్న జన్మభూమి పెన్షన్ కమిటీ, విలేజ్ సెక్రటరీలు, పంచాయితీ సర్పంచులు వీటిని వెరిఫై చేసిన తర్వాత మండల స్థాయిలో రీవెరిఫికేషన్ చేసిన అనంతరం వీటిని పరిగణనలోనికి తీసుకుంటాము. 17.09.2014 తేదీ గల పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి (ఆర్‌డి-I) శాఖ, జీ.ఓ.ఎంఎస్.నెం.135 లోని మార్గదర్శకాల ప్రకారం అర్హులైన వారికి మంజూరు చేయడమవుతుంది.

ఆ) 8772 తపాలా కార్యాలయాలకు అదనంగా 3474 గ్రామీణ డాక్ సేవక్‌లు కూడా పింఛన్లను పంపిణీ చేస్తున్నారు. పింఛన్ల బహుళ పంపిణీపై పశ్చిమ గోదావరి జిల్లా, దెందులూరు మండలంలో ఒక పైలట్ ప్రాజెక్టును చేపట్టడమవుతున్నది. దీని ద్వారా అక్కడ ఉన్న 14 గ్రామ పంచాయితీలే కాకుండా, మీ సేవ కార్యాలయాలు, ఫెయిర్ ప్రైస్ షాపులు, బ్యాంకింగ్ కరస్పాడెన్సు, గ్రామ పంచాయితీ సెక్రటరీల ద్వారా డిస్ట్రిబ్యూషన్ జరుగుతోంది. ఈ విధంగా చేయడం వల్ల మొదటిరోజు ఒక్కరోజే 75 శాతం పెన్షన్లను పంపిణీ చేయడం జరిగింది. అదే విధంగా కృష్ణా జిల్లాలో బ్యాంక్ అకౌంట్ల ద్వారా కూడా పంపిణీ కార్యక్రమాన్ని ఒక మోడల్ కార్యక్రమంగా చేపడుతున్నాము. ఇవి రెండు పరిశీలన చేసిన తర్వాత ఈ విధానం కన్వీనియంట్‌గా ఉన్న పక్షంలో భవిష్యత్తులో పెన్షన్ల పంపిణీని ప్రభుత్వం సజావుగా చేయడానికి సహకరిస్తాయనే ఆలోచనతో ఈ విధంగా చేయడం జరిగింది.

ఇ) విశాఖపట్టణం నగరంలో 4868 మందికిగాను అర్హులైన వారందరూ 2015, ఏప్రిల్ 1 నుండి పింఛన్లను పొందుతారు.

శ్రీ పి. విష్ణు కుమార్ రాజు (విశాఖపట్నం నార్త్ ): అధ్యక్షా, రూ.200 నుంచి రూ.1000 తర్వాత రూ.1500 లకు పింఛన్‌ను పెంచడం వలన పింఛన్లను పొందుతున్న లబ్ధిదారులందరూ చాలా సంతోషపడ్డారు. అది గౌరవ ముఖ్యమంత్రి గారు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారుతీసుకున్న నిర్ణయం. అందరు సంతోషపడ్డారు. కానీ పింఛన్లను ఫైనలైజ్ చేసేటప్పుడు, జన్మభూమి కమిటీ పాత పింఛన్లను వెరిఫై చేయడానికి క్షేత్ర స్థాయికి వెళ్లినప్పుడు అక్కడ లబ్ధిదారులు ఇంట్లో లేనప్పుడు వారు లేనట్లు రికార్డు చేయడం జరిగింది. తర్వాత మళ్లీ వాళ్లు వచ్చిన తర్వాత మరలా కమిటీ వెరిఫై చేసి మరలా వాళ్లు అర్హులని చెప్పినప్పటికీ వారికి పింఛన్లు

అందడం లేదు. అటువంటి పింఛన్లు మా ఒక్క నియోజక వర్గంలోనే సుమారు 1577 ఆగిపోయాయి. విశాఖపట్టణం జీవీఎంసీ పరిధిలో 4642 పింఛన్లు ఆగిపోయాయి. ఈ విధంగా చాలా మంది పింఛన్ల కోసం వేచిచూస్తున్నారు. సెప్టెంబర్ నుంచి ఇప్పటి వరకు పింఛన్లు రాని పరిస్థితి ఉంది.

అలాగే పింఛన్ల డిస్ట్రిబ్యూషన్‌ను పోస్టాఫీసుల ద్వారా చేస్తున్నారు. దాని వల్ల లబ్ధిదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఎందుకంటే పోస్టాఫీసు దగ్గర మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడం, మండుటెండలు ఉన్నప్పటికీ షామియానాను కూడా వారు ఏర్పాటు చేయడం లేదు. ఒకటవ తారీకు నుండి 10 తారీకు వరకు పింఛన్లను డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. దానిమూలంగా వృద్ధులందరు అక్కడకు వెళ్లడం జరుగుతోంది. కొంత మందికి వేలి ముద్రలు పడటం లేదు. వృద్ధులకు వేలి ముద్రలు సక్రమంగా లేకపోవడం వలన వాళ్లకు పింఛన్లను ఆపేసే పరిస్థితి ఏర్పడింది. పోస్టల్ డిపార్ట్‌మెంటు వారు రూల్ ప్రకారం నడుచుకుంటారు కాబట్టి పింఛన్లను ఇవ్వడం లేదు. దయచేసి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని, పింఛన్లను డైరెక్ట్‌గా బ్యాంక్ అకౌంట్లలో డిపాజిట్ చేసినట్లయితే చాలా బాగుంటుందనేది ఎక్కువ మంది కోరిక, లేదంటే పోస్టల్ డిపార్ట్‌మెంటు వారు ఒకటో తారీకు నుండి 15వ తారీకు వరకు సమయాన్ని పొడిగించి పింఛన్లను అందజేయాలి. తర్వాత వార్డ్స్‌లో ఎక్కడైతే సామాజిక భవనాలు ఉన్నాయో, అవి జీవీఎంసీ భవనాలు గానీ ప్రభుత్వ భవనాలు గానీ అక్కడికి పోస్టల్ డిపార్ట్‌మెంటు వారు వెళ్లి పింఛన్లను పంపిణీ చేయాల్సిందిగా కోరుతున్నాము. లేకపోతే అందరూ నిలబడుతున్నారు వందల మంది వస్తున్నారు. సాయంత్రం వరకు వేచిచూస్తున్నారు. చాలా ఇబ్బందులు పడుతున్నారు. దయచేసి ఈ విషయం మీద ప్రభుత్వం తగిన శ్రద్ధను తీసుకొని, వెంటనే దానికి పరిష్కార మార్గాలను చూపాలి. బ్యాంకు అకౌంట్లలో డిపాజిట్ చేస్తే చాలా బాగుంటుంది. దీనిని పరిశీలించాల్సిందిగా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ ఆర్. వెంకట సుజయ్ కృష్ణ రంగారావు (బొబ్బిలి) : అధ్యక్షా, ఈ పింఛన్లకు సంబంధించి జన్మభూమి కమిటీ, విలేజ్ సెక్రటరీ, మండల స్థాయి అదే విధంగా జిల్లా స్థాయి కమిటీ వీళ్లందరూ ఈ పింఛన్లను ఎంపిక చేయడంలోనూ తొలగించడంలోనూ కలుగజేసుకుంటున్నారు. ఒక అనర్హుడికి పింఛన్ మంజూరైనా లేక ఒక అర్హుడికి పింఛన్ రాకుండా పోయినా ఎవరిది బాధ్యత అనే విషయాన్ని ప్రభుత్వం స్పష్టంగా చెప్పినట్లయితే పొరపాట్లు జరగకుండా ఉండే దానికి అవకాశం ఉంటుంది. లేకపోతే ఒకరి మీద ఒకరు తప్పులను వేసుకునే అవకాశం ఉంటుంది. కాబట్టి స్పష్టంగా మంత్రి గారు తప్పు జరిగినప్పుడు ఎవరిది బాధ్యత అనేది చెప్పగలిగితే తప్పనిసరిగా తప్పులు జరగకుండా ఉండే అవకాశం ఉంటుంది.

శ్రీ డి.నరేంద్రకుమార్ (పొన్నూరు) : అధ్యక్షా, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీల్లో భాగంగా పింఛన్‌ని రూ.200 నుంచి రూ.1000 చేయడమనేది గొప్ప చారిత్రాత్మక నిర్ణయం. ఈ పింఛన్ల పంపిణీని చూసినప్పుడు మున్సిపాలిటీలు, పోస్టాఫీసుల ద్వారా పంపిణీ చేయడం వలన దాదాపు నాలుగైదు వార్డులకు కలిపి పోస్టాఫీసులు పంపిణీ చేయాల్సిన నేపథ్యంలో వృద్ధులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అక్కడ సరైన వసతులు లేకపోవడం, అందరూ వెళ్లినప్పుడు పోస్టాఫీసు పరంగా ఇంటర్‌నెట్ పని చేయడంలేదనో వేలి ముద్రలు పడటంలేదనో వృద్ధులు ఒకటికి రెండు సారు తిరగాల్సివస్తోంది. అలాగే పెద్ద గ్రామాలను తీసుకుంటే పోస్టాఫీసుల ద్వారా పంపిణీ చేయాలన్నప్పుడు ఊర్లోనే దాదాపు రెండు కిలో మీటర్ల దాక వృద్ధులు నడిచి వెళ్లాల్సిన పరిస్థితులు ఉన్నాయి. వృద్ధులు తీవ్రమైన అసౌకర్యానికి గురవుతున్నారు. నేను మంత్రి గారిని తమరి ద్వారా కోరేదేమంటే, రెండు చోట్ల మేము పైలెట్ ప్రాజెక్ట్ క్రింద తీసుకుంటున్నామని ఇప్పుడే మంత్రి గారు చెప్పారు. ఎందుకంటే రాబోయేది వేసవి కాలమని మంత్రిగారు గుర్తు పెట్టుకోవాలి. ఇవాళ ఇప్పటికే ఎండలు విపరీతంగా ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో మనం చూశాము చిన్న చిన్న ఇబ్బందుల కారణంగా ఒకళ్లిద్దరు ప్రాణాలను కోల్పోయిన పరిస్థితులు ఉన్నాయి. రాబోయేది వేసవి కాలం కాబట్టి మీరు త్వరగా పింఛన్లను ఇంటింటికి పంపిణీ చేసే ఏర్పాట్లు చేస్తే బాగుంటుంది. నేను మంత్రి గారిని కోరేదేమంటే ఎప్పటిలోగా మీరు ఇంటింటికీ పింఛన్లను పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుడతారో స్పష్టంగా తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

...

శ్రీ ఎం.సునీల్ కుమార్ (పూతలపట్టు): అధ్యక్షా, పెన్షన్స్ విషయంలో వికలాంగులకు జరుగుతున్న అన్యాయాన్ని ఈ సభ ద్వారా గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకురావాలని నేను భావిస్తున్నాను. వికలాంగులకు సంబంధించిన అంగవైకల్యానికి గాను (the percentage of disability) డిసెబిలిటి సర్టిఫికేట్‌ను **సదరం** క్యాంపులో ఇస్తుంటారు. ఆ **సదరం** క్యాంపు నందు సంబంధిత శరీర భాగంలో ఉన్న అంగవైకల్య శాతాన్ని గుర్తించేందుకు గాను ఒక స్పెషలిస్ట్ ఏర్పాటుకాబడి ఉండి, అన్ని నిబంధనలకు అనుగుణంగా అంగవైకల్య శాతాన్ని గుర్తించి ఒక సర్టిఫికేట్‌ను జారీ చేయడమనేది జరుగుతోంది. ఆ విభాగానికి సంబంధించి ఒక ఆర్.ఎం.ఓ.తో పాటు ఒక సూపరింటెండెంట్ మరియు concerned specialist సంతకం చేసినటువంటి సర్టిఫికేట్‌ను జారీ చేయడం జరుగుతోంది. అటువంటి సర్టిఫికేట్‌ను ఈనాడు చట్టబద్ధత లేనటువంటి కమిటీ ఏదైతే ఏర్పాటుకాబడి ఉందో, ఆ కమిటీ సంబంధిత వికలాంగుడికి పెన్షన్ ఇచ్చే విషయంలో సర్టిఫికేట్‌ను తిరస్కరించడం జరుగుతోంది.

ఆ కారణంగానే చిత్తూరు జిల్లాలోని నా నియోజకవర్గమైన పూతలపట్టు నందు సుమారు 148 వికలాంగుల పెన్షన్లను, "మీకు అంగవైకల్యం లేదనే" సాకు చూపించి, అర్హత ఉన్నప్పటికి చట్టబద్ధత లేనటువంటి కమిటీ దరఖాస్తును త్రోసిపుచ్చడం జరిగింది. మెడికల్ పర్సన్స్ ఇచ్చినటువంటి సర్టిఫికేట్‌ను నాన్ మెడికల్ పర్సన్స్ ఏ విధంగా దరఖాస్తులను

త్రోసిపుచ్చుతారో గౌరవ మంత్రి గారు వివరించాల్సిందిగా కోరుతున్నాను. కాబట్టి సదరు విషయాన్ని గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. దయచేసి వికలాంగులకు న్యాయం చేయాలని నేను మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పి.జి.వి.ఆర్ .నాయుడు (విశాఖపట్నం-వెస్ట్): అధ్యక్షా, రాష్ట్రం ప్రస్తుతమున్న కష్టకాలంలో కూడా అర్హులైన వారికి గతంలో పొందుతున్న పెన్షన్ మొత్తాన్ని పెంచి ఇచ్చే కార్యక్రమాన్ని ప్రభుత్వం తీసుకుని అమలుచేసిన తరువాత ప్రజల్లో చాలా మంచి పేరు వచ్చింది. అయితే, పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులందరికి చాలా ఆనందంగా ఉంది. కానీ, ఎవరైతే నెలకు రూ.200/- ల పెన్షన్ పొందుతూ వివిధ కారణాల వల్ల ప్రస్తుతం రద్దు కాబడినాయో ఆయా వర్గాల ప్రజల్లో చాలా ఆందోళన కూడా వ్యక్తమవుతోంది. ఎక్కడికెళ్లినా అదే పరిస్థితి కనబడుతోంది. ముఖ్యంగా ప్రధాన నగరాల్లో ఎక్కువగా కనబడుతోంది.

అధ్యక్షా, గతంలో విశాఖపట్టణం నగరంలో నిత్యావసర వస్తువుల పంపిణీకి సంబంధించిన రేషన్ కార్డులపైన నమోదుకాబడిన వయసు గురించి అంతగా పట్టించుకున్నది లేదు. అందులో కూడా వయసు తక్కువగా ఉందనే కారణంగా రేషన్ కార్డ్ రద్దు అయిన లబ్ధిదారుల విషయంలో విశాఖపట్టణంలోని కె.జి.హెచ్. నందు time bound programme పెట్టి సర్టిఫికేట్‌ను ఇచ్చే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఆ విధంగానే time period ప్రాసెస్‌ను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తే ప్రయోజనం ఉంటుంది. ముఖ్యంగా జన్మభూమి కమిటీ సిఫార్సుల మేరకు సర్టిఫికేట్‌ను ఇస్తున్నట్టుగా సమాచారం ఉంది. సామాన్య ప్రజానీకం నివసించే చిన్న, చిన్న గ్రామాల్లోనైతె జన్మభూమి కమిటీ సిఫార్సుల మేరకు సర్టిఫికేట్‌ను ఇచ్చే పద్ధతి ప్రయోజనం చేకూరే అవకాశం ఉంటుంది కానీ, డివిజన్ స్థాయిలో, నగరాల్లో గానీ చాలా ఎక్కువ మంది నివసించే అవకాశం ఉంటుంది కాబట్టి ప్రాధాన్యతా క్రమంలో జన్మభూమి కమిటీలను ఏర్పాటుచేసి ఆ కమిటీ సిఫార్సుల మేరకు పెన్షన్ మంజూరు చేసే కార్యక్రమాన్ని చేపట్టినట్లైతే ప్రయోజనం చేకూరుతుంది.

అధ్యక్షా, ముఖ్యంగా వితంతు పెన్షన్ విషయంలో ఎప్పుడో పది, పదహేను సంవత్సరాల క్రితం భర్త చనిపోతే ఆనాటి నుంచి ఈనాటి వరకు వితంతు పెన్షన్ అందే మహిళలకు ప్రస్తుతం పెన్షన్ ఇచ్చే విషయంలో ప్రభుత్వం మరొకసారి "మరణ ధృవీకరణ పత్రాన్ని" అడుగుతోంది. ఎప్పుడో విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నుంచి వలస వచ్చి విశాఖపట్టణం నందు స్థిరపడిన నిరుపేదలు చాలా మంది ఉన్నారు. అలాంటి పేద మహిళలు మరొకసారి భర్త యొక్క "మరణ ధృవీకరణ పత్రాన్ని" పొందడానికి ఇబ్బందిగా ఉంటోంది. మరల "మరణ ధృవీకరణ పత్రం" పొందడానికి గాను వారి వారి జిల్లాలకు వెళ్లడమే గాకుండా చాలా ఇబ్బందులకు గురౌతున్నారు. తీరా వారు ఆనాటి వరకు నివాసం ఉన్న సంబంధిత జిల్లాలో గానీ, ప్రస్తుతం నివసిస్తున్న జిల్లాలోగానీ మరొకసారి "మరణ ధృవీకరణ పత్రాన్ని" అధికారులు ఇచ్చే విషయంలో శ్రద్ధ

కనబర్చడం లేదు. తద్వారా ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు పడుతోంది. కాబట్టి ఈ రెండు అంశాలపైన ప్రభుత్వం ఒక డైరెక్షన్ అధికారులకిస్తే బాగుంటుందని నేను భావిస్తున్నాను. గౌరవ మంత్రి గారు రెండు అంశాలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా తమరి ద్వారా నేను కోరుతున్నాను.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు (రాజోలు): అధ్యక్షా, బహుశా, భారతదేశంలోనే ఏ రాష్ట్రంలో లేనటువంటి విధంగా భారీయెత్తున నిరుపేదలనే అంశం కాకపోయినా వయస్సు రీత్యా పెద్దవాళ్లు గానీ, పుట్టుకతోటే అంగవైకల్యంతో ఉన్న వికలాంగుల విషయంలో గానీ, మనతో సమానంగా జీవించాల్సినటువంటి నిరుపేద వికలాంగులు, వయసు రీత్యా పెద్దలను, ఏ ఆధారం లేనటువంటి వాళ్లను ఆదుకోవాలనే ఏకైక లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికపరమైన ప్రోత్సాహన్ని మొట్టమొదటిగా ఇవ్వడమనే విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికే ఆ గౌరవం దక్కుతుంది. అర్హులైన ప్రతి నిరుపేదకు పెన్షన్ ఇవ్వాలనేదే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుంది. అయితే, ప్రతి నిరుపేద ప్రభుత్వ ఆఫీసులకెళ్లి సర్టిఫికేట్ సకాలంలో పొందడమనేది జరగదు. అదే విధంగా ప్రభుత్వాధికారులు లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లే సమయంలో లబ్ధిదారుడు ఇంటివద్ద ఉండే అవకాశం కూడా లేకపోవడం వల్ల కొద్దిగా ఇబ్బందులను పేద ప్రజానీకం ఎదుర్కొంటోంది. అర్హత ఉన్నప్పటికి కూడా దరఖాస్తు చేసుకునే విధానం తెలియకపోవడం వల్ల కూడా కొంతమంది ఇబ్బందులు పడుతున్నారు. మానవనీయతతో కూడుకున్న గొప్ప కార్యక్రమం ఈ పెన్షన్స్ ఇచ్చే కార్యక్రమం కాబట్టి సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు ప్రత్యేకంగా వీడియో కాన్ఫరెన్స్‌లను ఏర్పాటు చేసి, అర్హులైన వారందరికి పెన్షన్స్‌ను మంజూరు చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను. అధికారులు ఎప్పటికప్పుడు లబ్ధిదారుల నుంచి సమాచారాన్ని సేకరించి, వారానికొకసారి వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించి, త్వరితగతిన పెన్షన్లను మంజూరు చేయాల్సి ఉంది. పెన్షన్స్ మంజూరు అంశానికి ప్రాధాన్యతనిచ్చే అర్హులైన వారందరికి సత్వరమే పెన్షన్స్‌ను మంజూరు చేయవల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని మరొకసారి విన్నవిస్తున్నాను.

శ్రీ చింతమనేని ప్రభాకర్ (దెందులూరు): అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లాలోని దెందులూరు నియోజకవర్గ పరిధిలోని దెందులూరు మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు క్రింద ప్రభుత్వం తీసుకుని ఒకేరోజు అర్హులైన నిరుపేదలందరికి పెన్షన్ అందించేందుకుగాను నిర్ణయం తీసుకున్నందుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. అయితే, అర్హులైన నిరుపేదలకు సహకార సంఘాల ద్వారా కూడా పెన్షన్లను అందించే కార్యక్రమాన్ని ఇంక్లూడ్ చేయాలని గౌరవ మంత్రి గారిని తమరి ద్వారా కోరుతున్నాను. ఏదైతే నాలుగైదు ఏజెన్సీలను ప్రభుత్వం ఫిక్సప్ చేసిందో, అందులో సహకార సంఘాలను కూడా ఇంక్లూడ్ చేసినట్లైతే ఇంకా త్వరితగతిన అర్హులైన వారికి సకాలంలో పెన్షన్ అందే అవకాశం ఉంటుంది. ఆ అవకాశం కల్పించవల్సిందిగా సహకార బ్యాంకు సిబ్బంది గానీ, సహకార సంఘాలు గానీ నన్ను కోరడం జరిగింది. గతంలో ఉన్న పెన్షన్ మొత్తాన్ని పెంచి ప్రస్తుతం నిరుపేదలకు అందిస్తోన్న పెన్షన్

మొత్తం రూ.1000/-, రూ.1,500/- లు ఏదైతే ఉందో ఆ మొత్తాన్ని ప్రభుత్వం ప్రతి నెల ఒకటవ తారీఖు రోజునే అందించినట్లైతే ప్రయోజనం చేకూరుతుంది. ప్రజానీకం పెంచిన మొత్తం ప్రకారం పెన్షన్ అందడం వల్ల సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారు. తద్వారా ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తోంది. అర్హులైన వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు వారి ఇళ్ల వద్దకు వెళ్లి తలుపుకొట్టి పెన్షన్ మొత్తాన్ని అందించే కార్యక్రమం మా దెందులూరు మండలంలో జరిగింది కాబట్టి అదే విధానాన్ని రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగించాలని గౌరవ సభ్యులు, శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ గారు కూడా సూచించారు. ఆ అంశంలో ప్రభుత్వం ప్రాధాన్యతనిచ్చి రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన నిరుపేదలకు సకాలంలో పెన్షన్ మొత్తం అందే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా తమరిద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి కిమిడి మృణాళిని (చీపురుపల్లి): అధ్యక్షా, పెన్షన్స్ పథకమనేది మన అన్న, ఆనాడు ముఖ్యమంత్రిగా వున్న గౌరవ శ్రీ నందమూరి తారకరామారావు గారు ప్రవేశపెట్టిన గొప్ప సంక్షేమ కార్యక్రమం. పేదవాడు సంతోషంగా ఉండాలనే ఉద్దేశంతో, కడుపునిండా తిండి తినాలని, ఉండటానికి నీడ కల్పించాలని, కట్టుకోవడానికి బట్ట ఇవ్వాలనే ఉద్దేశంతో కూడు, గుడ్డ, నీడ అనే కార్యక్రమం ద్వారా స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు గారు పేద వాళ్లకు అవసరమైన సంక్షేమ కార్యక్రమాలను పెద్దయెత్తున చేపడుతూ పెన్షన్లను ఇచ్చే కార్యక్రమాన్ని ఆనాటి తెలుగు దేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ప్రారంభించడం జరిగింది. ఆ విధంగా భారతదేశంలోనే మన ఆంధ్రరాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలను పెద్దయెత్తున నిర్వహించడం జరుగుతోంది. అందులో భాగంగానే పెన్షన్లనిచ్చే కార్యక్రమం కూడా పెద్దయెత్తున్న నిర్వహించబడుతోంది. అయితే, మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికలకు ముందు మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తెలుగు దేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలోనే ఏదైతే వృద్ధాప్య పెన్షన్, వితంతు పెన్షన్, వికలాంగుల విషయంలో 80% పైబడి అంగవైకల్యం ఉన్న వాళ్లకు, కల్లుగీత కార్మికులకు, చేనేత కార్మికులకు కూడా ఆనాటి వరకు పొందుతున్న రెండు వందల రూపాయల పెన్షన్‌ను అధికారంలోకి వచ్చిన తరువాత వెయ్యి రూపాయలకు పెన్షన్ మొత్తాన్ని పెంచడం జరిగింది. అదే విధంగా 80% పైబడి అంగవైకల్యం ఉన్న వికలాంగులకు ఆనాటి వరకు ప్రభుత్వం కల్పిస్తున్న రూ.500/- ల నుంచి రూ.1,500/- లకు పెన్షన్ మొత్తాన్ని పెంచడం జరిగింది.

అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం ఈనాడు దాదాపు 41 లక్షల 20 వేల 779 మందికి వివిధ రకాలైన పెన్షన్లను నెలవారీగా అందిస్తోంది. ప్రతి నెల ప్రభుత్వం అర్హులైన వారందరి సంక్షేమం కొరకు వివిధ రకాల పెన్షన్ల క్రింద రూ.435.57 లక్షలను డిస్ట్రిబ్యూట్ చేస్తోంది. అదే విధంగా సంవత్సరానికి రూ.5,226.84 కోట్లు వివిధ రకాలైన పెన్షన్ల రూపంలో నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం పంపిణీ చేయడం జరుగుతోంది. అదే విధంగా ఈనెలలో ప్రభుత్వం (నెలసరి చెల్లింపుల క్రింద) 77,124 మందికి పంపిణీ చేస్తోంది. అందుకు గాను ప్రభుత్వం అదనంగా

రూ.8 కోట్ల 15 లక్షల ప్రతినెల పెంపుదల జరిగింది. ఆ విధంగా మరో రూ.443.72 కోట్లు ఏప్రియల్ మాసం నుంచి ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తోంది.

అదేవిధంగా కొత్తగా పెన్షన్ సదుపాయం కల్పించమని లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారు. అందు నిమిత్తం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వానికి అందిన సుమారు 5 లక్షల 90 వేల దరఖాస్తుల విషయంలో స్టేట్ లెవెల్ నందు వెరిఫికేషన్ జరిగింది. అర్హులైన వారి జాబితాను గ్రామ కమిటీలకు, మండల కమిటీలకు పంపించడం కూడా జరుగుతుంది. ఆ విధంగా పెద్దయెత్తున అర్హులైన వారికి పెన్షన్ ఇచ్చే కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోంది.

....

అదే విధంగా సుమారు అయిదు లక్షల తొంభైవేల మంది కొత్తగా దరఖాస్తులు పెట్టుకున్నారు. వాటన్నింటిపై స్టేట్ లెవల్ వెరిఫికేషన్ జరిగింది, గ్రామ కమిటీలకు మండల కమిటీలకు కూడా పంపించడం జరుగుతోంది. ఎక్కడా లేని విధంగా పెన్షన్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు గారు ఆధ్వర్యంలో పెద్దయెత్తున అమలు చేయడం జరుగుతోంది. అర్హులైన పేదలకు పెన్షన్ ఇచ్చే విషయంలో రూపాయి స్థానంలో పది రూపాయలు ఖర్చైనా ఫరవాలేదు నేను ఖర్చుచేస్తాను, పేదవారి కళ్లలో ఆనందాన్ని చూడాలనే సత్‌సంకల్పంతో ఉన్నారు. వృద్ధులు, వికలాంగులు, చేనేతపనివారు, గీతకార్మికులు వీరందరికీ ఎవరైతే అణగారిన వర్గాలున్నారో వారందరూ సంతోషంగా ఉండాలనీ వారికి కావల్సిన ఆహారం, మందుల కొరకు తమ పిల్లలపై ఆధారపడకుండా, ప్రభుత్వ పరంగా అందించే ఈ సహాయం ద్వారా లబ్ధి పొందాలనీ, పేదవాడి కళ్లలో ఆనందాన్ని చూడాలని ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. ప్రధానంగా గౌరవ సభ్యులు రాజు గారు అడిగిన ప్రశ్న జీవీఎంసీ పరిధిల 4660 దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయన్నారు వాటిని ఈ నెల తరువాత ఏప్రిల్ మొదటి నుండి ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా పెద్దవారిపట్ల జాగ్రత్తలు తీసుకోవాలి, ఏప్రిల్ నెల నుండి ఎండ ఎక్కువగా ఉంటుందని, తగిన సహాయక ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు.

గతనెల నుండి ఎండకు ఎక్కడికక్కడ షామీయానాలు వేయించి, మంచినీళ్లను ఏర్పాటు చేసి పెన్షన్స్ పుచ్చుకునే సమయంలో ఎవరూ ఇబ్బంది పడకూడదని ఏర్పాట్లు చేయడం జరిగింది. ఆ విధంగా ఏర్పాట్లు చేయాల్సిందిగా ఎప్పటికప్పుడు అధికారులకు ముఖ్యమంత్రిగారు గైడ్‌లైన్స్ ఇస్తున్నారు. పెన్షన్ పంపిణీ సెంటర్‌లో 750మందికి మించకుండా పెన్షన్ పంపిణీ జరిగే విధంగా ప్రణాళికను ఏర్పాటు చేసుకోవాల్సిందిగా సూచిస్తున్నారు. అదేవిధంగా రెండు కిలోమీటర్లు దాటి పెన్షన్ కొరకు ఎవరూ నడచి వెళ్లకుండా ఉండేవిధంగా కావల్సిన చర్యలు తీసుకోవడం జరుగుతోంది అందుకు సంబంధించిన చర్యలు తప్పకుండా తీసుకుంటామని తమ ద్వారా తెలియజేసుకుంటున్నాను. గౌరవ సభ్యులు అడిగినట్లుగా

మండల, గ్రామ, జిల్లాపరిషత్ కమిటీలు వెరిఫై చేస్తున్నారు. అవకతవకలు ఉంటే ఎవరిపై చర్యలు తీసుకుంటారని అడిగారు.

మన ముఖ్యమంత్రిగారు మొదటినుండి చెబుతుందేమంటే, అర్హులైన ప్రతిఒక్కరికీ పెన్షన్ ఇవ్వాలి. అనర్హులకు పెన్షన్ అందితే, ఎవరైతే అందుకు రికమండ్ చేస్తున్నారో, ఆవిధంగా ప్రోత్సహిస్తున్నారో వారినే బాధ్యులుగా చేసి వారినుండే రికవరీ చేసేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రిగారు ముందు నుంచీ చెబుతున్నారు. దెందులూరు శాసనసభ్యులు మాట్లాడుతూ దెందులూరులో మొదలైన పైలెట్ ప్రాజెక్టును రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తే బాగుంటుదని చెబుతున్నారు. అదేవిధంగా వేసవిలో ఇంటింటికీ ఏవిధంగా తక్కువకాలంలో మనం ఇవ్వగలుగుతామని కోరారు. తప్పనిసరిగా వేసవి కాలంలో పెన్షనర్స్ ఎవరూ ఇబ్బంది పడకుండా ఏదైతే కృష్ణాజిల్లా దెందులూరులో చేపట్టామో రాష్ట్రవ్యాప్తంగా చేపడతామని తమద్వారా తెలియజేసుకుంటున్నాను. వికలాంగులకు ఆర్ఎంఓ సర్టిఫికేట్ ఇవ్వాలి పూతలపట్టులో 140మందికి జన్మభూమి కమిటీకి రిఫ్యూజ్ చేసిందని సునీల్ కుమార్గారు చెప్పడం జరిగింది. ప్రత్యేకంగా వారు చెప్పిన లిస్ట్ మాకు ఇస్తే, తప్పనిసరిగా వెరిఫై చేసి చర్యలు తీసుకుంటాం. గణబాబు గారు కేజీహెచ్లో వికలాంగులకు పెన్షన్ సర్టిఫికేట్ ఇస్తే బాగుంటుంది ఇబ్బందిపడుతున్నారని అంటున్నారు. తప్పకుండా దానిపై చర్యలు తీసుకుంటాం.

విడోస్ డెత్ సర్టిఫికేట్ తీసుకోవడంలో ఇబ్బందిపడుతున్నారని అంటున్నారు, ప్రభుత్వ పరంగా ఆలోచించి చర్యలు తీసుకుంటాం. సభ్యులు శ్రీ జి.సూర్యారావు గారు మాట్లాడుతూ రాష్ట్రంలో భారతదేశంలో మొట్టమొదటిసారిగా మన ముఖ్యమంత్రిగారు చేపట్టిన గొప్ప కార్యక్రమంగా అభివర్ణిస్తూ, అర్హతగలిగిన ప్రతి ఒక్కరికీ ఇంటి దగ్గరకే ఏర్పాటు అన్నారు. తప్పనిసరిగా ఇంటి దగ్గరనే అందించే కార్యక్రమం దెందులూరు నుండి మొదలు పెట్టాం. అదేవిధంగా వీడియో కాన్ఫరెన్స్ అని చెప్పిన మంచి సలహాను కూడా తప్పనిసరిగా పరిగణలోకి తీసుకుంటాం. రాబోయే కాలం వేసవికాలం కాబట్టి ఎప్పటికప్పుడు ఎండీఓ స్థాయివరకు అధికార్లతో సంప్రదిస్తున్నాం. సహకార సంఘాలకు కూడా పెన్షన్ పంపిణీ అప్పగిస్తే బాగుంటుందన్న విషయంపై ప్రభుత్వ పరంగా ఆలోచించి చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే సుమారు 41లక్షల మందికి ఇస్తున్నాం. రాబోయే కాలంలో మరో 3లక్షలవరకు పెరగబోతుంది.

ఇంచుమించు 45లక్షలమందితో రాష్ట్రంలో ఇస్తున్నటువంటి ఈ కార్యక్రమంలో ఎక్కడైనా చిన్న చిన్న పొరపాట్లు దొర్లవచ్చు. అందరం సంయమనం పాటించి పేదవానికి పెన్షన్ అందించే క్రమంలో సహకారం అందించాల్సిందిగా చంద్రబాబునాయుడు గారి సారథ్యంలో ఈ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాన్ని జయప్రదం అయ్యేందుకు సహకరించాల్సిందిగా తమద్వారా కోరుకుంటున్నాను.

**మిస్టర్ స్పీకర్ః ప్రశ్ననెంబరు 952 (52) మినిష్టర్ ఫర్ ఇరిగేషన్.**

**డా. అప్పల నాయుడు కొండపల్లి, ఎమ్మెల్యే**

**గౌరవనీయులైన జలవనరుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?**

ఎ) గోస్తానదిలోని మెట్టపై చిన్న రిజర్వాయర్‌ను నిర్మించాలనే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా?

బి) అయితే ప్రస్తుతం ఆ ప్రతిపాదన ఏ దశలో ఉంది?

సి) సదరు ప్రతిపాదనను ఎప్పటిలోగా కార్యరూపంలోకి తేవడమవుతుంది ?

**జలవనరుల శాఖా మంత్రి (శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు)ః**

ఎ) లేదండీ,

బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

మిస్టర్ స్పీకర్ ః డా.అప్పలనాయుడు గారు.

శ్రీ డా. కె. అప్పలనాయుడు (గజపతినగరం)ః అధ్యక్షా, నా నియోజకవర్గంలోని బొండపల్లి మండలం గదపలసా గ్రామంలో ఓనమిట్ట అనే ప్రాంతంలో ఒక నేచురల్ స్ప్రింగ్ ఉంది. ఆ నేచురల్ స్ప్రింగ్ నుండి 24X7 9 ఇంచెస్ వాటర్ నిరంతరంగా వస్తోంది. ఇరిగేషన్ వారి లెక్కల ప్రకారం చూస్తే ఈ ప్రవాహం ద్వారా 0.5 టిఎంసీ వాటర్ సంవత్సరానికి వస్తుంది ఈ వాటర్‌తో అక్కడ వ్యవసాయానికి ఇస్తే సుమారు 6వేల ఎకరాల భూమి వ్యవసాయానికి నీరందించవచ్చు. 1978వ సంవత్సరంలోనే అప్పటి ప్రభుత్వం ఓనమిట్ట నేచురల్ స్ప్రింగ్‌పై రిజర్వాయర్ నిర్మాణం అన్న ప్రతిపాదన ఉండగా, ఎవరైతే ఉప్పలపాటి సూర్యనారాయణ రావు అనే వ్యక్తి ఆ నీరును 40 సంవత్సరాలుగా అక్రమంగా వాడుకుంటూ ఆప్రతిపాదనను త్రోసిపుచ్చి ఆ నీటిని తన చాపల చెరువుకు అక్రమంగా వాడుకుంటున్నారు. అందువలన ఆ క్రింద ఉన్న

అయిదారు గ్రామాల రైతులు పంట పొలాలకు నీరులేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈరోజు ఆ విషయాన్ని తమ ద్వారా మంత్రిగారికి విన్నవించుకుంటున్నాను. ఎవరైతే 40సంవత్సరాలుగా స్వప్రయోజనాలకోసం నీటిని వాడుకుంటున్నారో వారికి అడ్డుకట్టవేసి ఆ నీటితో ఒక మినీ రిజర్వాయర్ కట్టించినట్లైతే గ్రామాల్లోని రైతులందరకు నీరందించి ఆదుకోవల్సిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: మంత్రిగారు.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు (మైలవరం): గౌరవ సభ్యులు తెలియజేసిన పూనుకాలువ గోస్తా నది బేసిన్‌లో ఉంది. నిరంతర నీటిధార 0.5 టిఎంసీల వరకు వస్తుందని అధికారులద్వారా మా దృష్టికి తీసుకువచ్చారు. అక్కడ జరుగుతున్న అక్రమాలు, నీరు మళ్లింపు కార్యక్రమాలకు అడ్డుకట్టవేసి సంబంధిత చీఫ్ ఇంజనీర్‌ను ఆ ప్రాంతానికి పంపించి గౌరవ సభ్యులు అడిగినట్లు మినీ రిజర్వాయర్ నిర్మాణానికి ఎంత ఖర్చవుతుంది ఏవిధంగా చేపట్టాలనేది అంచనా వేయించి త్వరలోనే సమాచారాన్ని సభకు సభ్యులకు తెలియజేస్తాం.

**మిస్టర్ స్పీకర్ : ప్రశ్న నెంబరు. 872 (53)**

**శ్రీ గడికోట శ్రీకాంత్‌రెడ్డి, ఎమ్మెల్యే**

**గౌరవనీయులైన ఉపముఖ్యమంత్రి (హోం వ్యవహారాలు) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?**

అ) జీవన ప్రమాణాలు మెరుగైన కారణంగా వాహనాలు పెరగడంతో వైఎస్ఆర్ జిల్లా, రాయచోటి మునిసిపాలిటీ పరిధిలో ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా ఉన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఆ) డివైడర్లను ఏర్పాటు చేయకపోవడం మరియు సదరు రోడ్లు ఆక్రమణకు గురికావడం తోడయి సదరు ట్రాఫిక్ సమస్య మరింత అధ్వాన్నంగా తయారైన విషయం వాస్తవమేనా?

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి ?

**ఉప-ముఖ్యమంత్రి (హోం వ్యవహారాల) శాఖా మంత్రి (శ్రీ ఎన్.చినరాజప్ప).**

అ) అవునండీ.

ఆ) రాయచోటి పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. అయితే, స్టాపర్ బోర్డులను, డివైడర్లను ఏర్పాటు చేస్తూ తాత్కాలికంగా సమస్యను తగ్గించడమయింది. సమస్యను పరిష్కరించడానికి అన్నీ కూడళ్ల వద్ద మాన్యువల్ సిగ్నలింగ్‌ను పటిష్టవంతంగా చేపట్టడమయింది. భారీ వాహనాలను రద్దీ సమయాలలో రింగ్‌రోడ్ మార్గం వైపు మళ్లించడమవుతున్నందున ఇది అధిక స్థాయిలో ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గించింది. అయితే, ఈ చర్యలన్నీ తాత్కాలిక ఏర్పాటు మాత్రమే, సిగ్నల్స్ డివైడర్లు ఆక్రమణల తొలగింపు మరియు రోడ్డు వెడల్పు వంటి శాశ్వత నిర్మాణాలను చేపట్టినట్లయితే ట్రాఫిక్ చాలా సజావుగా ఉంటుంది.

ఇ) ఆక్రమణల తొలగింపు కొనసాగుతున్నది అయితే, కొన్ని ప్రాంతాలలో ఆస్తిని కోల్పోయిన కొంతమంది యజమానులు కోర్టును ఆశ్రయించినందున, గౌరవ హైకోర్టు ఉత్తరువులు అందవలసివున్నందున ఆక్రమణల తొలగింపు పెండింగులో ఉన్నది.

మిస్టర్ స్పీకర్ ః శ్రీకాంత్‌రెడ్డి గారు..

శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి (రాయచోటి)ః మంత్రిగారు చెప్పిన విధంగా ట్రాఫిక్ సమస్య చాలా తీవ్రంగా ఉంది. 2008 సెప్టెంబర్ 16న జీవో నెంబరు 634 ప్రకారం రాయచోటిలోని ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఎన్‌క్రోచ్‌మెంట్స్‌కు గానీ, డివైడర్ ఏర్పాటుకు రూ. 3.98కోట్లు విడుదల చేయడం జరిగింది. ఆ డబ్బులు 29-09-2008లోనే రిలీజ్ కావడం జరిగింది. రిలీజ్ అయిన రూ.1.98లక్షలలో ఇంకనూ కాంపెన్సేషన్ పేమెంట్ చేయనటువంటివి ఇంకనూ ఉన్నాయి. రెవెన్యూ మంత్రిగారు ఉండి ఉంటే అడిగి ఉండేవారిని చాలా కాలంనుండి కాంపెన్సేషన్ చెల్లించడం లేదు. ఆలస్యం జరుగుతోంది. దాదాపు గత 5సంవత్సరాలుగా ఈ విషయాన్ని చెప్పుకుంటున్నాం. ఇంకా రెండు కోట్లు రూపాయలు రిలీజ్ కావల్సి ఉంది. మంత్రిగారు చెప్పిన విధంగా అన్నీ కూడళ్లలో మాన్యువల్ సిస్టం ఏర్పాటు చేశాం అంటున్నారు. అది ఎక్కడా కనిపించడం లేదు.

...

దానితోపాటు అక్కడ కొన్ని డివైడర్స్‌ను కూడా ఏర్పాటు చేసామని చెబుతున్నారు, అవి ఎక్కడా లేవు. దాదాపుగా విపరీతంగా రద్దీగా ఉండే సమయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎక్కడ చూసినా ట్రాఫిక్ జాం అవుతుంది. కొన్ని చోట్ల సుమారు 80 అడుగులు, మరి కొన్ని చోట్ల 100 అడుగుల వరకు కూడా ఆక్రమణకు గురయ్యాయి. వెంటనే డివైడర్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలి.

అదేవిధంగా ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌కు సంబంధించి ప్రతిపాదనలు కూడా గత ఐదు సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్నాయి. దానితోపాటు దాదాపుగా ఒకటిన్నర లక్ష జనాభా పైగా ఉన్న ఆ ప్రాంతంలో ఒకటే పోలీసు స్టేషన్ ఉంది. పోలీస్ స్టేషన్ కోసం ఆల్‌రెడీ రిప్రజెంటేషన్ కూడా ఇచ్చాను. దీనిపైన గౌరవ ఉప ముఖ్యమంత్రిగారు ఆలోచన చేసి సున్నితమైన ఆ ప్రాంతంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌తోపాటు రూరల్ పోలీస్ స్టేషన్‌ను కూడా ఏర్పాటు చేస్తే అక్కడ ఉపయోగకరంగా ఉంటుంది.

అదేవిధంగా డివైడర్స్‌ని త్వరగా ఏర్పాటుచేసి, కొంచెం ఎక్కువగా పోలీసులను పెంచి ట్రాఫిక్ జాం కాకుండా ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని, అదేవిధంగా మిగిలిన ఎన్‌క్రోచ్‌మెంట్స్‌కి సంబంధించి ఎవరైతే ఉన్నారో వాళ్లకి వెంటనే పరిహారం చెల్లించి, డ్రైనేజ్ సిస్టంను పూర్తి చేస్తే యాభై శాతం మనం దానిని కూడా అధిగమించవచ్చు. దీనిపై దృష్టి పెట్టాలని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

(సభ్యులు శ్రీ గొల్లపల్లి సూర్యారావుగారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ః సూర్యారావుగారు.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు (రాజోలు)ః అధ్యక్షా, ఇవాళ రాష్ట్రంలో ఎక్కడైనా, ఏవైనా యాక్సిడెంట్లు వలన సాధారణ మనిషి గాని, లేకపోతే అత్యంత బాధ్యత కలిగిన, సమాజానికి అవసరమైన అనేక మహానుభావులను కోల్పోతున్నామంటే దానికి కారణం ఈ ట్రాఫిక్ సమస్యే. ఈ విషయం ప్రభుత్వ నోటీసులో కూడా ఉందని భావిస్తున్నాను. నాకు తెలిసి మన రాష్ట్రంలో ఉన్న 13 జిల్లాలలో, 10 జిల్లాలను ఆనుకొని ఉన్న నేషనల్ హైవే నెంబరు 5 ఇప్పుడు అది 16 గా మారింది. నేషనల్ హైవే 16 రోడ్డు నెల్లూరు నుంచి శ్రీకాకుళం జిల్లా వరకు, అంటే 10 జిల్లాలను కలుపుకొని వస్తున్న పెద్ద రోడ్డు అది. ఎప్పుడైనా మా తూర్పు గోదావరి జిల్లా నుంచి అటు కృష్ణా జిల్లాకు గాని, ఇటు విశాఖపట్టణం జిల్లాకు గాని వెళ్లాలంటే సుమారు ఒకటిన్నర నుంచి 2 గంటలలోపు వెళ్లే హైవే అది. ఈ హైవేను కూడా శ్రీ చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా, అప్పటి ప్రధాని శ్రీ వాజ్‌పేయిగారు ఉన్న సమయంలోనే జరిగింది. అప్పట్లో కూడా ప్రభుత్వం అనేక ఇబ్బందులను ఎదుర్కొంది. ఎన్‌క్రోచ్‌మెంట్స్‌ను, ఆ హైవేకు ఆనుకొని ఉన్న అనేక పురాతనమైన దేవాలయాలను కూడా ఆనాడు తొలగించి, భవిష్యత్‌లో ఉన్న ప్రజల సౌకర్యార్థం ఒక త్యాగంతో ఆనాడు శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు, ఆనాటి కేంద్రప్రభుత్వ హయాంలో ఈ రోడ్లను నిర్మించడానికి ప్రత్యేకమైన బాధ్యతను తీసుకున్నారు.

MR. SPEAKER: Supplementary please.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు(రాజోలు)ః 1995కు ముందుండే భయంకరమైన పరిస్థితులు వలె ఇప్పుడీ రోడ్ల పరిస్థితి కూడా అలానే ఉంది. ఎందుకంటే హోం మినిష్టరు గారు కూడా మా జిల్లానే. ప్రత్యేకంగా అంటే అది కఠినమైనా కావొచ్చు, ఎవరికైనా ఇబ్బంది కూడా కావొచ్చు, ఆక్రమణలను తొలగించాలి. హైవేల మీద వ్యాపారాలు చేస్తున్నారు, కొత్తగా గుళ్లను ఏర్పాటు చేశారు. ప్రభుత్వం నుంచి గానీ, సంబంధిత అధికారుల నుంచి గానీ అనుమతి లేకుండా అనేక విగ్రహాలను పెట్టేశారు. ఎందుకు మనవి చేస్తున్నానంటే, ఒక ముఖ్యమైన ప్రశ్నను ఈరోజు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ యాక్సిడెంట్ల వలన చాలామందిని కోల్పోతున్నాం. ప్రయాణం చేస్తున్నప్పుడు మనం వినకూడనటువంటి, భయకరమైనటువంటి, బాధాకరమైనటువంటి పరిస్థితిలో మన బంధువులు, స్నేహితులు, రాష్ట్రానికి సంబంధించిన అనేక ముఖ్యులు ప్రమాదవశాత్తు, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తున్న మూలంగా ప్రమాదాలకు గురవుతున్నారు. దీనికి సంబంధించి ప్రత్యేకమైన చర్యలు గాని, చట్టం గాని తీసుకొచ్చి, రోడ్లపై ప్రయాణించేవారికి పరిపూర్ణమైన స్వేచ్ఛ, సౌకర్యాలు కల్పించే ఏర్పాట్లు ఏమైనా ప్రభుత్వం దగ్గర ఉన్నాయా? అని మీ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మినిష్టరు గారూ.

శ్రీ నిమ్మకాయల చినరాజప్ప (పెద్దాపురం)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు జి. శ్రీకాంత్‌రెడ్డిగారు రాయచోటి ప్రాంతంలో ట్రాఫిక్ గురించి చెప్పారు. అది వాస్తవం. దానికోసం స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక చర్యలు తీసుకోవడం జరిగింది. దీర్ఘకాలికంగా కూడా ఈ పనులన్నిటినీ పూర్తిచేయడం కోసం మున్సిపల్ కమీషనరు, ఎ.ఎస్.పి.తో సమావేశాన్ని ఏర్పాటుచేసి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్ అండ్ బి) కి కూడా కొన్ని సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ పనులన్నిటినీ తొందరగా పూర్తి చేసేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకొంటాం.

అదేవిధంగా శ్రీకాంత్‌రెడ్డిగారు కూడా పోలీసు స్టేషన్ కావాలని రిప్రజెంటేషన్ ఇచ్చారు. దీని నిమిత్తం ఎస్.పి.గారి నుంచి రిపోర్ట్‌ను కూడా తెప్పించడం జరిగింది. అది కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉందని తెలియజేస్తున్నాను.

అదేవిధంగా సభ్యులు గొల్లపల్లి సూర్యారావుగారు నేషనల్ హైవేలో యాక్సిడెంట్లు జరుగుతున్నాయని, ఆక్రమణలు కూడా ఉన్నాయని కూడా చెప్పారు. ప్రభుత్వం కూడా స్పందించింది. బైపాస్‌లు ఇవ్వటానికి కూడా ప్రభుత్వం అంగీకరించింది. వీటికి సంబంధించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు ఈ యాక్సిడెంట్లపై దృష్టి పెట్టడం జరిగింది. వీటికోసం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

**MR. SPEAKER: Question No.900 (54), Minister for Rural Development & Housing.**

**ప్రశ్న నెం.900 (54)**
**వేగుళ్ల జోగేశ్వర రావు, ఎం.ఎల్.ఏ.**

**గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, గృహనిర్మాణం, పారిశుధ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?**

అ) మండపేట పట్టణంలో ఏడిద కొత్తూరు సమీపంలో రాజీవ్ గృహకల్ప పథకం క్రింద జి+2 మోడల్‌లో 21 బ్లాకులలో 504 ఫ్లాట్‌లను నిర్మించడం కోసం పనులను ప్రారంభించడమయిందన్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, 9 సంవత్సరాల వ్యవధి గడిచిన తరువాత కూడా ఇప్పటివరకు సదరు గృహ నిర్మాణాలు పూర్తి కాలేదన్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, ఎప్పటిలోగా వాటిని పూర్తి చేయడమవుతుంది?

**గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, గృహ నిర్మాణం, పారిశుధ్య శాఖమంత్రి (డా. కిమిడి మృణాళిని):**

అ) అవునండీ.

ఆ) వాస్తవంగా ప్రతిపాదించిన 504 ఫ్లాట్లకు గాను 408 ఫ్లాట్ల నిర్మాణాన్ని మాత్రమే చేపట్టడమయింది. అన్నీ కూడా పైకప్పు నిర్మాణ దశలో ఉన్నాయి.

ఇ) అవసరమైన రుణాన్ని తగురీతిగా సమీకరిస్తూ గృహాలను పూర్తి చేయడానికి చర్యలను తీసుకోవడమవుతున్నది.

మిస్టర్ స్పీకర్: జోగేశ్వరావుగారు.

శ్రీ వి. జోగేశ్వర రావు (మండపేట): అధ్యక్షా, 2006వ సంవత్సరంలో రాజీవ్ గృహకల్ప పథకాన్ని ఏడిద కొత్తూరులో ప్రారంభించారు. సుమారు 9 సంవత్సరాలు అయింది. ఈరోజు వరకు కూడా పూర్తి చేయలేదు. నేను 2009 సంవత్సరంలో శాసనసభ్యునిగా ఎన్నికైన వెంటనే

కొంతమంది వచ్చి నాకు ఫిర్యాదు చేస్తే, నేను అక్కడికెళ్లి చూడటం కూడా జరిగింది. కట్టినవాటన్నిటికీ కూడా చాలావరకు స్లాబ్ వర్కులు అయిపోయాయి. లోపల ప్లాస్టరింగ్ గాని... కొన్ని వాటికైతే స్లాబులు కూడా కాలేదు. అవన్నీ కూడా పాత భవనాలు వలె పడిపోవటానికి సిద్ధంగా ఉన్నట్టు ఉన్నాయి. ఏంటీ అని ఎంక్వాయిరీ చేస్తే, ఈ పనులన్నీ కూడా సుమారు రూ.3 కోట్లతో ఒక అసిస్టెంటు ఇంజినీరు డిపార్ట్‌మెంట్ ఎగ్జిక్యూషన్ చేశారు. ఎటువంటి టెండర్లూ పిలవలేదు. ఆ అసిస్టెంటు ఇంజినీరుకు ప్రమోషన్ వచ్చి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్‌గా వెళ్లిన తర్వాత కూడా, అదే అసిస్టెంటు ఇంజినీరిని మళ్లీ డిప్యుటేషన్ మీద తీసుకొచ్చి, అసిస్టెంటు ఇంజినీరుగా మళ్లీ ఉంచి, ఆ పనులన్నీ మళ్లీ చేయించారని తెలిసింది. ఏంటీ అని పూర్తిగా ఎంక్వాయిరీ చేస్తే ఇదొక పెద్ద స్కామ్ అని, దానికి ఆనాటి హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ అండదండలతోనే ఈ కార్యక్రమమంతా జరిగిందని తెలిసింది. తర్వాత ఈ పనులను పూర్తి చేయాలనే ఉద్దేశంతో, నేను శాసనసభ్యునిగా ఎన్నికైన తర్వాత ముగ్గురు ముఖ్యమంత్రులను కలిశాను. హౌసింగ్ మినిష్టర్లను కూడా కలిశాను. కానీ, గత 6 సంవత్సరాల నుంచి కూడా ఈ పనులలో ఎటువంటి పురోగతి కనిపించలేదు.

మరి ఈ సందర్భంగా మీ ద్వారా గౌరవ మంత్రిగారిని నాలుగు ప్రశ్నలను అడగబోతున్నాను.

(1) లోప భూయిష్టంగా నిర్మాణాలు చేసిన, చేయించిన వారిపై ఎప్పటిలోగా చర్యలు తీసుకొంటారు?

(2) HUDCO వాళ్లు సెప్టెంబరు, అక్టోబరు నెలలో రూ.5 కోట్లు మంజూరయ్యాయని అంటున్నారు. మరి ఈ నిర్మాణాలను ఏ తేదీలోగా పూర్తి చేస్తారు?

(3) ఈ పనులకు సంబంధించి మౌలికవసతుల కోసం రూ. 2 కోట్లు మొట్టమొదట మంజూరయ్యాయని తెలిసి అనేకసార్లు హిమాయత్‌నగర్‌లో ఉన్న గృహనిర్మాణ శాఖ చుట్టూ తిరిగాను. కానీ 6 సంవత్సరాల నుంచి ఈ రోజు వరకూ కూడా ఈ మంజూరయిన నిధుల నిమిత్తం టెంటర్లను కూడా పిలవలేదు. వాటికి సంబంధించి కూడా మరి వేరేవిధంగా డిపార్ట్‌మెంట్ ఎగ్జిక్యూట్ చేసుకుందా అనేది ఈరోజు వరకు కూడా నాకు తెలియదు.

(4) 2006వ సంవత్సరంలో ఆనాటి ముఖ్యమంత్రి డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు ఇందిరమ్మ పథకాన్ని మా నియోజకవర్గం లోని పడమటి కంట్రిక గ్రామంలో ప్రారంభించారు. ఈ హౌసింగ్ విషయంలో అవినీతికి అంకురార్పణ జరిగింది మా పాత నియోజకవర్గమైన ఆలమూరులోనే.

హౌసింగ్ మీద ప్రభుత్వం వేసిన ఈ హౌస్ కమిటీ ద్వారా, మొదటిగా మా మండపేట నియోజకవర్గంనుంచే ఎంక్వయిరీని ప్రారంభించాలని మీద్వారా కోరుతున్నాను.

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డిగారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ః శ్రీకాంత్‌రెడ్డిగారు.

శ్రీ జి. శ్రీకాంత్ రెడ్డి(రాయచోటి)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతున్నారు. లక్షలాది మంది పూరి గుడిసెల్లో ఉన్నారని, ప్రతి ఒక్కరికీ పక్కా గృహం ఉండేవిధంగా ఒక మంచి కార్యక్రమాన్ని అంకురార్పణ చేస్తే, దానిని కూడా రాజకీయ ప్రయోజనాల కోసం ఆ రకంగా మాట్లాడటం దురదృష్టకరం. ముఖ్యంగా హౌసింగ్ పైన ఈరకంగా రాజకీయాలు చేసుకుంటే ఆ పాపాలు వాళ్లకే తగులుతాయన్నది వాళ్లు ఆలోచించాలి. గౌరవ మంత్రిగారిని రాజీవ్ గృహకల్ప పథకంపై ప్రశ్నించటం జరిగింది. అదేవిధంగా రాయచోటి పట్టణంలో 55 ఎకరాలలో తీసుకున్న రాజీవ్ స్వగృహ పథకం ఎంతోమందికి ఉపయోగకరంగా ఉంటుందనే ఉద్దేశంతో ఆనాటి ముఖ్యమంత్రి డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆయన మరణించిన తర్వాత దానిని పక్కదోవ పట్టిస్తున్నారు.

...

చాలా మంది ఉదోగస్తులు, టీచర్లు రాజీవ్ గృహకల్పలో ఇళ్ళు తీసుకుని ఉన్నారు. వాళ్ళకు సరైన సదుపాయాలు కల్పించడం లేదు. వాళ్ళకి compound wall కట్టిస్తామన్నారు. రోడ్లు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మొదలైనవన్నీ ప్లాన్ ప్రకారం ఉంటాయనీ, పార్కులుంటాయనీ డబ్బులు వసూలు చేశారు. కానీ, వాళ్ళకు సరైన మౌలిక వసతులు కల్పించడంలేదు. దానిపైన చర్యలు తీసుకుని, ఇళ్ళు తీసుకున్న ఉద్యోగస్తులకు న్యాయం చేయాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః అనిత గారూ...

శ్రీమతి వి. అనిత (పాయకరావు పేట)ః అధ్యక్షా, పూరి గుడిసెల్లో ఉన్న చాలామంది పక్కాగృహాల్లో ఉండాలనే ఉద్దేశంతో రాజీవ్ గృహకల్ప పథకాన్ని పెట్టారని గౌరవ సభ్యులు చెప్పారు. ఈరోజుకి కూడా పూరి గుడిసెల్లో ఉన్నవాళ్ళు పూరి గుడిసెల్లోనే ఉన్నారు, రాజీవ్ గృహ కల్ప పథకంలో అందరికీ గృహాలు వచ్చి ఉండి ఉంటే, ఈరోజు అలాంటి మరేదైనా పథకాన్ని పెట్టాల్సిన అవసరముండేది కాదు. అలా జరగలేదు. ఎక్కువ అవినీతి హౌసింగ్‌లోనే జరిగింది. అది కూడా ఇంచుమించుగా గత ప్రభుత్వ హయాములోనే జరిగింది. గత పది సంవత్సరాల గవర్నమెంట్‌లోనే జరిగింది. ఒక్కొక్కరి పేరు మీద ఐదేసి గృహాలు ఉండడం కూడా జరిగింది. ఒక్కోచోట ఒక్కొక్కరి పేరు మీద పదేసి గృహాలు ఉన్న అంశాలు కూడా చాలా ఉన్నాయి. ఆ విష

యంలో గౌరవ ముఖ్యమంత్రి పర్టిక్యులర్‌గా దానిమీద ఒక ఎంక్వైరీ కూడా వేస్తున్నారు. గౌరవ మంత్రివర్యులు కూడా దానికి సమాధానం చెప్తారు. అంతేగానీ, గత పది సంవత్సరాల కాలంలో జరిగిపోయింది, అందరికీ పక్కా గృహాలు ఇచ్చేశామనేది జరిగి ఉంటే, ఈరోజు పూరి గుడిసెలు ఉండేవి కావు.

(అధికార, ప్రతిపక్ష సభ్యులచే సభకు స్వల్ప అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః ఎస్. మినిస్టర్ గారూ.

(శ్రీ పి.విష్ణుకుమార్ రాజు గారు తమకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ః ఎస్. రాజు గారు.

(అధికార, ప్రతిపక్ష సభ్యులచే సభకు స్వల్ప అంతరాయం)

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం నార్త్ )ః అధ్యక్షా, ప్రవేశపెట్టబడిన పథకం ఉద్దేశం మాత్రం చాలా మంచిది. దానిలో ఎటువంటి సందేహం లేదు. పూరిగుడిసెల్లో ఉన్న వారికి ఇళ్ళు కట్టించి ఇవ్వడమనేది ఒక మంచి పథకం. scheme implementationలో ఎక్కడా లోపం లేదు. మా దృష్టికి ఏమీ రాలేదు. కానీ, houses allotmentలో మాత్రం లోపాలు జరిగాయి. మా నియోజకవర్గంలో కూడా ఇళ్ళు ఉన్నవారు, ఒక్కొక్కరూ ఇంటికి రెండేసి ఇళ్ళు తీసుకోవడం జరిగింది. ఇది లోయర్ లెవల్‌లో జరిగినందువల్ల వచ్చిన ఇబ్బందులు గానీ, స్కీమ్ ఇబ్బందులు కాదు. మా జీ.వీ.ఎం.సీ. కమిషనర్ గారు ఇప్పటికే ఒక ఎంక్వైరీ చేశారు. ఆ ఎంక్వైరీ రిపోర్టు వచ్చిన తరువాత,అర్హులైన వారికి ఇళ్ళను మంజూరు చేయాల్సిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ గారూ.

శ్రీమతి కిమిడి మృణాళిని (చీపురుపల్లి) ః అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ జోగేశ్వర రావు గారు ఏ.ఈ., డీ.ఈ.ఈ., పీ.డీ. స్థాయిల్లో అక్రమాలు జరిగాయని చెప్పడం జరిగింది. ఎటువంటి పరిస్థితుల్లో కూడా వారిని ఉపేక్షించే పరిస్థితి లేదు. ఎంక్వైరీ జరిపించి కఠినమైన చర్యలు తీసుకుంటామని సభా ముఖంగా తెలియపరుస్తున్నాను.

అదేవిధంగా హడ్కో లోన్ విషయంలో కొంత ఇబ్బందికరమైన పరిస్థితులున్నాయి. రాజీవ్ గృహకల్ప విషయంలో ప్రభుత్వం గ్రాంట్స్ ఏమీ లేవు. beneficiary contribution 10 శాతం

కాగా, మిగిలిన మొత్తం అంతా కూడా బ్యాంకు లోను ఉండేట్లుగా ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టడం జరిగింది. ఈ ఇళ్ళను కంప్లీట్ చేయడానికి రూ.313లక్షలు కావాలని అడిగితే, హడ్కో కేవలం రూ.38లక్షలు మాత్రమే ఇచ్చింది. మండపేటలోని గృహనిర్మాణం పూర్తి కాకపోవడానికి ఇదే ప్రధానమైన కారణం.

ఈ గృహనిర్మాణానికి అంచనా విలువ రూ.9 కోట్లు కాగా, ఇప్పటి దాకా రూ.3 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. ఇంకా కావలసిన రూ.5 కోట్లును లోన్ ఇవ్వాల్సిందిగా హడ్కోను ప్రభుత్వం తరపున కోరడం జరిగింది. అదేవిధంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గురించి అడిగారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు రూ.195 లక్షలు మంజూరు అయినప్పటికీ, హౌసింగ్ కార్య క్రమం పూర్తి చేశాక, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చేద్దామనేది ప్రభుత్వం యొక్క ఉద్దేశం. అయితే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో కూడా ఏవైనా అవకతవకలు జరగడానికి అవకాశముందా? అని గౌరవ సభ్యులు అడిగారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ ప్రభుత్వ సమయంలో, ఈ ప్రభుత్వ ఆధ్వర్యంలో అవినీతికి ఆస్కారం లేకుండా చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదేవిధంగా గౌరవ సభ్యులు శ్రీకాంత్ రెడ్డి గారు రాజీవ్ స్వగృహలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రోడ్స్ గురించి అడిగారు. అధ్యక్షా, చెప్పాలనే ఉద్దేశం కాకపోయినా, గత ప్రభుత్వంలో పెద్ద ఎత్తున ఇళ్ళ నిర్మాణం ఒకేసారి మొదలు పెట్టి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రమేయం లేకుండా చేయడం వల్ల, ఈరోజు ఈ పరిస్థితి ఉత్పన్నం అయింది. మా ప్రభుత్వంలో, ఈరోజు ఈ ప్రభుత్వ హయాంలో హౌసింగ్‌తోపాటు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను కూడా ఎస్టిమేట్‌లో చేర్చడం జరుగుతోంది. 20 శాతం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం కేటాయించడం జరుగుతుంది.

అర్బన్ హౌసింగ్‌కు సంబంధించిన సమస్యలు కూడా ఉన్నాయి. వీటన్నిటినీ కూడా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది. జిల్లాల వారీగా ఈ అర్బన్ హౌసింగ్‌కు సంబంధించిన సమస్యల గురించి నివేదికను ఇవ్వవలసిందిగా సంబంధిత అధికారులను కూడా వారు ఆదేశించడం జరిగింది. తప్పకుండా వాటిపైన చర్యలు ప్రభుత్వపరంగా తీసుకుంటాము.

అదేవిధంగా గౌరవ సభ్యురాలు శ్రీమతి అనిత గారు మాట్లాడుతూ జియోట్యాగింగ్ విధానం మంచి కార్యక్రమమనీ, అవినీతి, అక్రమాలు జరగడం వల్లనే ఈరకమైన ఇబ్బందులు వచ్చాయని చెప్పడం జరిగింది. ఇది నిజంగా వాస్తవం. జియోట్యాగింగ్ ప్రొసీజర్‌ను అధికారికంగా మొదలు పెట్టడం జరిగింది. ఇందులో not started level లో ఉన్న 17025 ఇళ్ళను below basement level లో చూపించడం జరిగింది. not started level లో ఉన్న 1000 ఇళ్ళను basement level లో ఉన్నట్లుగా చూపించడం జరిగింది. Below basement levelలో ఉన్న 1649 ఇళ్ళను basement level లో ఉన్నట్లుగా చూపించడం జరిగింది. ఈవిధంగా 43,863 ఇళ్ళ విషయంలో అక్రమాలు జరిగాయని ఇప్పటిదాకా జరిగిన జియోట్యాగింగ్‌లో తెలిసింది. ఇంకా చివరి నివేదిక రావలసి ఉంది.

అధ్యక్షా, ఇందులో 34000 ఇళ్ళ జియోట్యాగింగ్ కొరకు, ఈ.ఈ.లనూ, డీ.ఈ.ఈ.లను ప్రత్యక్షంగా, ఇంటింటికీ పంపించి జియోట్యాగింగ్ కార్యక్రమం చేపట్టాము. సింగిల్ యూనిట్, సింగిల్ ఫ్యామిలీ ఉన్న ఇళ్ళు 22000 ఉండగా, రెండు ఇళ్ళు కట్టుకుని ఒకే కుటుంబం ఉంటున్న ఇళ్ళు 7218. అదేవిధంగా twin unitsగా ఉండి జాయింట్ ఫ్యామిలీస్ ఉన్నవి, జాయింట్ ఫ్యామిలీగా చూపించి ఉంటూ సింగిల్ యూనిట్‌గా 3610 ఇళ్ళు ఉన్నాయి. 3 ఇళ్ళు కట్టి, ఒకే కుటుంబం ఉంటున్న ఇళ్ళు 135 ఉండగా, ఇళ్ళు మంజూరు చేయించుకుని షాపుల క్రింద కట్టుకున్నవి 23 యూనిట్స్ ఉన్నాయి. అదేవిధంగా ఇళ్ళ క్రింద మంజూరు చేయించుకుని గొడ్ల చావడులుగా కట్టుకున్నవి 32 యూనిట్స్ ఉన్నాయి. బి.పి.ఎల్. క్రింద పేదవాడుగా ఇళ్ళు మంజూరు చేయించుకుని upstairs లో కట్టిన ఇళ్ళు 366 ఉన్నాయి. ఇప్పటికి జరిగినటువంటి ఈ 34000 ఇళ్ళలో 1400ల ఇళ్ళ విషయంలో ఈవిధంగా misappropriation జరిగిందనేది మా ప్రాథమిక దర్యాప్తులో జరిగింది. percentage of misutilization 4 శాతం ఉండగా, genuine houses, as per random sampling 95.99% ఇప్పటికి ఉంది. కనుక, ఇందులో అవినీతి జరగలేదు అనేది లేదు. ఇది మంచి కార్యక్రమమే అయినప్పటికీ, మధ్యలో పెద్ద చేతులు దూరి పేదవాడి ఇల్లు లేకుండా చేసి, ఇన్ని లక్షల సంఖ్యలో ఇళ్ళు కట్టినప్పటికీ ఇంకా పేదవాడు పూరిగుడిసెలో ఉండే పరిస్థితి మనకు దాపురించింది. దీనికి నిజంగా విచారిస్తున్నాం.

మిస్టర్ స్పీకర్ః క్వశ్చన్ నెం.696

(ప్రధాన ప్రతిపక్ష నాయకులు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి తమకు మైకు ఇవ్వాల్సిందిగా కోరారు)

ఓ.కే. జగన్మోహన్ రెడ్డి గారు మాట్లాడండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల)ః అధ్యక్షా, మంత్రిగారు ఒక మాట మాట్లాడేప్పుడు నాకు సరిగ్గా వినిపించినట్లు లేదు. అందుకని I am asking a clarification. (గృహనిర్మాణ శాఖామాత్యులతో) అమ్మా, నేను మిమ్మల్ని క్లారిఫికేషన్ అడుగుతున్నాను. మీరు ఇంతకు ముందు చదివిందేమిటి తల్లీ (అధికార పక్ష సభ్యులచే సభకు అంతరాయం) 95 పర్సెంట్ ఎటువంటి తప్పిదాలు లేవు. (అధికార పక్ష సభ్యులచే సభకు అంతరాయం) I am asking clarification, మీరు ఇంతకు ముందు చెప్పింది ఇదేనా అని అడుగుతున్నాను. (అధికార పక్ష సభ్యులచే సభకు అంతరాయం) 4 పర్సెంట్ మాత్రమే తప్పిదాలు ఉన్నాయి. మీరు (గృహనిర్మాణ శాఖామాత్యులతో) ఇంతకు ముందు చెప్పిన మాటలివే. I am just recalling those words. ఇవికాక మీరు అనింది 14000 ఇళ్ళు మాత్రం తప్పిదాలు జరిగినట్లుగా ఐడింటిఫై చేయడం జరిగింది అని మీరన్నట్లుగా నాకు వినిపించింది. Correct me, if I am wrong. I am just asking clarification. Please once again requote those statements.

(శ్రీ రావెల కిశోర్ బాబు గారు తమ స్థానంలో నిలబడి తమకు మైకు ఇవ్వవలసిందిగా గౌరవ సభాపతిని కోరగా, ప్రతిపక్ష సభ్యులు మంత్రిగారిని క్లారిఫికేషన్ అడిగారు కాబట్టి, హౌసింగ్ మినిస్టర్ గారినే మాట్లాడమనండి అంటూ అభ్యంతరం తెలియజేశారు.)

(అధికార, ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః కిశోర్ గారు. వన్ మినిట్. మీరు కూర్చోండి. (గృహనిర్మాణ శాఖామాత్యులతో) మినిస్టర్ గారూ మీరు మాట్లాడండి.

శ్రీమతి కిమిడి మృణాళిని (చీపురుపల్లి) ః అధ్యక్షా, ఇప్పటికీ జియోట్యాగింగ్ 43 లక్షల ఇళ్ళకి జరగాలి. ఇప్పటికి 26 లక్షల ఇళ్ళు జరగగా, అందులో random sampling మాత్రం, ఎందుకంటే genuine houses అన్నీ ఫస్ట్ స్టేజ్‌లో వస్తాయి. ఇంకా 20 లక్షల ఇళ్ళ జియోట్యాగింగ్ చేయాల్సి ఉంది. ఉన్న ఈ-రెగ్యులారిటీస్ అన్నీ కూడా లాస్ట్ స్టేజెస్‌లో బయటకు వస్తాయి. ఇప్పటికి జరిగిన ప్రాథమిక సర్వే జరిగిన 30000 ఇళ్ళ విషయం గురించి చెప్తున్నాను. 435 అసలు trace out కాలేదు. 359 ఇళ్ళు అసలు ఉన్నట్లుగా కూడా తెలియడంలేదు. అవకతవకలు జరిగాయి. జియోట్యాగింగ్‌లో ఫస్ట్ ఫేజ్ జెన్యూన్‌గా వస్తున్నాయి. సెకండ్ ఫేజ్‌లో ప్రోగ్రెస్ జరగడం లేదు. వాటిలోనే అవకతవకలు జరిగాయి. ఇప్పటికి 15 నుండి 20 లక్షల ఇళ్ళకు జియోట్యాగింగ్ చేయాల్సి ఉంది. తప్పకుండా సంపూర్ణమైన నివేదికను ఇస్తాము.

...

MR.SPEAKER: Minister Garu, what do you want to say.

(ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీకాంత్ రెడ్డి గారు మైక్ లేకుండా మాట్లాడుతూ మంత్రి గారు చెప్పిన విషయాన్ని తిరిగి కోట్ చేయమని మా నాయకుడు అడుగుతున్నారని అన్నారు)

(ఈ సందర్భంలో మంత్రి శ్రీ రావెల కిశోర్ గారు తను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని సభాపతిని కోరసాగారు)

కిశోర్ గారు దయచేసి కూర్చోండి.

(ఈ సందర్భంగా ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్ రెడ్డి తను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని సభాపతిని కోరసాగారు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల) ః అధ్యక్షా, మంత్రి గారిని నేను వివరణ అడిగింది ఒకటైతే సమాధానం మరొకటి చెబుతున్నారు. 30,000 ఇళ్లకు శాంపుల్ చేశారని

మంత్రి గారు చెబుతున్నారు. ఎన్ని శాంపుల్స్ చేశారో just I am asking for clarification నేను మంత్రి గారిని అట్రిబ్యూట్ చేయడం లేదు. మంత్రి గారు ఉటంకించిన విషయాన్ని మరొకసారి చెప్పమని అడుగుతున్నాను. 95 శాతం ఇళ్ళు బాగున్నాయని 4 శాతం మాత్రమే అవకతవకలు జరిగాయని మంత్రి గారు చెప్పినట్లు నేను భావిస్తున్నాను. ఈ వివరాలు సరైతే మరొకసారి ఉటంకించమని గౌరవమంత్రి గారిని అడుగుతున్నాను.

(ఈ సందర్భంలో మంత్రి శ్రీ రావెల కిశోర్ బాబు గారు మరలా లేచి తను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని సభాపతిని కోరసాగారు)

MR.SPEAKER: Yes, Kishore Babu Garu.

శ్రీ రావెల కిశోర్ బాబు (ప్రత్తిపాడు): అధ్యక్షా, హౌసింగ్‌లో జరిగిన అవినీతిలో గౌరవ ప్రతిపక్ష నాయకుడు కూడా భాగస్వామి. ఎలహంకలో రూ.250 కోట్లు, లోటస్‌పాండ్‌లో రూ.100 కోట్లు ఖర్చుపెట్టి ప్రతిపక్ష నాయకుడు ఇల్లు కట్టుకున్నారు.

(ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అభ్యంతరాలు తెలపసాగారు)

ఈ రెండు ఇళ్లకు చేసిన ఖర్చుతో పేద ప్రజలకు లక్ష ఇళ్లు కట్టవచ్చు. ఆయన (ప్రతిపక్ష నాయకున్ని ఉద్దేశించి) లక్ష కోట్లు బయటికి తీయమనండి అధ్యక్షా.

MR.SPEAKER: Minister for Housing.

శ్రీమతి కిమిడి మృణాళిని : అధ్యక్షా, కొంతసేపు క్రితం నేను చదివిన వాటిలో ఏ విధమైన అక్రమాలు జరిగాయో ప్రాథమిక సర్వేలో చెప్పడం జరిగింది. రెండు ఇల్లు తీసుకొని ఒకే కుటుంబం ఉంటున్నది 7,218 ఇళ్ళు. మూడు ఇల్లు మంజూరు చేయించుకొని ఒకే కుటుంబం ఉంటున్నది 3,600 ఇళ్ళు. షాపుల నివాసం క్రింద ఇల్లు మంజూరు చేసుకొని షాపుల క్రింద కట్టుకున్నది 23 యూనిట్లు, అదే విధంగా గొడ్లచావిళ్ళ క్రింద ఇల్లు మంజూరు చేసుకొని గొడ్లచావిళ్ళకు ఇచ్చినవి 32 యూనిట్లు, అప్‌స్టేర్స్‌లో కట్టుకున్నవి 366 యూనిట్లు. 435 ఇల్లు 'Not traced'. Units grounded online లో ఉన్నప్పటికీ కూడా Not progressed-359 houses, double entry, but payment not made 164 houses.

MR.SPEAKER: Minister Garu, kindly listen, Leader of the Opposition is asking a simple question. ఎక్కడెక్కడ అవకతవకలు జరుగుతున్నాయో మీరు చెబుతున్నారు. వాటికి గాను 94 శాతం పనులు బాగుగా జరిగాయని, 4 లేదా 5 శాతం మాత్రమే అక్రమాలు జరిగాయని చెప్పారు. Is it correct or not, answer to that only.

శ్రీమతి కిమిడి మృణాళిని : అధ్యక్షా, మొత్తంగా 43 లక్షల ఇళ్లకు జియోట్యాగింగ్ ఇంకా జరగాలి. వాటి రిపోర్టులు వచ్చిన తరువాత తుది నిర్ణయం చెబుతాం. ఈ వివరాలు కేవలం 30 వేల ఇళ్లకు సంబంధించిన ప్రాథమిక సమాచారం మాత్రమే. 43 లక్షల ఇళ్ళకు మేం చేస్తాం.

MR.SPEAKER: Question No. 696 Minister for Tribal Welfare. Single Supplementaries from now onwards please.

**ప్రశ్న నెం. 696(55)**

**శ్రీ కలమట వెంకట రమణ మూర్తి, ఎం.ఎల్.ఏ.**

**గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ సాధికారత మరియు గిరిజన సంక్షేమ సాధికారత శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?**

అ) రాష్ట్రంలోని అన్ని ఐటిడిఏల ప్రాజెక్టు అధికారులుగా ఐఏఎస్ అధికారులను నియమించడానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉందా?

ఆ) గత 15 సంవత్సరాలుగా ఐఏఎస్ కాని అధికారులు శ్రీకాకుళం జిల్లాలోని సీతంపేట ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులుగా కొనసాగుతున్న విషయం వాస్తవమేనా?

ఇ) అయితే, సదరు ఐటిడిఏ నిర్వహణ సక్రమంగా లేనందున అవినీతి కార్యకలాపాలకు దారి తీస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

**గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ సాధికారత మరియు గిరిజన సంక్షేమ సాధికారత శాఖ మంత్రి (శ్రీ రావెల కిషోర్‌బాబు):**

అ) అవునండీ.

ఆ) లేదండీ.

ఇ) లేదండీ.

అయితే, ఐటిడిఏల పనితీరు సక్రమంగా ఉండేటట్లు చూడటానికి ప్రభుత్వం అవసరమైన చర్యలన్నీ తీసుకుంటున్నది.

ఐటిడిఏల పనితీరుపై గత కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన అవకతవకలు మా ప్రభుత్వ దృష్టికి వచ్చింది. వాటిపై మా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది.

(ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీమతి ఆర్.కె.రోజా మైక్ లేకుండా మాట్లాడుతూ అన్ని అవకతవకలు గత ప్రభుత్వం చేసిందని చెప్పుకోవడం సిగ్గుచేటు అని అన్నారు)

శ్రీ కళమట వెంకట రమణ మూర్తి (పాతపట్నం): అధ్యక్షా, రాష్ట్రంలో అన్ని ఐటిడిఏల ప్రాజెక్టులో అధికారులుగా ఐఏఎస్ అధికారులను నియమించడానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉందా అని అడిగితే గౌరవమంత్రి గారు దానికి సమాధానంగా అవునన్నారు. దానికి చాలా సంతోషం. ఐఏఎస్ అధికారులను ఎప్పటిలోపల నియమిస్తారో తెలపవలసిందిగా కోరుతున్నాను.

అలాగే గత 15 సంవత్సరాలుగా ఐఏఎస్ అధికారులు శ్రీకాకుళం జిల్లాలోని సీతంపేట ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులుగా కొనసాగుతున్న విషయం వాస్తవమేనా అని అడిగితే దానికి సమాధానంగా గౌరవమంత్రి గారు 'లేదండి' అని అన్నారు. అంటే గౌరవమంత్రి గారు దృష్టిలో సీతంపేట ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులు పనిచేస్తున్నట్లో, లేదో నాకు అర్థం కావడం లేదు.

అయితే, సదరు ఐటిడిఏ నిర్వహణ సక్రమంగా లేనందున అవినీతి కార్యకలాపాలకు దారితీస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా అని ప్రశ్నిస్తే దానికి సమాధానంగా గౌరవమంత్రి గారు 'లేదండి' అని అన్నారు. వేలాదిమంది గిరిజనుల కోసం శ్రీకాకుళం జిల్లాలో సీతంపేట ఐటిడిఏను ఏర్పాటుచేశారు. సీతంపేట ఐటిడిఏలో అవినీతి జరిగిందని ఫోటోలతో సహా (తన చేతిలోనున్న ఫోటోలను గౌరవసభాపతితోపాటు సభలోనున్న సభ్యులందరికీ చూపించారు. ) నిరూపించడానికి నేను సిద్ధంగా ఉన్నాను. ఈ ఫోటోలను గౌరవమంత్రిగారికి కూడా పంపిస్తున్నాను. కొత్తూరు మండలం గొట్టిపల్లి గ్రామ పంచాయితీలో అడ్డంగి అబలసుంగి రోడ్డు ఉంది. ఆ రోడ్డుకు రూ.47 లక్షలు ప్రభుత్వం మంజూరు చేస్తే కనీసం నాలుగు కానాలు కట్టి రోడ్డు వేయకుండా ఆ నిధులను కైంకర్యం చేశారు. ఎల్లంపేట మండలం చొల్లంగి పంచాయితీలో పూసము, కొత్తపాలేరు గ్రామాలకు రోడ్డు మంజూరు చేశారు. సుమారు రూ.25 లక్షల రూపాయలతో మంజూరు చేశారు. పని జరగకుండా బిల్లులు మంజూరు చేసుకున్నారు. ఇవే కాకుండా 2011-12, 2012-13, 2013-14 సంవత్సరాలలో రూ.60 కోట్లు ఎన్ఆర్ఇజీఎస్ నిధులు ఐటిడిఏకు మంజూరు అయ్యాయి.

MR.SPEAKER: Supplementaries please.

శ్రీ కళమట వెంకట రమణ మూర్తి(పాతపట్నం) : అధ్యక్షా, ఒక్క నిమిషంలో ముగిస్తాను. అక్కడికి వెళ్ళి చూస్తే ఒక్క పని జరిగినట్లు కనపడదు. పనులు జరగకుండా బిల్లులు మంజూరయ్యాయి. ఇది చాలా ఘోరాతిఘోరం. ట్రైబల్ వెల్ఫేర్ రోడ్లు చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. ఐఏపి గ్రాంటు అడ్వాన్స్ ఇవ్వడంలో ప్రభుత్వం అనుమతిని మంజూరు చేసిందా అని మీ ద్వారా ప్రభుత్వానికి అడుగుతున్నాను. మా జిల్లాలో ఐటిడిఏ గవర్నింగ్ బాడీ సమావేశంలో మా జిల్లా మంత్రి అచ్చెన్నాయుడు గారు మరియు రావెల కిశోర్ గార్లు, అక్కడ అంతకు ముందు పనిచేసిన పీఓ సునీల్ రాజ్ కుమార్ గారిపై, ఈఈ లపై విచారణ చేపట్టాలని గౌరవమంత్రి గారు ఆర్డర్ వేశారు. వారిపై విచారణ జరిగిందో లేదో తెలియదు.

MR.SPEAKER: Please put your question.

శ్రీ కళమట వెంకట రమణ మూర్తి(పాతపట్నం) : అధ్యక్షా, సీతంపేట ఐటిడిఏలో అధికారులందరూ డెప్యూటేషన్‌పై పనిచేయడం జరుగుతుంది. నాల్గవ తరగతికి చెందిన ఉద్యోగులు ఔట్‌సోర్సింగ్ క్రింద పనిచేయడం జరుగుతుంది. వీరికి ఉండడానికి కనీసం క్వార్టర్లు కూడా లేవు. వారు చాలా దౌర్భాగ్య పరిస్థితులలో ఉన్నారు. గ్రౌండ్ లెవెల్ అధికారులు మరియు పీఓలుగా ఐఏఎస్ అధికారులు లేకపోవడం వల్ల సీతంపేట ఐటిడిఏ గత నాలుగు సంవత్సరాల నుంచి పూర్తిగా భ్రష్టుపట్టిపోయింది. మంత్రి గారు, ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

...

శ్రీ రావెల కిశోర్‌బాబు(ప్రత్తిపాడు) : అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు అడిగిన విషయాలు సమాధానం చెప్పే ముందు ఒక విషయాన్ని చెప్పదలుచుకున్నాను. ఈ ఐ.టి.డి.ఎలు 1975లో పంచవర్ష ప్రణాళిక సందర్భంలో ఏర్పడిన ఐ.టి.డి.ఎలు. అప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు ఈ ఐ.టి.డి.ఎలను కూడా నిర్వీర్యం చేసినటువంటి విషయాన్ని ఒకసారి నేను గుర్తుచేస్తున్నాను.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.)

స్వర్గీయ ఎన్.టి.రామారావు గారు ఆ రోజు గిరిజన ప్రాంతాలలో పర్యటిస్తున్నపుడు, గిరిజన ప్రాంతాలలో, కొండలలో, గుహలలో, లోయలలో, వాగులలో, వంకలలో కనీస సౌకర్యాలులేనటువంటి ఆరోజులలో స్వర్గీయ ఎన్.టి.రామారావు గారు తెలుగుజాతి ఆత్మగౌరవం కోసం, అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం, గుర్తింపు కోసం, ఔన్నత్యం కోసం మొదలుపెట్టిన ఆ ఉద్యమం సందర్భంగా అక్కడ పర్యటిస్తున్నపుడు వారి బాధలు, కష్టాలు ఇబ్బందులు చూసి, వాళ్ల యొక్క జీవనస్థితిగతులు చూసి చలించిపోయి వాళ్ల ప్రేమలో పడిపోయి అక్కడే ఉండి, అక్కడే తిని, అక్కడే పడుకొని, వాళ్లకోసం అనేక పథకాలు తీసుకువచ్చారు. వాటిలో భాగంగా ఐ.టి.డి.ఎ.లో ఐ.ఏ.ఎస్ ఆఫీసర్సును పోస్ట్

చేయాలనేటటువంటి ఒక విప్లవాత్మకమైనటువంటి నిర్ణయం 1989లో స్వర్గీయ ఎన్.టి.రామారావు గారు తీసుకుని వారు ఆ నిర్ణయాన్ని అమలు చేసినప్పుడు, భారతదేశంలో అన్ని రాష్ట్రాలు కూడా ఈ సింగల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ సిస్టాన్ని గమనించారు. ఈ సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ వల్ల ఒక లైన్ ఆఫ్ కమాండ్, ఒక చైన్ ఆఫ్ కమాండ్ మాత్రమే కాకుండా కన్వర్జెన్స్ కూడా వస్తుంది. గిరిజనులను సమగ్రంగా అభివృద్ధి చేయాలనీ ఆర్థికంగా, సాంఘికంగా, రాజకీయంగా, విద్యాపరంగా, సంస్కృతిపరంగా అన్ని జీవన ప్రమాణాలను పెంపొందించాలని ఆనాటి స్వర్గీయ ఎన్.టి.రామారావుగారు తీసుకువచ్చిన పరిపాలన విధానం, ఐ.టి.డి.ఎ.లో ఐ.ఏ.ఎస్ ఆఫీసర్లను పోస్ట్‌చేసి సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ తీసుకువచ్చేటటువంటి విధానాన్ని భారతదేశంలోని ఇతర రాష్ట్రాలు కూడా ఆ యొక్క విధానాన్ని అధ్యయనం చేసి వాళ్లు కూడా ఇంప్లిమెంట్ చేసి మొదలు పెట్టారు.

మిస్టర్ స్పీకర్ః ఓ.కె

శ్రీ రావెల కిశోర్‌బాబు(ప్రత్తిపాడు) ః అందులో భాగంగా గౌరవ శాసన సభ్యులు అడిగారు. సీతంపేట ఐ.టి.డి.ఎ.లో ఐ.ఏ.ఎస్ ఆఫీసర్లను మీరు ఎందుకు పోస్ట్ చేయటంలేదని అడిగారు. 2005వరకు కూడా ఐ.ఏ.ఎస్ ఆఫీసర్లను పోస్ట్ చేశారు. ఆ తరువాత ఐ.ఏ.ఎస్ ఆఫీసర్ల కొరత వలన నియామకం జరగలేదు. గత మంత్రి, నా కన్నా ముందు ఉన్నటువంటి మంత్రి ఐ.ఏ.ఎస్ ఆఫీసర్లను కూడా తీసివేసి నాన్ ఐ.ఏ.ఎస్ ఆఫీసర్లను, అతను చెప్పిన మాట వినేటటువంటి “ఎస్ మ్యాన్‌లను” పోస్ట్ చేసి మొత్తం ఐ.టి.డి.ఎను సర్వనాశనం చేసిన విషయాన్ని గౌరవ శాసన సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. అంతేకాకుండా, నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఈ ఐ.టి.డి.ఎల్‌ను మరింత బలోపేతం చెయ్యాలని చెప్పి అన్ని ఐ.టి.డి.ఏలలో డైరక్ట్ రిక్రూట్ ద్వారా ఐ.ఏ.ఎస్ ఆఫీసర్లను పోస్ట్ చేయడం సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ విధానాన్ని బలపరచడం సమీక్షలు గాని, తీసుకురావడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ ః కిశోర్ గారూ, ఇష్యూ ఈజ్ టూ పాయింట్స్, ఐ.ఏ.ఎస్ ఆఫీసర్లను వేస్తున్నారా, లేదా? అక్రమాలు, అవినీతి మరియు నాసిరకం పనులు జరుగుతున్న చోట మీరు ఏమి చర్యలు తీసుకున్నారు?

శ్రీ రావెల కిశోర్‌బాబు(ప్రత్తిపాడు) ః అధ్యక్షా, ఐ.ఏ.ఎస్ అధికారులను నియమిస్తాము. సీతంపేటలో ఇంతవరకు రెండు గవర్నింగ్ బాడీ మీటింగ్‌లు జరిగాయి. గౌరవ మంత్రి వర్యులు, జిల్లా మంత్రి వర్యులు అచ్చెన్నాయుడుగారూ, నేనూ ఒక మీటింగ్ కండక్ట్ చేశాము. ఆ మీటింగ్‌లో కొన్ని అవకతవకలు జరిగినట్లు ఆ శాసనసభ్యులు మా దృష్టికి తీసుకువచ్చారు. దానిమీద ఎంక్వైరీ వేశాం. ఆ విచారణ రిపోర్టు వచ్చాక తగిన చర్యలు తీసుకుంటాము.

మిస్టర్ స్పీకర్ః ఓ.కె

శ్రీ రావెల కిశోర్‌బాబు(ప్రత్తిపాడు) ః అంతేకాకుండా, ప్రభుత్వం చేసే కొన్ని మంచి పనులు కూడా ఉన్నాయి.

(ప్రతి పక్ష పార్టీ సభ్యులచే అభ్యంతరాలు వ్యక్తం చేయబడ్డాయి)

గత సంవత్సరం ఆగస్టు 9వ తారీఖునాడు, మొట్టమొదటిసారిగా ప్రపంచ గిరిజన మహోత్సవాలు జరిపి "గిరిపుత్రిక కళ్యాణ పథకాన్ని" ప్రవేశపెట్టడం జరిగింది. ఒక గిరిజన యూనివర్సిటీని కూడా ప్రారంభించబోతున్నాము. గిరిజనులకు స్పోర్ట్స్ స్కూల్స్ కూడా పెట్టబోతున్నాము.

మిస్టర్ స్పీకర్ః ఎస్. ప్లీజ్

(ప్రతి పక్ష పార్టీ సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు)

శ్రీ రావెల కిశోర్‌బాబు(ప్రత్తిపాడు) ః ట్రైకార్ అనే సంస్థ ద్వారా గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు రుణాలు ఇస్తాము. ఈనాటి ట్రైకార్ సంస్థను, కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చేటటువంటి నేషనల్ షెడ్యూల్ ట్రైబ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లోన్సని ఆనాటి ముఖ్యమంత్రిగారు రాజశేఖర రెడ్డిగారు 2008లో రద్దు చేశారు. మా ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు గారు ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరువాత నేషనల్ షెడ్యూల్ ట్రైబ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఇచ్చే లోన్లను కేంద్ర ప్రభుత్వం మళ్లీ రివైవ్ చేస్తోంది.

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ రావెల కిశోర్‌బాబు(ప్రత్తిపాడు) ః 40కోట్లు గ్యారంటీని మొన్న క్యాబినెట్‌లో emoluments చేసి ట్రైకార్ సంస్థని మళ్లీ పునరుద్ధరింపచేసి పెద్ద ఎత్తున గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి NSFCT ద్వారా మా ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికీ, సంక్షేమానికీ కట్టుబడి అన్ని చర్యలు తీసుకొంటోంది.

మిస్టర్ స్పీకర్ః ఓ.కే. ప్రశ్న నెం.661. మినిస్టర్ ఫర్ ఇరిగేషన్ ప్లీజ్.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

దయచేసి కూర్చోండి.

**ప్రశ్న నెం. 661 (56)**

**సర్వశ్రీ అశోక్ బెండలం, రమణ మూర్తి బగ్గు, ఎం.ఎల్.ఏ.లు.,**

**గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;**

అ) నాగావళి, వంశధార నదులకు గట్లను నిర్మించేందుకు మంజూరు చేసిన మొత్తమెంత, ఆ పనులను ఎప్పటినుండి ప్రారంభించడమయింది, ఆ పనులను ఎప్పుడు పూర్తి చేయడమయింది;

ఆ) ఆముదాలవలస, బూర్జ మండలాలు భూసార కోతకు గురవుతున్నాయన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తేవడమయిందా;

ఇ) అయితే, పైన తెలిపిన సదరు మండలాలను కోత నుండి కాపాడటానికి వీలుగా గ్రోయిన్స్‌ను నిర్మించేందుకు ప్రతిపాదనలు ఏవైనా ఉన్నాయా?

**గౌరవ నీయులైన సాగునీటి శాఖ మంత్రి (శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు) ః**

అ) నాగావళి, వంశధార నదులకు గట్ల నిర్మాణాన్ని చేపట్టడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.310.725 కోట్ల మొత్తాన్ని మంజూరు చేసింది. పనులను 2007, జూన్‌లో ప్రారంభించడమయింది. నాగావళి గట్ల పనులు పురోగతిలో ఉన్నాయి. వంశధార నదికి సంబంధించిన ఒక ప్యాకేజీ పని మాత్రం పురోగతిలో ఉంది. కాగా, ఇతర ప్యాకేజీలను నిలిపివేయడమయింది.

ఆ) అవునండీ.

ఇ) అవునండీ.

మిస్టర్ స్పీకర్ ః అశోక్ గారూ.

శ్రీ బెందాళం అశోక్ (ఇచ్ఛాపురం)ః నాగావళి, వంశధార నదుల మీద 2006 సంవత్సరంలో వరదలు వచ్చినప్పుడు అక్కడ embankments నిర్మించాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం, ఈ పనులకు 2007లో శంకుస్థాపన చేయడం జరిగింది. ఇప్పటివరకు

దాదాపు 7, 8 సంవత్సరాలు గడిచిపోయింది. ఒరిస్సాలో కానీ ఎక్కడ వర్షాలు పడినా సరే శ్రీకాకుళం జిల్లా ఎప్పుడు కూడా వరదకు గురి అవుతున్న ప్రాంతం. వంశధారకు సంబంధించి ఒక నాలుగు ప్యాకేజీల రూపంలో పనులు తలపెట్టడం జరిగింది. నాగావళికి రెండు ప్యాకేజీల రూపంలో పనులు తలపెట్టడం జరిగింది. అయితే ల్యాండ్ ఎక్విజిషన్స్ కోసం చాలా పెద్ద ఎస్టిమేట్స్ ఇచ్చినా కూడా చాలా తక్కువ ల్యాండ్ ఎంక్వైర్ చేయడం జరిగింది. పనులలో చాలా జాప్యం జరగడం వల్ల రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. ఈవరదల వల్ల embankments సరిగ్గా పూర్తి కానందువల్ల చాలా మంది రైతులు వాళ్ల పొలాలు కోల్పోవలసిన పరిస్థితి వస్తుంది. రైతులందరు కూడా రైతు కూలీలుగా మారే పరిస్థితి నెలకొని ఉంది. ఈ జిల్లాలో ఎక్కువ మంది వలసకు కూడా ఇదొక కారణం అయ్యే పరిస్థితి. కాబట్టి మీ ద్వారా గౌరవ మంత్రి వర్యులు ఈ పనులన్ని కూడా వేగవంతం చేసే విధంగా తగు చర్యలు తీసుకుంటారని కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ ః లక్ష్మీదేవి గారూ.

శ్రీమతి గుండా లక్ష్మీదేవి (శ్రీకాకుళం)ః అధ్యక్షా, వంశధార నదికి బోరవల్లి నుంచి కళింగపట్నం వరకు కరకట్టలకు నిధులు మంజూరు అయ్యాయని చెప్పారు. ఈ రోజు వరకు ఎటువంటి పనులు జరగడం లేదు. దాని మీద పూర్తి స్థాయిలో ఎప్పుడు అ పనులు చేపడుతారో తెలియజేయాలని మంత్రిగారిని మీ ద్వారా అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః రమణమూర్తి గారూ.

శ్రీ బగ్గ రమణమూర్తి (నరసన్నపేట) ః అధ్యక్షా, వంశధార నదికి చివర నర్సన్నపేట నియోజకవర్గం ఉంది. మాకు సుదీర్ఘ ప్రాంతం సుమారు 80కిలోమీటర్లు వంశధార నదికి ఆనుకొని పల్లెపేట నుంచి కరకవలస వరకు మా నియోజకవర్గం ఉంది. తరచూ వంశధారకి సంభవించే వరదలలో ఎక్కువగా నష్టపోయేది మా నర్సన్నపేట నియోజకవర్గం. కరకట్టల పని గడిచిన 7సంవత్సరాల నుంచి నత్తనడకగా సాగడం వల్ల, సుమారుగా 62,000ఎకరాల వరకు ప్రతి ఏడాది మా పొలాలు ముంపుకి గురవుతున్నాయి. కారణం ఏమిటంటే, ఈ పరిస్థితి నుంచి మమ్ములను ఆదుకోవలసిన అవసరముంది. పెట్టుబడి పెట్టిన పొలం చేతికి అందే సమయంలో నష్టపోతున్నాము. మొన్న వరదలు వచ్చినప్పుడు గౌరవ మంత్రిగారు వచ్చి చూశారు. నదీ తీర ప్రాంతం కలిపి కోతకి గురైంది. మేము చాలా కష్టాల్లో ఉన్నాం, తక్షణమే ఆ పనులు జరిపించి మా జిల్లాని, మా నియోజకవర్గాన్ని ఆదుకోవాల్సిందిగా ఈ సభ ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ ః భాస్కర రెడ్డిగారూ.

(రమణమూర్తి గారు తను ఇంకా మాట్లాడేందుకు అవకాశం ఇవ్వవలసిందిగా సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ ః రమణమూర్తిగారు దయచేసి కూర్చోండి. భాస్కర రెడ్డిగారూ. మీ ఏరియా కాదు కదా?

శ్రీ చెవిరెడ్డి భాస్కర రెడ్డి (చంద్రగిరి) ః అధ్యక్షా, మా ఏరియా కానప్పటికీ, ఒక చిన్న విషయం. మొన్న గౌరవ మంత్రి గారి దృష్టికి ఇంపార్టెంట్ ప్రశ్న తీసుకురావాలనుకున్నాను. ఆరోజు ప్రశ్న వచ్చినప్పటికీ, మేము లేకపోవడం వల్ల మాట్లాడలేకపోయాము. మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. అధ్యక్షా, చిత్తూరు జిల్లాలో చంద్రగిరి నియోజకవర్గంలో రూ.9.90 కోట్లతో...

మిస్టర్ స్పీకర్ః అది unrelated కదా. దయచేసి కూర్చోండి.

శ్రీ చెవిరెడ్డి భాస్కర రెడ్డి ః అధక్షా, మీరు మాట్లాడమంటే మాట్లాడతాను.

మిస్టర్ స్పీకర్ ః ఇది unrelated కదా. దయచేసి కూర్చోండి. ఎస్... మినిస్టర్ ఫర్ ఇరిగేషన్.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు (మైలవరం)ః అధ్యక్షా, ఇచ్ఛాపురం, నర్సన్నపేట గౌరవ సభ్యులు అడిగినా ప్రశ్న ఏదైతే నాగావళి, వంశధార ఆ నీళ్లన్నీ కూడా చాలా పెద్ద ఎత్తున శ్రీకాకుళం దగ్గర నుంచి సముద్రంలోకి వెళుతున్నాయి.

...

ఈ కరకట్టలన్నింటినీ బలోపేతం చేసుకోవలసిన అవసరముంది. గత నాలుగు సంవత్సరాలుగా ఈ పనులన్నింటిని పక్కన పెట్టటం జరిగింది. మొన్న హుద్ హుద్ తుపాను వచ్చినప్పుడు కూడా ఆ కట్టలన్నింటి మీదా మేం తిరిగి పరిశీలించటం జరిగింది. 2016 జూన్ లోపు వాటిని బలోపేతం చేయటానికి అవసరమైన ప్రణాళికలతో ముందుకెళుతున్నాం. ఈ శాసనసభ సమావేశాలు ముగిసిన తరువాత తప్పకుండా వంశధార, నాగావళి ప్రాజెక్టులకు సంబంధించిన కరకట్ట పనులను వేగవంతంగా జరిపించేందుకు మరియు పెండింగ్‌లో వున్న భూసేకరణ పనులు కూడా వేగవంతం చేసేందుకు రెండు జిల్లాలలోని సంబంధిత అధికార్లతో మరియు ఇంజనీర్లతో మాట్లాడి భవిష్యత్తులో ఏ విధమైన ఇబ్బందులు రాకుండా అవసరమైన చర్యలు తీసుకుంటాము.

**MR. SPEAKER : Question Nos. 688 (57) and 733 (58) are postponed at the request of the Members.**

**క్వశ్చన్ నెంబర్ 667 (59)**

ప్రశ్న నెం. 667 శ్రీ వై. విశ్వేశ్వర రెడ్డి,
ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) అనంతపురము జిల్లాలోని జంబు ద్వీప చక్ర ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయటానికి ప్రభుత్వం వద్ద ప్రతిపాదన ఏదైనా ఉందా ;

బి) అయితే, ఈ విషయంలో తీసుకుంటున్న చర్యలు ఏమిటి ?

యువజనాభ్యుదయం, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి (శ్రీ కె. అచ్చెన్నాయుడు) :
సమాధానం

ఎ) అవునండీ.

బి) రూ. 197.46 లక్షల అంచనా వ్యయంతో అనంతపురము జిల్లాలో కొత్తగా మంజూరు చేసిన అనంతపూర్ మెగా టూరిజం సర్క్యూట్‌లో జంబు ద్వీప చక్ర ప్రాంతాన్ని చేర్చడమయింది. వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి :-

| వరుస సంఖ్య | వివరణ | మొత్తం (రూ. లక్షలలో) |
|---|---|---|
| 1. | టూరిస్టు అరైవల్ సెంటర్ | 76.28 |
| 2. | సీటింగ్ ప్లాట్‌ఫామ్స్ | 35.24 |
| 3. | ఎక్స్‌టర్నల్ & ఇంటర్నల్ ఇల్యూమినేషన్ | 38.03 |
| 4. | సోలార్ లైటింగ్ | 6.03 |
| 5. | చిల్డ్రన్ ప్లే ఎక్విప్‌మెంట్ | 1.98 |
| 6. | పార్కింగ్ లాట్ డెవలప్‌మెంట్ | 25.45 |
| 7. | సిగ్నేజస్ | 3.18 |
| 8. | లాండ్‌స్కేపింగ్ | 11.27 |
| | మొత్తం | 197.46 |

కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు అందిన తరువాత పనులను ప్రారంభించడమవుతుంది.

శ్రీ వై.విశ్వేశ్వర్ రెడ్డి (ఉరవకొండ) : అధ్యక్షా, జైనుల ప్రాచీన సంస్కృతిని ప్రతిబింబించే జంబూ ద్వీప చక్రం ప్రపంచంలో ఎక్కడా లేదు. కేవలం కోనకొండ్లలో మాత్రమే వుంది. ఇది చిన్న గ్రామమైనప్పటికీ దానిని అభివృద్ధి చేసినట్లయితే రాబోయే కాలంలో ఒక అంతర్జాతీయ జైన కేంద్రంగా తయారయ్యే పరిస్థితులున్నాయి. దాని అభివృద్ధి గురించి చక్రవర్తి గారని ఒక రిటైర్డ్ టీచర్ చాలా లోతైన రీసర్చ్ చేశారు. కొండా కుందాచార్యులనే జైనుల మత గురువు గారు ఆ గ్రామంలోనే వున్నారు. అక్కడే విద్యాభ్యాసం చేశారు. అక్కడే ఒక పద్మంపై

కూర్చున్నట్లుగా బొమ్మలు కూడా వున్నాయి. జైనుల పెద్ద గురువు పాదాలున్నాయన్నట్లుగా కర్నాటకలోని అకుంబే, కుందుర్తి అట్లాగే తమిళనాడులోని కొన్నూరులో కూడా ఆయన పాదమున్నందుకు అక్కడ కూడా ఆయన పాదం మోపాడన్నట్లుగా అక్కడ పెద్ద జైన కేంద్రాలుగా అభివృద్ధి అయ్యాయి. అందుకే ఇక్కడ కూడా మనం ప్రారంభిస్తే జైనులు ముందుకు తీసికెళ్లే అవకాశముంది. భవిష్యత్తులో ఇది ఒక పెద్ద జైన క్షేత్రంగా అభివృద్ధి చెందే అవకాశముంది. గత ప్రభుత్వ హయాములోనే అనంతపురం జిల్లాలో దాదాపు 17 పర్యాటక కేంద్రాల అభివృద్ధి నిమిత్తం దాదాపు పదిన్నర కోట్ల రూపాయలు శాంక్షన్ అయినట్లుగా మేం పేపర్లలో చదివాం. ఆ మేరకు ఒక నెల రోజుల్లోగా నిధులు విడుదలవుతాయన్నట్లుగా మా పార్లమెంటు సభ్యులు దివాకర రెడ్డి గారు కూడా ఈ మధ్యనే పత్రికల్లో చెప్పారు. అందులో భాగంగా నా నియోజకవర్గంలోని పెన్న అహోబిలంకు రూ. 2.18 కోట్లు, పెన్న అహోబిలం బ్యాలన్సింగ్ రిజర్వాయర్‌కు రూ.93 లక్షలతో పాటు, సేవాగడ్‌కు రూ.46 లక్షలతో పాటు దీనికి కూడా రూ. 1.53 కోట్లు గతంలో కేంద్ర పర్యాటక మంత్రిగా వున్న చిరంజీవి గారు శ్రద్ధ తీసుకొని మంజూరు చేశారు. దానిపై శ్రద్ధ తీసుకొని వెంటనే రిలీజ్ చేయించినట్లయితే భవిష్యత్తులో ఇది చాలా ప్రపంచ ప్రసిద్ధి చెందిన పెద్ద జైన కేంద్రంగా అభివృద్ధి చెందే అవకాశముంది. కాబట్టి మంత్రి గారు దానిపై శ్రద్ధ తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ వి. ప్రభాకర్ చౌదరి (అనంతపూర్ అర్బన్) ః అధ్యక్షా, గౌరవ సభ్యులు విశ్వేశ్వర రెడ్డి గారు చెప్పింది వాస్తవమే. విదేశీయుల్ని సైతం ఆకర్షించే విధంగా భవిష్యత్తులో ఒక ప్రపంచ పర్యాటక కేంద్రంగా జంబూ ద్వీప చక్రాన్ని అభివృద్ధి చేయాల్సిన వాస్తవికతను ప్రభుత్వం గుర్తించాలి. ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయటానికి నిధులు విడుదల చేయటంతో పాటు అక్కడ కొంతమంది పరిశ్రమలు పెట్టడానికి ముందుకొచ్చిన పరిస్థితుల దృష్ట్యా వాటి కోసం అక్కడ బ్లాస్టింగ్ తదితర కార్యక్రమాలను జరగకుండా నిరోధించి దానిని పరిరక్షించాల్సిన అవసరం కూడా వుంది. దాని కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధాసక్తులు కనపరచి, ఆ ప్రాంతాన్ని పరిరక్షించి, పర్యవేక్షించినట్లయితే అక్కడ భవిష్యత్తులో ప్రపంచ పర్యాటకులనాకర్షించే ఒక జైనక్షేత్రం అభివృద్ధి చెంది అనునిత్యం ఆ ప్రాంతం సందర్శకులతో కళకళలాడే అవకాశముంటుంది. కాబట్టి ఆ ప్రాంతాన్ని ఒక పర్యాటక ప్రాంతంగా గుర్తించి అవసరమైన నిధులు మంజూరు చేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. అచ్చెన్నాయుడు (టెక్కలి) ః అధ్యక్షా, జంబూ ద్వీప చక్రం ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా గుర్తించి నిధులు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలు ఆమోదం పొంది సుమారుగా రూ.42.42 లక్షలు నిధులు కూడా మంజూరు కాబడ్డాయి. మార్చి నెలాఖరు లోపు ఈ పనులను ప్రారభించటం జరుగుతుంది.

అధ్యక్షా, టూరిజం అన్న అంశాన్ని ఈ ప్రభుత్వం ఒక ప్రాధాన్యతాంశంగా తీసుకుంది. ఎందుకంటే దురదృష్టవశాత్తూ ఈ రాష్ట్రం విడిపోయినా భగవంతుడిచ్చిన ప్రకృతి సంపద ఈ రాష్ట్రంలో వుంది. పైగా సుదీర్ఘమైన తీర ప్రాంతముంది. దానిలో బీచ్ టూరిజం డెవలప్ చేయాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఎక్కడెక్కడ బీచ్ టూరిజంకు అవకాశలున్నాయో అక్కడక్కడ ఆ కార్యక్రమాన్ని చేయటానికి అవసరమైన ఆదేశాలు అధికారులకిచ్చి ఈ ప్రభుత్వం ఆ కార్యక్రమాలను చేస్తుంది. ఇంకో పక్క విశాఖపట్నంలోని అరకు తదితర గిరిజన ప్రాంతాల్లో ఎకో టూరిజంను ఈ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది. అదేవిధంగా ఈ కొత్త రాష్ట్రంలో బుద్ధిస్ట్ టూరిజంను, టెంపుల్ టూరిజంను కూడా డెవలప్ చేయడానికి అవకాశాలు బాగా వున్నాయి. ఈ ప్రభుత్వం టూరిజంను ఒక ప్రాధాన్యతాంశంగా తీసుకుంది. ఎందుకంటే టూరిజంలో ఉపాధి అవకాశాలు ఎక్కువగా వుంటాయి కాబట్టి తప్పనిసరిగా ఈ కార్యక్రమాలన్నీ తీసుకుంటాము. అయితే గత ప్రభుత్వం దిగిపోయేముందు చివరి రెండు మూడు మాసాల కాలంలో ఇబ్బడిముబ్బడిగా ఏ ఎమ్మెల్యే అడిగినా, ఏ సభ్యుడడిగినా కాదనకుండా కోట్లాది రూపాయల పథకాలు మంజూరు చేశారు. కాని వాటికి సంబంధించి ఒక్క పైసా కూడా రిలీజ్ చెయ్యకుండా పెండింగ్‌లో పెట్టిన పరిస్థితులన్నాయి. అవన్నీ కూడా రివ్యూ చేస్తున్నాం. తప్పనిసరిగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను ప్రాధాన్యతలోకి తీసుకొని ఈ ప్రభుత్వం టూరిజంను అభివృద్ధి చేయటానికి కృతనిశ్చయంతో వుందని సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

**క్వశ్చన్ నెంబర్ 850 (60)**

ప్రశ్న నెం.850

శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్,
ఎం.ఎల్.ఎ.,

గౌరవనీయులైన యువజన సర్వీసులు, క్రీడలు శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :-

ఎ) రాష్ట్రంలో క్రీడల మౌలిక సదుపాయాల కొరత ఉన్న విషయం ప్రభుత్వానికి తెలుసా ;

బి) అయితే, రాష్ట్రంలో ప్రస్తుతమున్న క్రీడల మౌలిక సదుపాయాల జిల్లావారీ వివరాలు ఏమిటి ;

సి) రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఆధునిక క్రీడల మౌలిక సదుపాయాల వసతులను సమకూర్చటానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి ?

యువజన సర్వీసులు, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీ [illegible]:

సమాధానం

ఎ) అవునండీ.

బి) ఆంధ్రప్రదేశ్ క్రీడల ప్రాధికార సంస్థ క్రింద ప్రస్తుతమున్న క్రీడల మౌలిక సదుపాయాలు జిల్లా వారీ వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

| వరుస సంఖ్య | జిల్లా పేరు | మొత్తం స్టేడియంల సంఖ్య |
|---|---|---|
| 1. | అనంతపురము | 3 |
| 2. | చిత్తూరు | 2 |
| 3. | తూర్పు గోదావరి | 3 |
| 4. | పశ్చిమ గోదావరి | 2 |
| 5. | విజయనగరం | 2 |
| 6. | విశాఖపట్టణం | 0 |
| 7. | శ్రీకాకుళం | 1 |

-2-

-2-

| వరుస సంఖ్య | జిల్లా పేరు | మొత్తం స్టేడియంల సంఖ్య |
|---|---|---|
| 8. | ప్రకాశం | 2 |
| 9. | నెల్లూరు | 3 |
| 10. | కర్నూలు | 2 |
| 11. | కృష్ణా | 2 |
| 12. | కడప | 1 |
| 13. | గుంటూరు | 2 |
| | **మొత్తం** | **25** |

పై వాటికి అదనంగా, విశాఖపట్టణంలో ఆంధ్ర క్రికెట్ అసోషియేషన్ క్రింద క్రికెట్ స్టేడియం, అనంతపురములో రాఫెల్ నాదల్ టెన్నిస్ అకాడమి, విశాఖపట్టణం, విజయవాడ మరియు రాజమండ్రిలో ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియం, విశాఖపట్టణంలో పోర్టు ట్రస్టు & స్టీల్ ఆధారిటీ క్రింద ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియం మున్నగువంటి వివిధ ఇతర సంస్థల క్రింద క్రీడల మౌలిక సదుపాయాలు ఉన్నాయి.

సి) 13 జిల్లాలన్నింటిలో 51 స్టేడియం నిర్మాణాల పనులను ప్రభుత్వం చేపట్టింది. ఇవి పురోగతిలో వున్నాయి. తదుపరి విశాఖపట్టణం, తిరుపతిలో ఐ & ఐ శాఖ ద్వారా క్రీడల సముదాయాలను ఏర్పాటుచేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించింది. అన్ని జిల్లాలలో క్రీడలకు మౌలిక సదుపాయాలు మంజూరు కోసం అనేక ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపడమయింది.

...

శ్రీ కె.అచ్చెన్నాయుడు(టెక్కలి)ః కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రంలోని ప్రతి మండలానికి ఒక స్టేడియం నిర్మించేందుకు నిర్ణయించింది కాబట్టి మీ నియోజకవర్గంలో ఐదెకరాల స్థలం మీ జిల్లా కలెక్టరు, సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారితో మాట్లాడి కేటాయిస్తే దశలవారీగా నిర్మించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రాష్ట్రంలోని 659 మండలాలను మూడు విడతలుగా వెయ్యి కోట్ల రూపాయలతో స్టేడియాలు నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. కావున సభ్యులందరూ సహకరించి అనువైన స్థలాన్ని గుర్తించి మా శాఖకు అప్పగించాలని కోరుతున్నాను. ఇప్పటికే చాలా మంది సభ్యులు ఆ వివరాలు సమర్పించడంతో మంజూరుకు

సిద్ధంగా ఉన్నాయి. మిగిలిన సభ్యులు కూడా స్థలం ఇచ్చినచో స్టేడియం నిర్మించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

శ్రీ వాసుపల్లి గణేశ్‌కుమార్ (విశాఖపట్నం సౌత్) : అధ్యక్షా, చాలా భారీ స్థాయిలో మన రాష్ట్రంలో క్రీడలు జరిగాయంటే అవి 2003లో జరిగిన ఆఫ్రో-ఏషియన్ గేమ్స్. అప్పుడు చంద్రబాబు నాయుడుగారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆ తరవాత న్యూ దిల్లీలో నేషనల్ గేమ్స్ 2010లో జరిగాయి. 1983లో ఆఫ్రో-ఏషియన్ క్రీడలు న్యూ దిల్లీలో నిర్వహించాలని నిర్ణయించినా అప్పుడు అంతర్గత సమస్యలు, శాంతిభద్రల సమస్యల వలన కువైట్‌లో, ఆ తరవాత కొత్త దిల్లీలో , పుణేలో నిర్వహించారు. రెండు దశాబ్దాలు తర్జనభర్జన పడిన సమయంలో మన రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు 2002లో నేషనల్ గేమ్స్‌ను నిర్వహించి విజయవంతం చేశారు. ఆ నిర్వహణ విధానం చూసిన తరవాత జాతీయ చదరంగం పోటీలు, ప్రపంచ మిలిటరీ క్రీడలు హైదరాబాద్‌లో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఆ విధంగా జాతీయ, అంతర్జాతీయ క్రీడలు నిర్వహించడంవలన హైదరాబాద్‌కు ప్రపంచస్థాయిలో గుర్తింపు వచ్చింది. 2014లో మన రాష్ట్రం విడిపోయిన తరవాత మనకు ఆ విధమైన ఫెసిలిటీస్ గానీ, అమెనిటీస్ గానీ లేకపోవడంతో క్రీడాకారులకు చాలా ఇబ్బంది కలుగుతున్నది. తెలంగాణ రాష్ట్రం కొత్తగా ఆవిర్భవించడం కాదు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరలా ఆవిర్భవించినట్లయింది. ఇటువంటి పరిస్థితుల్లో గత సంవత్సరం 2014 జూన్‌లో జాతీయ అథ్లెటిక్స్ ఈవెంట్ జరిగింది. దానిలో సుమారు 151 మంది మన రాష్ట్రం నుంచి పాల్గొంటే మొదటి స్థానం కేరళకు, రెండో స్థానం రాజస్థాన్‌కు వచ్చింది. మన రాష్ట్ర పరిస్థితి ఏమిటని పరిశీలిస్తే మన రాష్ట్రంలో క్రీడాకారులకు అవసరమైన సింథటిక్ ట్రాక్స్ లేవని క్రీడాకారులు, కోచెస్ అంటున్నారు.

రాష్ట్రంలోని పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులు 20,000 వరకు ఖాళీగా ఉన్నాయి. దానిని బట్టి పాఠశాల స్థాయిలో క్రీడలకు బాగా నిర్లక్ష్యం వహించడం జరిగింది. ఇటీవల విశాఖపట్నంలో అంతర్‌జిల్లా ఫుట్‌బాల్ క్రీడలు జరిగాయి. అటువంటి పోటీలకు కనీసం అవసరమైన గ్రౌండ్స్ మన రాష్ట్రంలో లేవు. గ్రౌండ్ సరిగా లేకపోవడంతో క్రీడాకారులు చాలా మంది గాయాలపాలయ్యారు. మన రాష్ట్రంలోని అన్ని స్టేడియంలను అంతర్జాతీయ స్థాయిలో అప్‌గ్రేడేషన్ చేయాలి. ప్రతి స్టేడియంలో క్రీడాకారులకు కనీసం 500 మందికి అవసరమైన వసతి కల్పించాలి. ఆ విధంగా అన్ని జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాలలో స్టేడియాలు నిర్మించి క్రీడలకు తిరిగి పూర్వవైభవం తీసుకురావాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. క్రీడలలో మన రాష్ట్ర పరిస్థితి ఏమిటంటే, అథ్లెటిక్స్‌లో 23శాతం, ఫుట్‌బాల్‌లో 17శాతం, వాలీబాల్‌లో 22శాతంగా ఉంది. ఎందుకంటే అథ్లెటిక్స్ క్రీడాకారులకు ఫుట్‌బాల్, వాలీబాల్ ఉంటే సరిపోతుంది. అదే విధంగా గ్రామీణ క్రీడలైన ఆర్చరీలో అంతర్జాతీయ స్థాయిలో మన రాష్ట్రంలో వసతులు సరిగా లేవు. ప్రస్తుత పరిస్థితుల్లో క్రీడా రంగానికి, మౌలికవసతులకు బడ్జెట్‌లో ఎక్కువ

నిధులు కేటాయించాలి. ఇపుడు మన రాష్ట్రంలో క్రికెట్‌కు అంతర్జాతీయ స్టేడియం ఒకటి మాత్రమే ఉంది. కానీ వన్‌డే మ్యాచ్‌లు ఆడడానికి మాత్రమే అనువుగా ఉంది. దాని స్థాయిని పెంచి అంతర్జాతీయ టెస్ట్ మ్యాచ్‌లు ఆడేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.అచ్చెన్నాయుడు(టెక్కలి): అధ్యక్షా, 1996 నుంచి 2004వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం క్రీడలలో అగ్రగామిగా ఉంది. నేనెవరినీ విమర్శించడం లేదు కానీ గత పది సంవత్సరాల కాలంలో క్రీడాశాఖను ప్రాధాన్యత లేని శాఖగా తయారుచేశారు. దురదృష్టవశాత్తూ గత సంవత్సరం మన రాష్ట్రం విడిపోయింది. గతంలో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జాతీయక్రీడలు, ఆఫ్రో-ఏషియన్ క్రీడలు, మిలిటరీ క్రీడలు ఆంధ్రప్రదేశ్‌కు తీసుకొచ్చి హైదరాబాద్‌లో ఎన్నో స్టేడియాలు నిర్మించారు. కానీ దురదృష్టవశాత్తూ మన రాష్ట్రం విడిపోయిన తరవాత శేషాంధ్రప్రదేశ్‌లో క్రీడలకు అవసరమైన మౌలికవసతులు లేవు, అవసరమైన కోచ్‌లు లేరు. ప్రస్తుతం ఆ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు కూడా జీతాలు ఇవ్వలేని పరిస్థితి మన రాష్ట్రంలో ఉంది. 1996 నుంచి 2004 వరకు మన రాష్ట్రం క్రీడల హబ్‌గా ఉంది. మన రాష్ట్రాన్ని మరలా ఆ స్థాయికి తీసుకెళ్లాలని ప్రయత్నం చేస్తున్నాం. నేను మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరవాత చాలా మంది శాసనసభ్యులకు నేను స్వయంగా లేఖలు రాశాను. మీ నియోజకవర్గంలో స్థలాలు ఉంటే మా శాఖకు అప్పగించేలా చర్యలు తీసుకొంటే, ఆ స్థలంలో స్టేడియాలు నిర్మిస్తామని వారికి చెప్పాను.

మన రాష్ట్రంలో విజయవాడలో ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియం, గుంటూరులో కాసు బ్రహ్మానందరెడ్డి స్టేడియం నగరం నడిబొడ్డులో ఉన్నాయి. గుంటూరులోని స్టేడియం చాలా పురాతనమైనది. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారితో మాట్లాడి పిపిపి విధానంలో స్టేడియాలు నిర్మించాలని, స్టేడియాలు నిర్వహణ చేయాలంటే ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించడం సాధ్యం కాదు కాబట్టి రెండు విధాలా ఉపయోగించుకొంటూ క్రీడలను ప్రోత్సహించేందుకు పిపిపి విధానంలో స్టేడియాలు నిర్మించాలని నిర్ణయించడం జరిగింది. ఆయా క్రీడలలో శిక్షణ ఇచ్చేందుకు కోచ్‌లను నియమించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. మన రాష్ట్రంలో ఆయా విభాగాల్లో కోచ్‌లు అందుబాటులో లేకపోతే ఎంత డబ్బు అయినా వెచ్చించి ఇతర రాష్ట్రాలనుంచి అయినా కోచ్‌లను తీసుకొచ్చి క్రీడలను అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. ఇటీవల జరిగిన జాతీయ క్రీడలలో మన రాష్ట్రంలో మంచి క్రీడా వసతులు లేకపోయినా, అర్హులైన కోచ్‌లు అందుబాటులో లేకపోయినా మన క్రీడాకారులు సుమారు 15 పతకాలు సాధించారు. క్రీడలను బాగా ప్రోత్సహించాలని ఈ ప్రభుత్వం ముఖ్య కార్యక్రమంగా నిర్ణయించింది.

జాతీయ క్రీడలలో మన రాష్ట్రానికి చెందినవారు బంగారు పతకం సాధిస్తే రూ.3 లక్షలు, రజత పతకం సాధిస్తే రూ.2 లక్షలు, కాంస్య పతకం సాధిస్తే లక్ష రూపాయలు గతంలో ఇచ్చేవారు. ముఖ్యమంత్రిగారు నన్ను పిలిచి ఈ దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా పారితోషికం ఉండాలని ఆదేశించగా అన్ని రాష్ట్రాలలో అందించే ప్రోత్సాహకాలను తెప్పించాను. తమిళనాడు రాష్ట్రంలో బంగారు పతకం సాధిస్తే రూ.5 లక్షలు, రజత పతకం సాధిస్తే రూ.3 లక్షలు, కాంస్య పతకం సాధిస్తే రు.2 లక్షలు ఇస్తున్నారు. ఇటీవల జరిగిన జాతీయ క్రీడలలో మన రాష్ట్రానికి చెందిన క్రీడాకారులు బంగారు పతకం సాధిస్తే రూ.7 లక్షలు, రజత పతకం సాధిస్తే రూ.5 లక్షలు, కాంస్య పతకం సాధిస్తే రూ.3 లక్షలు ఇచ్చాం. క్రీడాకారులను ప్రోత్సహించే విషయంలో ఎలాంటి రాజకీయాలకు తావు లేదు. క్రీడలు మానవ జీవితంలో అందరికీ అవసరం కానీ పాఠశాలలు, కళాశాలల్లో క్రీడాస్థలాలు లేని పరిస్థితి ఉంది. కనీసం మానసికోల్లాసం కోసం విద్యార్థులు ఆటలు ఆడలేని పరిస్థితి ఉంది. నగరాలు, పట్టణాలలోని పాఠశాలలు, కళాశాలల్లో ఆటస్థలాలు లేని పరిస్థితి ఉంది. దీనివలన విద్యార్థులలో షార్ప్‌నెస్ పోతుంది. అందుకోసం క్రీడలను ప్రోత్సహించాలని ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకున్నారు. ఇంతకు ముందు రాష్ట్ర బడ్జెట్‌లో క్రీడలకు 0.003 శాతం కేటాయింపు ఉంటే ముఖ్యమంత్రి గారి దృష్టికి, ఆర్థిక శాఖమంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి క్రీడల బడ్జెట్‌ను ఒక్క శాతానికి పెంచడం జరిగింది. మీ మీ నియోజకవర్గాలలో అందుబాటులో ఉన్న స్థలాల వివరాలు మా దృష్టికి తీసుకొస్తే రాజకీయాలకు అతీతంగా నిర్ణయాలు తీసుకొని మండల కేంద్రాలలో స్టేడియాలు నిర్మించి భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని క్రీడలలో అగ్రగామిగా తీసుకురావడానికి సభ్యులందరూ సహకరించాలని మీ ద్వారా సభ్యులందరినీ కోరుతున్నాను.

**MR. SPEAKER: Now the Question Hour is over.**

**I have to make an announcement.**

## ANNOUNCEMENT

I am to announce to the House that Cut Motions on Demands for Grants on Budget 2015-16 will be received up to 02.00 p.m. on 17.03.2015.

**All Papers deemed to have been laid on the Table.**

## PAPERS LAID ON THE TABLE:

1. "Copies of the Annual Audit Report along with Audited Annual Accounts of Tirupati Urban Development Authority for the financial year 2012-2013 as required under Section 24 (4) of Andhra Pradesh Urban Area (Development) Act, 1975."

2. "A copy of 55th Annual Report and Accounts of Andhra Pradesh State Warehousing Corporation for the year 2012-2013 as required under Section 31 (11) of the Warehousing Corporations Act, 1962 (Central Act No. 58 of 1962)."

**MR. SPEAKER: Now, moving of Government Bills.**

SRI AYYANAPATRUDU (MINISTER FOR PANCHAYATRAJ) : Sir, with your Permission, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipalities, the Andhra Pradesh Urban Areas (Development) and the Capital Regional Development Authority (Amendment) Bill, 2015."

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipalities, the Andhra Pradesh Urban Areas (Development) and the Capital Regional Development Authority (Amendment) Bill, 2015."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

**MR. SPEAKER : Now Zero Hour.**

## జీరో అవర్

శ్రీ పి. అనిల్ కుమార్ (నెల్లూరు సిటి) : అధ్యక్షా నా నియోజకవర్గంలో దాదాపు 30 సంవత్సరాల నుండి నాలుగైదు వందల కుటుంబాల వారు కనీస అవసరాలు కూడా లేకుండా రైల్వే ట్రాక్‌ను ఆనుకొని జీవిస్తున్నారు. వారిని గత ఆరు నెలల నుండి ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయమని రైల్వే అధికారులు తీవ్ర ఒత్తిడి చేస్తున్నారు. వారికి ఎక్కడైనా పునరావాసాన్ని ఏర్పాటు చేసి అక్కడ నుండి వారిని లిఫ్ట్ చేయమని కలెక్టర్ గారిని కూడా మేము కోరాము. సంబంధిత మంత్రి గారు ఆ నాలుగైదు వందల కుటుంబాల వారికి మంచి ప్రాంతంలో పునరావాసాన్ని ఏర్పాటు చేసి ఖాళీ చేయించాల్సిందిగా తమరి ద్వారా కోరుతున్నాము. ఎందుకంటే వారు పాచిపని చేసుకొని బ్రతుకుతున్న నీరుపేద కుటుంబాల వారు గనుక ఎప్పుడు రైల్వే అధికారులు వస్తారో ఎప్పుడు ఖాళీ చేయిస్తారోనని రోజురోజుకు భయాందోళనతో బ్రతుకుతున్నారు గనుక సంబంధిత మంత్రి గారు వెంటనే దాని మీద చొరవ తీసుకొని ఆ కుటుంబాల వరకు ఒక సర్వే చేయించి వారికి పునరావాసాన్ని కల్పించాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ చింతకాయల అయ్యన్న పాత్రుడు (నర్సీపట్నం): అధ్యక్షా గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రి గారితో మాట్లాడి పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఆర్.జితేంద్రగౌడ్ (గుంతకల్) : అధ్యక్షుల వారికి ధన్యవాదాలు. మా నియోజకవర్గంలోని గుంతకల్ మండలం కసాపురం గ్రామ పంచాయితీ పరిధిలోని నెక్కంటి ఆంజనేయస్వామి దేవస్థానం ప్రసిద్ధి గాంచింది. ఈ దేవస్థానం 1956వ సంవత్సరంలోనే ఎండోమెంట్ పరిధిలోకి వచ్చింది. ఈ దేవస్థానం వారు కార్పస్ ఫండ్ క్రింద కొంత మొత్తాన్ని బ్యాంకులో డిపాజిట్ చేశారు. మరి పదవీ విరమణ చేసిన ఇతర దేవస్థానం ఉద్యోగులకు ఏ విధంగానైతే ప్రభుత్వం పెన్షన్ సౌకర్యాన్ని కల్పిస్తుందో అదేవిధంగా ఈ దేవస్థానం పరిధిలో పని చేస్తున్న అర్చకులు అయితేనేమి, ఇతరులు అయితేనేమి పదవీ విరమణ చేసిన వారందరికీ పెన్షన్ సౌకర్యాన్ని కల్పించాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ చింతకాయల అయ్యన్న పాత్రుడు(నర్సీపట్నం)ః అధ్యక్షా ఇది ఎండోమెంట్‌కి సంబంధించిన సబ్జెక్టు, తప్పనిసరిగా ఆ సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేస్తాము.

శ్రీ పి.రామాంజనేయులు (భీమవరం)ః అధ్యక్షా ఇది చాలా ఇంపార్టెంట్ విషయం. తమరు కూడా డాక్టర్‌గా పని చేశారు. మన భారతదేశానికి, తెలుగు వారికి ప్రపంచ దేశాల్లో గొప్ప పేరును తీసుకొచ్చిన డా.ఎల్లాప్రగడ సుబ్బారావు గారి పేరును మనం మర్చిపోతున్నాము. వారు భీమవరంలో జన్మించారు. వారు ప్రపంచంలో అద్భుతమైన యాంటీబయోటిక్స్‌ని కనిపెట్టిన మొట్టమొదటి  సైంటిస్టు. . ఫైలేరియా, కలరా, మలేరియా, క్యాన్సర్ వంటి ఆరు ప్రాణాంతక వ్యాధులకు వారు మందులను కనిపెట్టడం జరిగింది. అటువంటి మహావ్యక్తి పేరు ఎక్కడా లేకపోవడం బాధాకరం.  నవ్యాంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత వారి విగ్రహాన్ని మా భీమవరంలో పెట్టాలని, క్రొత్తగా ఏర్పడే రాజధానిలో ఏర్పాటు చేయాలని, ఏఐఐఏఎంకి వారి పేరును పెట్టాలని, వారి జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చే విధంగా తప్పకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

శ్రీ రావెల కిషోర్‌బాబు (ప్రత్తిపాడు) ః అధ్యక్షా గౌరవ శాసనసభ్యులు మా దృష్టికి తీసుకొచ్చిన అంశాలను నోట్ చేసుకోవడం జరిగింది. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీమతి గౌరు చరిత రెడ్డి (పాణ్యం)ః అధ్యక్షా, అందరూ చదవాలి – అందరూ ఎదగాలి అనే ముఖ్య ఉద్దేశంతో ప్రభుత్వం 6 నుండి 14 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న బాలబాలికలందరూ పాఠశాలలో ఉండాలనే ముఖ్య ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం సర్వశిక్షా అభియాన్ కార్యక్రమం పేరుతో 15 సంవత్సరాల క్రితమే కొన్ని నిర్దేశాలను ఏర్పాటు చేయడం జరిగింది. విద్యా హక్కు చట్టం అమల్లోకి వచ్చి 5 సంవత్సరాలు అవుతున్నప్పటికీ, ఇప్పటికీ అది అమల్లోకి రావడం లేదు. ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలల్లో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులైనా ఉండాలి. అట్లాగే ప్రాథమికోన్నత పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడినైనా ఏర్పాటు చేయాలి. కానీ ఇప్పటికీ ఉపాధ్యాయుల కొరత ఎక్కువగా ఉంది. అలాగే పరీక్షల నిర్వహణకు తగిన నిష్పత్తిలో టీచర్లు లేక మిగిలిన ఉపాధ్యాయులు చాలా ఇబ్బంది పడుతున్నారు. నాణ్యమైన విద్యను అందించాలంటే ఉపాధ్యాయులు అవసరం. అట్లాగే మా కర్నూలు జిల్లాలో మొత్తం 53 మండలాలు ఉంటే కేవలం 11 మంది మాత్రమే ఎంఇఓలు పని చేస్తున్నారు. కాబట్టి ఆ ఖాళీలను కూడా భర్తీ చేయాల్సిందిగా కోరుతున్నాము. అంతేకాకుండా ప్రభుత్వం క్రొత్తగా కొన్ని పాఠశాలలను కలిపి క్లస్టర్ స్కూల్‌ని ఏర్పాటు చేస్తుందని తెలిసింది. దీని వలన ప్రభుత్వ పాఠశాలలన్నీ మూతపడుతున్నాయి. మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రజలందరూ ఆందోళన చెందుతున్నారు. ఈ క్లస్టర్ విధానం వలన డ్రాప్‌అవుట్స్  శాతం పెరిగే అవకాశం ఉంది.  మేము

ఒక్కటే కోరుతున్నాము. ఈ క్లస్టర్ విధానం వలన నష్టాలే గానీ లాభాలు లేవు. కాబట్టి ఉన్న స్కూళ్లనే యధావిధిగా కొనసాగించి ఆ స్కూళ్లలో మౌలిక సదుపాయాలను కల్పించాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ చింతకాయల అయ్యన్న పాత్రుడు (నర్సీపట్నం): అధ్యక్షా గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. మా మిత్రులు గౌరవ విద్యాశాఖ మంత్రి గారు ప్రస్తుతం కౌన్సిల్‌లో ఉన్నారు వారి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లడం జరుగుతుంది.

శ్రీ జలీల్ ఖాన్ (విజయవాడ వెస్ట్) : అధ్యక్షా, ముందుగా తమరి ద్వారా ఈ ప్రభుత్వ మంత్రులకు ఒక సూచనను ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

(అంతరాయం)

స్పీకర్ గారి ద్వారా అడుగుతున్నాను. రాష్ట్రంలో ఉన్న అనేక నియోజక వర్గాల నుంచి శాసన సభ్యులు ఈ సభకు వచ్చి వారి కష్టాలను క్వశ్చన్ అవర్ రూపంలో, జీరో అవర్ రూపంలో ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే అవకాశం దొరుకుతుంది. అసలు మైక్ పర్మిషన్ ఇచ్చేదే మీరు తక్కువ. అటువంటి సమయంలో గౌరవ మంత్రులు హాజరు కాకుండా ఒక్క మంత్రే అన్నింటికీ సమాధానాలను ఇస్తుంటే మేము అడిగే ప్రశ్నలకు ఎవరు సమాధానం చెబుతారు? మీరు చెప్పేదెప్పుడు, సంబంధిత మంత్రి నోట్ చేసుకునేది ఎప్పుడు? సభ జరిగేటప్పుడు ప్రారంభం నుంచి నేను చూస్తున్నాను. ముఖ్యమంత్రి గారు ఉన్నప్పుడే మంత్రులందరూ కాచుకొని ఉంటున్నారు. ముఖ్యమంత్రి గారు లేనప్పుడు ఎవరూ కనిపించడం లేదు. మీరెట్లాగూ నియోజక వర్గాలో పర్యటించరు, మేము పర్యటించి మా నియోజకవర్గానికి సంబంధించిన కష్టాలను చెప్పుకొనేటప్పుడైనా కనీసం సభలో హాజరైతే మా కష్టాలను చెప్పుకోవడానికి అవకాశం ఉంటుంది.

...

స్పీకర్ సార్, ఈరోజున నేను బాధపడుతూ ఒక అంశాన్ని తమరి దృష్టికి తీసుకువస్తున్నాను. 1999వ సంవత్సరంలో కూడా నేను శాసనసభకు ఎన్నికై ఈ సభలో సభ్యుడిగా ఉండటం జరిగింది. ఆనాటి నుండి 2004వ సంవత్సరం వరకు కూడా విజయవాడ నగరం నందు జాతీయ రహదారులు (N.H. 9 and N.H.5) లను కలుపుతూ ఒక ఫ్లై ఓవర్ నిర్మాణం చేయమని కోరడం జరిగింది. ఆనాడు గౌరవ ప్రతిపక్షనాయకుడిగా సభలో డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు ఉండగా, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉండేవారు. ఆనాడు ఆ అంశానికి సంబంధించి నిండు సభలో డిబేట్ క్రింద నేను ప్రస్తావించడం జరిగింది. ఆ అంశంలో గౌరవ ముఖ్యమంత్రిగా బాధ్యతలు

వహిస్తున్నటువంటి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఫ్లై ఓవర్ నిర్మాణానికి ఒప్పుకోవడం జరిగింది. కానీ, దురదృష్టవశాత్తు ఆనాడు జిల్లా మంత్రిగా ఉన్నటువంటి శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు గారు ఆ అంశంలో కొంత ఇబ్బంది పెట్టడం జరిగింది. శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఆనాడు ఆ ఫ్లై ఓవర్ నిర్మాణానికి సంబంధించిన హామీ సభలో ఇచ్చి ఈనాటికి ఇరవై సంవత్సరాల కాలం అయింది. ఫ్లై ఓవర్ నిర్మాణం విషయంలో మళ్లీ అదే చంద్రబాబు నాయుడు గారు సభలో ప్రతిపక్షనాయకుడిగా ఉంటూ విజయవాడ నగరానికి వచ్చి రోడ్డు పైన ధర్నా నిర్వహించడం కూడా జరిగింది. ఆ సందర్భంగా ఎన్నికలకు ముందు తాను అధికారంలోకి రాగానే ఫ్లై ఓవర్ నిర్మాణం చేయడం జరుగుతుందని కూడా చంద్రబాబు నాయుడు గారు చెప్పడం జరిగింది. సకాలంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తవ్వకపోవడం వల్ల అటు స్కూల్‌కు వెళ్లే విద్యార్థులు గానీ, వైద్యం నిమిత్తం ఆరోగ్యం బాగోలేక ఆసుపత్రులకు వెళ్లే రోగులు గానీ, ఉద్యోగాలకు వెళ్లే ఉద్యోగస్తులు సమస్త ప్రజానీకం గంటల తరబడి రోడ్డుపైన వాహనాలు నిల్చిన కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఫ్లై ఓవర్ నిర్మాణం పూర్తిచేయాలనే సంకల్పం ప్రభుత్వానికుందా? ఉన్నట్లైతే ఎప్పటిలోగా ఫ్లై ఓవర్ నిర్మాణాన్ని ప్రభుత్వం పూర్తిచేస్తుంది? సంబంధిత మంత్రి గారు మాత్రం సభలో లేరు. అంశంపైన స్పందించవల్సిందిగా తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు (మైలవరం): అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన కనకదుర్గమ్మ వారధికి సంబంధించిన ఫ్లై ఓవర్ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం పంపించడం జరిగింది. తప్పకుండా, ఈ సంవత్సరంలోనే, 2015వ సంవత్సరంలో ఫ్లై ఓవర్ నిర్మాణానికి సంబంధించిన పనులు జరుగుతాయని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

శ్రీ జలీల్‌ఖాన్: ఫ్లై ఓవర్ నిర్మాణానికి గాను శంఖుస్థాపన ఎప్పుడు చేస్తారు సార్?

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు: త్వరలోనే ఫ్లై ఓవర్ నిర్మాణానికి గాను శంఖుస్థాపన చేయడం జరుగుతుంది.

శ్రీ కె.ఈరన్న (మడకశిర): అధ్యక్షా, దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి నేటికి సుమారుగా 70 సంవత్సరాలవుతోంది. కానీ, రాష్ట్ర వ్యాప్తంగా దళితులకు సంబంధించిన శ్మశానవాటికలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఉదాహరణకు నా నియోజకవర్గ పరిధిలోని "ఎల్లోడి" అనే గ్రామంలో ఒక నిరుపేద దళిత వృద్ధుడు మరణిస్తే, పూడ్చేందుకు స్థలం లేని కారణంగా ఇంటి వద్దే రెండు రోజులు శవాన్ని ఉంచుకున్న సంఘటన జరిగింది. ఏ గ్రామాలోనైతే గ్రామ కంఠం భూమి అందుబాటులో ఉంటే, అందులో నుంచి ఒక ఎకరం గానీ, రెండు ఎకరాల భూమి గానీ దళితులకు సంబంధించిన శ్మశాసవాటిక నిమిత్తం ఏర్పాటు చేసినట్లైతే ప్రయోజనం

చేకూరుతుంది. అలా కాని పక్షంలో స్వచ్ఛందంగా ప్రభుత్వమే కొంత భూమిని కేటాయించి దళితులకు శ్మశానవాటికను ఏర్పాటుచేసినట్లైతే ప్రయోజనం చేకూరుతుంది. దయచేసి ఈ అంశానికి ప్రాధాన్యతనివ్వవల్సిందిగా తమరిద్వారా నేను పభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ రావెల కిశోర్‌బాబు (ప్రత్తిపాడు): గౌరవ శాసనసభ్యులైన శ్రీ కె.ఈరన్న గారు మా దృష్టికి తీసుకువచ్చిన అంశాన్ని నోట్ చేసుకున్నాం. తప్పకుండా తగిన చర్యలు చేపట్టి సత్వరమే శ్మశానవాటికలు లేని గ్రామాల్లో దళితులకు శ్మశానవాటికల కోసం స్థలం కేటాయించే ఏర్పాటు చేయడం జరుగుతుంది.

శ్రీ బి.సి. జనార్ధన రెడ్డి (బనగానపల్లె): ధన్యవాదాలు అధ్యక్షా, నా నియోజకవర్గం కర్నూలు జిల్లా బనగానపల్లె నియోజకవర్గం. పేద రైతులకు సంబంధించిన అంశాన్ని నేను సభలో జీరో అవర్ క్రింద ప్రస్తావించదలిచాను. నియోజకవర్గంలోని హనుమంతగుండం గ్రామంలో ఉండే సహకార సంఘ సొసైటీలో రైతు ఋణమాఫీ జరిగిన సందర్భంగా ఒక పెద్ద కుంభకోణం జరిగింది. దాదాపు నాలుగైదు కోట్ల రూపాయల కుంభకోణం ఆ సహకార సంఘ సొసైటీలో జరిగింది. సదరు అంశాన్ని ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకుపోవడం జరిగింది. విషయాన్ని జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకుపోగా ఆ సొసైటీలో సి.ఇ.ఓ.గా విధులు నిర్వహిస్తున్నట్టి శ్రీ కృష్ణకుమార్ గారు ఆ అవినీతికుంభకోణానికి సూత్రదారి అనే సమాచారం జిల్లా కలెక్టర్ గారు నిర్వహించిన ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఆ సొసైటీలో పనిచేస్తున్న సి.ఇ.ఓ.తో పాటు సంఘ ప్రెసిడెంట్ కూడా రైతులను భయాందోళనకు గురిచేస్తున్నారు. ఫిర్యాదు చేసేందుకు వచ్చే రైతులపైన ఆయా సి.ఇ.ఓ. మరియు సంఘం ప్రెసిడెంట్ రైతుల పైన దౌర్జన్యం చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఆ విధంగా జరగడానికి గల ఏకైక కారణం ఏమిటంటే, సంఘం ప్రెసిడెంట్‌కు మరియు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ గారికి మధ్య గల బంధుత్వమే. నిజంగా ఆ సంఘ సొసైటీలో రైతులకు న్యాయం జరగాలంటే, డిపార్ట్‌మెంటల్ ఎంక్వైరీ కొరకు జిల్లా కలెక్టర్ గారిని మేం కోరడం జరిగింది. సంబంధిత మంత్రి గారి దృష్టికి కూడా ఆ అంశాన్ని తీసుకువెళ్లడం జరిగింది. పేద రైతులకు రుణమాఫీ విషయంలో సరైన న్యాయం జరగాలంటే, 1964, సహకార చట్టం నందలి సెక్షన్స్ ప్రకారం డిపార్ట్‌మెంటల్ ఎంక్వైరీని ఏర్పాటుచేయవల్సిందిగా సభాముఖంగా కోరుతున్నాను. సొసైటీలో జరిగిన అక్రమాల కారణంగా సొసైటీ నందు డిపాజిట్ చేసిన సామాన్య రైతులు ఆత్మహత్య చేసుకున్న పరిస్థితి కనబడింది. రైతులకు ఇప్పటికైనా న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి ఉంది. కాబట్టి, సంబంధిత అంశం నిమిత్తం జిల్లా కలెక్టర్ గారిని ఆదేశించి ఆ సహకార సంఘ సొసైటీలో జరిగిన అవినీతి కుంభకోణం విషయంలో విచారణ చేయించే నిమిత్తం డిపార్ట్‌మెంటల్ ఎంక్వైరీని ఏర్పాటుచేసి, బాధ్యులపైన కఠినచర్యలు తీసుకునే విధంగా ఆదేశించమని సభాముఖంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు(మైలవరం): అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా సంబంధిత అంశాన్ని గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎస్.వి.మోహన్ రెడ్డి (కర్నూలు): అధ్యక్షా, నేను సభలో జీరో అవర్ క్రింద ప్రస్తావించదలచిన అంశం చిన్న పిల్లల ప్రాణాలకు సంబంధించిన అంశం. చాలా ప్రాధాన్యతను సంతరించుకున్న అంశం. ముఖ్యంగా ఇరిగేషన్ మినిస్టర్ గారి దృష్టికి ఈ అంశాన్ని తీసుకుని వెళ్తున్నాను. కర్నూలు పట్టణంలో దాదాపుగా ఆరు కిలోమీటర్ల దూరం కె.సి.కెనాల్ కాలువ ప్రవహిస్తోంది. ఆ కాలువకు ఇరువైపుల ప్రొటక్షన్ వాల్ గానీ, ఫెన్సింగ్ గానీ లేకపోవడం వల్ల ఆ దారిన వెళ్లే మార్గంలో ప్రతి సంవత్సరం 15 నుంచి 20 మంది స్కూల్‌కు వెళ్లే విద్యార్థులు అసువులుబారుతున్నారు. ప్రమాద వశాత్తు కె.సి.కెనాల్ పడి చనిపోతున్న సంఘటనలు ఉన్నాయి. మొన్న 14వ తారీఖున కూడా కె.సి. కెనాల్ మీద స్కూల్‌కు వెళ్తున్న ఇద్దరు ఆరవ తరగతి చదువుకుంటున్న విద్యార్థులు కె.సి.కెనాల్‌లో పడి నీటి ప్రవాహానికి కొట్టుకొనిపోయి చనిపోయారు. ఈ విధంగా ప్రతి సంవత్సరం ప్రమాదాలు జరుగుతున్నాయి. పట్టణం నడిబొడ్డున కె.సి.కెనాల్ ప్రవహిస్తోంది. కాబట్టి, సత్వరమే కె.సి.కెనాల్ ప్రవహించే మార్గంలో ఇప్పటికైనా ప్రభుత్వం ఫెన్సింగ్ నిర్మాణం గానీ, బార్‌కెటింగ్ గానీ నిర్మించి చిన్న పిల్లలైన విద్యార్థుల ప్రాణాలను కాపాడవల్సిందిగా నేను తమరి ద్వారా ఇరిగేషన్ మినిస్టర్ గారిని కోరుతున్నాను. అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్న అంశం కాబట్టి ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాల్సి ఉంది. పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రులు పడే బాధలను చూస్తుంటే చాలా బాధగా ఉంది. నిన్నటి సంఘటనను నేను ప్రత్యక్షంగా చూడడం జరిగింది. అత్యంత ప్రాధాన్యతను ఈ అంశానికి ఇచ్చి, సత్వర చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వం ముందుకు రావల్సిన అవసరముందని తమరి ద్వారా గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. సభకు హామీ ఇవ్వాల్సిందిగా తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు(మైలవరం): అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సత్వర చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి (మాచర్ల): అధ్యక్షా, మాచర్ల నియోజకవర్గానికి సంబంధించిన అంశాన్ని నేను ప్రస్తావించదలిచాను. మా ప్రాంతంలో ఉన్న అతి ముఖ్యమైన స్కీమ్ అనుపు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్. పల్నాడులో మెట్ట ప్రాంతానికి సంబంధించి రైతాంగం అవసరాల కోసం అనుపు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రైతుల చిరకాల వాంఛ అనుపు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్.

అధ్యక్షా, మా ప్రాంత అవసరాలను గుర్తించి, స్వర్గీయ డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు 2004వ సంవత్సరంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత మా ప్రాంత అవసరాల కోసం 05.06.2006వ తేదీన వారు అనుపు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు శంఖుస్థాపన కూడా చేయడం జరిగింది. తరువాత, 2007వ సంవత్సరంలో ఆ స్కీమ్‌కు సంబంధించి రెండు విడతలుగా ప్రభుత్వం వంద కోట్ల రూపాయల నిధులను కూడా విడుదల చేయడం జరిగింది. మొదటి విడతగా రూ.34.00 కోట్లు కాగా, రెండవ విడత క్రింద రూ.58.00 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. తద్వారా మా ప్రాంతంలోని పదకొండు గ్రామాలకు పన్నెండు వేల పైచిలుకు ఎకరాలకు సాగునీరు, త్రాగునీరు అందే అవకాశం ఉంది. ఆ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు సంబంధించిన పనులు 2009వ సంవత్సరం వరకు చాలా వేగవంతంగా జరిగాయి. 90% పనులు కూడా పూర్తయినాయి. ఆ తరువాత 10% పనులు కొన్ని టెక్నికల్ గ్రౌండ్స్ క్రింద ఉండడం వల్ల పనులు నిలిచిపోయి పూర్తికానటువంటి పరిస్థితి నెలకొని ఉంది. ప్రస్తుతం ఆ స్కీమ్ క్రింద చేయవల్సిన పనులన్ని నిలిచిపోవడం జరిగింది. సదరు అంశాన్ని ఆ తరువాత కాలంలో సంబంధిత మంత్రుల దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికి చిన్న, చిన్న టెక్నికల్ సమస్యలను ప్రస్తావిస్తూ పనుల నిర్మాణంలో కాలయాపన చేస్తున్నారు. దయచేసి ఇప్పటికైనా ఆ పది శాతం అనుపు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ క్రింద పనులను త్వరితగతిన పూర్తిచేసి మా ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు(మైలవరం): అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. పరిశీలించి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి (కోవూరు): థ్యాంక్యూ సార్, నెల్లూరు జిల్లాలోని కోవూరు నియోజకవర్గ పరిధిలో ఉండే బళ్లారి - బాంబే హైవే పనులను ఇటీవల రూ.296.00 కోట్ల అంచనా వ్యయంతో శంఖుస్థాపన చేసి సదరు పనులకు గాను టెండర్లను పిలిచే కార్యక్రమం కూడా జరిగింది. హైవే వెళ్లే మార్గంలో బుచ్చిరెడ్డిపాలెం అనే గ్రామం ఉంది. ఆ గ్రామం మధ్యలో హైవే మార్గం వెళ్లే విధంగా పనులకు గాను టెండర్లను పిలవడం జరిగింది. బుచ్చిరెడ్డిపాలెం గ్రామమంటే చాలా చరిత్రగల్గిన గ్రామం.

...

నా నియోజకవర్గంలో బుచ్చిరెడ్డిపాలెం చాలా చరిత్ర కలిగిన గ్రామం. అక్కడ వందలాది పేద కుటుంబాలు జీవిస్తున్నాయి. స్థానికులు ఆందోళన చేపట్టి ఉన్నారు. బళ్లారి-ముంబై జాతీయ రహదారి మార్గమధ్యంలో ఉన్న బుచ్చిరెడ్డిపాలెంలో బళ్లారి-ముంబై జాతీయ రహదారి నిర్మాణంపై అక్కడి ప్రజలతో ఇబ్బందులను ఎదుర్కొనక మునుపే చర్యలు చేపట్టండి. బైపాస్ రోడ్ నిర్మాణం చేపట్టడం ద్వారా నేషనల్ హైవేని నిర్మించాలని తమ ద్వారా గౌరవ రహదారి మరియు భవనాల శాఖమంత్రిగారికి మనవి చేసుకుంటున్నాను.

శ్రీ ఆర్.కిషోర్‌బాబు(ప్రత్తిపాడు) ః అధ్యక్షా, సంబంధిత మంత్రిగారికి విషయాన్ని తెలియజేసి తగు చర్యలు తీసుకుంటాం.

శ్రీమతి ఎం.గీత (విజయనగరం)ః అధ్యక్షా, మా విజయనగరం నియోజకవర్గంలో గృహాల నిర్మాణానికి పట్టాలు జారీ చేసి ఉన్నాయి. అందులో చాలావరకు బినామీ పేర్లున్నాయి. సుమారు 3000 పట్టాలు కలిగిన వారిలో ఎవరు ఎక్కడున్నారో తెలియదు. ఎవరికీ తెలియని పేర్లతో పట్టాలు పొంది ఉన్నారు. కొంతమందికి పట్టాలు ఇచ్చే సమయంలో ఇంట్లోనే కూర్చోపెట్టుకొని ఫోర్జరీ సంతకాలు చేసి పట్టాలు జారీ చేశారన్న అభియోగాలున్నాయి. పట్టాదారునికి కేటాయించిన స్థలం కూడా తెలియపరచకుండానే ఎన్నికలు సమీపిస్తున్నాయి కాబట్టి ఏదో ఒక విధంగా మభ్యపెట్టి ఓట్లు పొందేందుకు ఆనాడు చేసిన కార్యక్రమం కాబట్టి తమద్వారా మంత్రిగారిని కోరేదేమనగా అటువంటి వాటిపై విచారించి బినామీ పట్టాలను రద్దు చేయాల్సిందిగా కోరుతున్నాను. నిజమైన అర్హతలున్న వ్యక్తులకు పట్టాలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. గృహ నిర్మాణ శాఖా మంత్రి గారు మాట్లాడుతున్న సందర్భంలో 30వేల ఇళ్ల నిర్మాణానికి సంబంధించి జియోట్యాగింగ్ ద్వారా ఇప్పటివరకు మూడొంతుల ఇళ్లలో అవకతవకలు జరిగాయంటున్నారు. మిగిలిన 43లక్షల ఇళ్లలో చాలా అవకతవకలు ఉండి ఉంటాయి. మా దగ్గర వైఎస్ఆర్ నగర్‌లో గత పాలకుల దగ్గర వందల కొద్ది బినామీ పేర్లతో పట్టాలున్నాయి. వాటికి సంబంధించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా తమద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి కె.మృణాళిని (చీపురుపల్లి) ః గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను. తప్పకుండా చర్యలు తీసుకుంటాను.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం నార్త్)ః అధ్యక్షా నేను చెప్పబోయే విషయాన్ని హోం మంత్రివర్యులను ఒకసారి గమనించాల్సిందిగా తమ ద్వారా కోరుతున్నాను. దొంగతనాలు చేసి, అత్యాచారాలు చేసి, మర్డర్స్ చేసిన వారిని పోలీసువారు పట్టుకొన్న తరువాత వారికి ముసుగులు వేసి టీవీల్లో చూపిస్తున్నారు. వారికి ముసుగులు ఎందుకు వేస్తారో నాకు అర్థం కావడం లేదు. పట్టుబడిన దొంగల్ని ప్రజలందరికీ చూపించాల్సిన బాధ్యత పోలీసులపై ఉంది. వారికి ఏ శిక్ష పడిందో కూడా ప్రజలకు చెప్పవల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. దయచేసి ఆంధ్ర రాష్ట్రంలో రేప్ చేసి, మర్డర్ చేసి, దొంగతనం చేసినవారు పట్టుబడిన తరువాత పోలీసులు వారిపట్ల చాలా ప్రేమతో ముఖానికి ముసుగు వేస్తూ ప్రజలందరికీ వారి ముఖం కనపడకుండా చేస్తున్నారు. ముసుగులు వేయకుండా వారి ముఖం ప్రజానీకానికంతటికీ కనిపించే విధంగా చేసినట్లైతే, అప్పుడు ఇటువంటి చట్ట వ్యతిరేక పనులు చేసేవారి సంఖ్య తగ్గుతుందని మీ ద్వారా హోం మంత్రి గారిని కోరుకుంటున్నాను.

శ్రీ ఎస్.చినరాజప్ప (పెద్దాపురం): అధ్యక్షా, గౌరవ సభ్యులు రాజు గారు చెప్పిన విషయాన్ని తప్పనిసరిగా పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీవై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, గౌరవ హోం మంత్రిగారిని తమద్వారా అడుగదలచుకున్నాను. ఈ రోజు ఉదయం మన రాష్ట్రంలో పనిచేస్తున్న వీఆర్‌వోలు, గ్రామసేవకులు వారికి సంబంధించిన జీతాలు ఇంతకు మునుపు జీవో 10 ప్రకారం నేరుగా కలెక్టరు, ఎంఆర్‌వోలనుండి చెల్లించడం జరుగుతోన్న పరిస్థితి నుండి ఈ రోజు జనరల్ బడ్జెట్‌లో కాంట్రాక్ట్‌కు సంబంధించి ముడిపెట్టడంతో వారికి గత మూడు నెలలుగా జీతాలు అందడం లేదు. అలాంటి పరిస్థితుల్లో వారు ప్రతి ఒక్కరినీ బ్రతిమాలుకుంటున్నప్పటికీ పనులు జరగడం లేదు. ఆ దశలో వారు హైదరాబాదుకు చేరి అసెంబ్లీ ముట్టడి చేయాలన్న ఆలోచనతో ఎంఎల్ఏలతో, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావాలన్న ఆలోచనతో ఉండగా ఈ రోజు ఉదయాన్నే తాశీల్దారు కార్యాలయాలకు పిలిపించి రాష్ట్రవ్యాప్తంగా మూడు వేలమంది గ్రామ సేవకులను అరెస్ట్ చేశారు. ఈ అరెస్ట్ నిజంగా భావ్యమేనా అని హోం మంత్రిగారిని అడుగుతున్నాను. అదే కాకుండా రేపు అంగన్‌వాడీ వర్కర్స్ వారి డిమాండ్స్ కోసం జీతాలు పెంచండి, బ్రతకలేకపోతున్నామంటూ వారు వస్తుంటే వారిని కూడా అరెస్ట్ చేసే కార్యక్రమాలు జరుగుతున్నాయి. దీనికి సంబంధించి ఈరోజు రాఘవులు గారి భార్య, గఫూర్ గారి భార్య ఇద్దరూ కలిసి నిరాహారదీక్షకు కూర్చునే కార్యక్రమం జరుగుతుందంటే...

శ్రీ ఎస్.చినరాజప్ప (పెద్దాపురం): అధ్యక్షా చలో అసెంబ్లీ కార్యక్రమాలు ఇప్పుడు మాత్రమే కాదు. ఎప్పటి నుండో జరుగుతున్నాయి. అసెంబ్లీ వద్దకు రాకూడదు అనే ఆంక్షలు గతంలో కూడా ఉన్నాయి. ఆ ఆంక్షలు మేం కూడా పాటిస్తున్నాం వేరే ఏమీ లేదు.

**MR. SPEAKER: Now the House is adjourned for 10 minutes for tea break.**

**(The House then adjourned at 10.56 am.)**

...

**(స్వల్ప విరామం తర్వాత సభ తిరిగి ఉదయం 11.26 నిమిషాలకు ప్రారంభమయింది, గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు.)**

* * *

**MR. SPEAKER: Now the discussion on Notice 344, ధూళిపాళ్ల నరేంద్రగారూ.**

(ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి పాయింట్ ఆఫ్ ఆర్డరు చెప్పేందుకు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్‌: జగన్మోహన్ రెడ్డిగారు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల) : అధ్యక్షా, మీరు నిబంధన 344 కింద యిచ్చిన నోటీసు ప్రకారం పోలవరం, పట్టిసీమ ప్రాజెక్టులకు సంబంధించి రాష్ట్రంలో నదుల అనుసంధానం అన్న సబ్జెక్ట్ మీద ఇవ్వాళ చర్చకు అనుమతిస్తున్నారు. నిబంధన 344 ప్రకారం నోటీసును (అధికార పక్షం వాళ్లు) తెలుగుదేశం పార్టీ వాళ్లు ఇచ్చేదానికన్నా ముందు మేము ఇచ్చాము. ఎందుకు ఈ మాట చెప్పాల్సి వస్తుందంటే నిబంధన 344 ప్రకారం జరిగే ఈ చర్చ పట్టిసీమకు సంబంధించి చాలా చాలా ముఖ్యమైనది. డెల్టా ప్రాంతంలోని పదిన్నర లక్షల ఎకరాల ఆయుకట్టుకు సంబంధించే కాకుండా మరో 5 లక్షల ఎకరాలు లిఫ్ట్‌కు సంబంధించినవి కూడా ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్‌: సబ్జెక్ట్‌లోకి పోవద్దు.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

మీరు దయచేసి వినండి. ఒక్క నిమిషం, Please listen, let me clarify. పాయింట్ ఆఫ్ ఆర్డర్ గురించి చెబుతున్నాను. 344 నోటీసు River Linkage పైన ఇచ్చారు. మొదట తెలుగుదేశం పార్టీ తరపున సభ్యులు శ్రీ జి.వి.ఎస్.ఆర్. ఆంజనేయులు పేరుతో వచ్చింది. తర్వాత మీరు ఇచ్చారు. We have received that first. అది మాకు ముందే వచ్చింది. కానీ సబ్జెక్ట్ చర్చకు పెట్టిన తర్వాత మీరూ మాట్లాడండి, వాళ్లూ మాట్లాడతారు. మంత్రిగారు సమాధానం చెబుతారు. క్లారిఫికేషన్ ఇస్తారని తీసుకున్నాం. రికార్డ్స్ ఉన్నాయి. అధికారపక్ష సభ్యులకంటే ముందు మీరు 344 నోటీసు ఇచ్చారు, మిమ్మల్ని కాకుండా అధికార పక్ష సభ్యులను మాట్లాడమంటున్నామనే కదా మీ పాయింట్ ఆఫ్ ఆర్డరు. అదే కదా? పాయింట్ ఆఫ్ ఆర్డర్ అనేది వివరంగా చర్చిస్తామని, సబ్జెక్ట్‌లోకి వెళ్లి మాట్లాడతామంటే అది కరెక్ట్ కాదు. What is the point of order? మీరు చెప్పేదేమంటే అధికార పక్ష సభ్యులకంటే ముందే మీరు 344 నోటీసు ఇచ్చారని చెబుతున్నారు. (శ్రీమతి ఆర్.కె. రోజాచే అభ్యంతరం) దయచేసి మీరు కూర్చోండమ్మా. మీకు సబ్జెక్ట్ తెలియదు కదా. ఎందుకు మాట్లాడతారు? జగన్మోహన్ రెడ్డిగారూ చెప్పండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల): అధ్యక్షా, మేము చెప్పేదంతా ఒకటే. ఈ సబ్జెక్ట్ చాలా చాలా ముఖ్యమైనది.

మిస్టర్ స్పీకర్‌: అవును చాలా ముఖ్యమైనదే. ఒప్పుకుంటున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల)ః ఇటువంటి సబ్జెక్ట్‌లో చర్చకు మీరు పర్మిషన్ ఇచ్చినప్పుడు మా పార్టీ తరపునుంచి కనీసం ముగ్గురు మాట్లాడతారు. తర్వాత చివర్లో నేను కూడా ఇంటర్‌ఫియర్ అవుతాను. మా తరపు నుంచే కాకుండా వాళ్లు కూడా మాట్లాడతారు.

మిస్టర్ స్పీకర్ః దయచేసి కూర్చోండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల)ః Let me just complete. What I am trying to say is కనీసం ఈ సబ్జెక్ట్‌కి సంబంధించి మా పార్టీకి రెండు గంటలు లేదా రెండున్నర గంటలైనా సమయం కేటాయించే పరిస్థితి ఉండాలి. ఇది ఎంత ముఖ్యమైన సబ్జెక్ట్ అంటే (మైకు కట్ చేయబడింది.)

...

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్ రెడ్డి గారూ, దయచేసి వినండి. మీరు 344 నియమంలో వచ్చిన రివర్ లింకేజ్ సబ్జెక్ట్ ఇంపార్టెంట్ అంటున్నారు. ఏ సబ్జెక్ట్ అయినా ఇంపార్టెంట్ కాకపోతే అజెండాలోకి రాదు. 344 కింద యిచ్చిన Linkage of rivers is an important issue. We also agree. కానీ, 344 నియమం క్రింద గతంలో ఎంత టైమ్ తీసుకున్నారు? ఎంత మంది మాట్లాడారు?

(శ్రీ జ్యోతుల నెహ్రూ గారు తమ స్థానంలోనే ఉండి గౌరవ సభాపతితో మాట్లాడే ప్రయత్నం చేశారు)

ఉండండి నెహ్రూ గారూ, మీరు మాట్లాడేది నాకు తెలుసు కదా. 344 సబ్జెక్ట్‌ను ఎంతవరకు మాట్లాడాలో, అంతవరకు మాట్లాడాలి తప్పితే, ఈ సబ్జెక్ట్ ఇంపార్టెంట్ అంటారు. సబ్జెక్ట్ ఇంపార్టెంట్ కానిదే అజెండాలోకి వస్తుంది? అన్నీ ఇంపార్టెంట్ సబ్జెక్ట్‌లే వస్తాయి. రాష్ట్రానికీ, ప్రజలకూ సంబంధించినవే వస్తాయి. అందుకనే, 344 కింద సబ్జెక్ట్ డిస్కషన్‌కు ఎంతవరకు స్కోప్ ఉంటుందో, అంతవరకే మాట్లాడతారు. అంతే తప్పితే, ఇది ముఖ్యమైన విషయం, దీనిమీద ఎక్కువ మాట్లాడతాను, ఇంకో దానిమీద తక్కువ మాట్లాడతాను అంటే కుదరదు. Kindly follow the rules and let us proceed with the discussion. నెహ్రూ గారూ మీరు చెప్పండి, దాని ప్రకారం ఇవ్వడం జరుగుతుంది. ఎస్. జగన్మోహన్ రెడ్డి గారూ.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల)ః అధ్యక్షా, ఖచ్చితంగా రెండున్నర గంటల సమయమైనా మా పార్టీకి కేటాయింపులు మీరు చేయలేక పోతే...

(మైకు కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ః నో.

(అధికార, ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

(తమ స్థానంలో లేచి నిలబడ్డ శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులు శ్రీ యనమల రామ కృష్ణుడు తమకు మాట్లాడే అవకాశం ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరసాగారు)

ఎస్. రామకృష్ణుడు గారూ.

(అధికార, ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

మినిస్టర్ ఫర్ లెజిస్లేటివ్ అఫైర్స్...

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా,...

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః (మైకు లేకుండా) (తమ స్థానంలోనే నిలబడి) (మైకు కావాలని కోరుతూ) అధ్యక్షా, నన్ను పూర్తిగా మాట్లాడనివ్వలేదు. వినే ఓపిక కూడా లేకపోతే ఎలా?

మిస్టర్ స్పీకర్ః మీకు రెండున్నర గంటల సమయమిస్తే మాట్లాడతామన్నారు...

(అధికార, ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

ఎస్. మినిస్టర్ ఫర్ లెజిస్లేటివ్ అఫైర్స్.

శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక మరియు శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి) ః అధ్యక్షా, రూల్ 344 అంటేనే ఎమర్జెన్సీ అని అర్థం. ఏదైనా అర్జెన్సీ ఉన్నప్పుడు రూల్-344 కింద నోటీసు ఇస్తారు. నోటీసు ఇచ్చారు. నోటీసు ఇచ్చిన తరువాత స్పీకర్ గారు టైమ్ ప్రకారం తీసుకున్నారు. క్వశ్చన్ అవర్ అయిన తరువాత రూల్-344 కింద చర్చకు వస్తుంది. 344 కింద చర్చలో మా తరపున ఎవరైతే నోటీసు ఇచ్చారో, వాళ్ళు మాట్లాడుతారు. ఆ తరువాత అవతలివాళ్ళకి ఛాన్స్ వస్తుంది. ఈ 344లో ఇంటర్‌ఫియర్ అయ్యే సిస్టం ఎక్కడా లేదు. మాట్లాడుకోవాలనుకుంటే, మీ (ప్రతిపక్ష నాయకుడిని ఉద్దేశించి) సభ్యుల తరపున మీరే మాట్లాడండి. అంతేకానీ, నేను ఇంటర్‌ఫియర్ అవుతాను, నాకు టైమ్ ఇవ్వండి అని యాక్షన్ చేస్తే, ఇచ్చేటువంటి పరిస్థితి ఉండదు. (అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు) అసలు ఎందుకు పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేశారో నాకైతే అర్థం కాలేదు. ఎక్కడా డీవియేషన్ లేదు. క్వశ్చన్ అవర్ కాగానే, 344 పోస్ట్ చేశారు, 344 తీసుకున్నారు. 344 తీసుకోవడం, మీరు ఇంతకు ముందు

వాయిదా తీర్మానం కూడా ఇచ్చి ఉంటారు. అప్పుడు వాయిదా తీర్మానం ఇచ్చారు. అప్పుడు మీరు టేక్అప్ చేయడానికి ఇష్టపడలేదు. ఇప్పుడు 344 తీసుకుంటామంటే, 344 తీసుకోవడానికి వీల్లేదంటారు. నాకు ఇంటర్‌ఫియర్ కావాడానికి టైమ్ కావాలంటారు. ఈ 344 నియమం కింద మహా మాట్లాడితే అరగంట లేదా గంట మాట్లాడతారు. కానీ ఈయన రెండున్నర గంటల టైమ్ పడతుందంటే, రెండున్నర గంటలు, మూడు గంటల టైమ్ దీనిలో ఇవ్వరు. కావాలంటే మీరు బడ్జెట్‌పై చర్చలో మాట్లాడతారు, అప్పుడు మాట్లాడుకోండి, అంతేతప్ప, సిస్టంకు వ్యతిరేకంగా, సాంప్రదాయాలకు వ్యతిరేకంగా మీరు పాయింట్ ఆఫ్ ఆర్డర్, నాకు రెండున్నర గంటల సమయమివ్వండి, ఇది తీసుకోవడానికి వీల్లేదు, ఇది తీసుకోవాలంటే మాకు ఇంత టైమ్ కావాలంటూ చెప్పడం కరెక్టు కాదు. అధ్యక్షా, as per the rules, as per the system మీరు కొనసాగించవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్ రెడ్డి గారూ.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల)ః అధ్యక్షా, మేము బి.ఏ.సి. సమావేశంలోనే దీనికి సంబంధించి సుదీర్ఘంగా చర్చ జరగాలి అని చెప్పాము. We did not stop there. దాని తరువాత మీకు ప్రతి సందర్భంలోనూ, ఈ టాపిక్ ఇంపార్టెన్స్ తెలియజేస్తూ మీకు నోటీసులు కూడా ఇస్తూ వచ్చాం. ఇప్పుడు కూడా మేము చెప్పేది ఒక్కటే. ఈ టాపిక్ ఎంత ఇంపార్టెంట్ టాపిక్ అంటే, మీ తరపునుండి ముగ్గురో, నలుగురో మాట్లాడతారు. ప్రతిపక్షం నుండి కేవలం ఒకరికి అవకాశమిస్తాం. అంతటితో ఈ టాపిక్ మూసేయండి, మొత్తం చర్చంతా కూడా అర్థ గంట, గంట కన్నా సాగకూడదు, ఈ రకమైన ధోరణి కరెక్టు కాదు. ఎంత దారుణమైన పరిస్థితంటే, దాదాపుగా 15 లక్షల ఎకరాలు (అధికారపక్ష సభ్యులచే అంతరాయం) డెల్టా ప్రాంతం దెబ్బతింటుంది. ఇదొక్కటే కాకుండా (మైకు కట్ చేయబడింది)

MR.SPEAKER: Please listen to me. జగన్మోహన్ రెడ్డి గారూ, ప్లీజ్.

(శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు గారు మైకు అడిగారు)

...

శ్రీ యనమల రామకృష్ణుడు(ఆర్థిక మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి)ః అధ్య క్షా, చాలా ఇంపార్టెంట్ ఇష్యూ అనుకున్నప్పుడు, నేచురల్‌గానే ప్రతిపక్షం పట్టుపడుతుంది. కానీ, ఇక్కడ క్వైట్ ఆపోజిట్. మేము ప్రభుత్వం తరపునుండి దీనిపై చర్చ జరగాలంటుంటే, మేము పారిపోతామన్న (ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం) రీతిలో వాళ్ళు చెప్పడం కరెక్టుకాదు. (ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం కొనసాగింపు) మీరు డిస్కస్ చేయాలనుకుంటున్నప్పుడు, మీరు డిస్కస్ చేయండి. ఈరోజు డిస్కషన్‌కు వచ్చినప్పుడు మీరు డిస్కస్ చేయకుండానే కండిషన్స్... (ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం కొనసాగింపు) మూడు గంటలు మాట్లాడతాను, ఐదు

గంటలు మాట్లాడతాను అంటే ఎలా? సబ్జెక్ట్ ఉంటే ఐదు నిముషాలలోనే చెప్పొచ్చు. సబ్జెక్ట్ లేకుండా నాలుగు గంటలు మాట్లాడినా ఉపయోగంలేదు. (ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం కొన సాగింపు) ప్రభుత్వం తరపున ఇది తీసుకురావాలనుకున్నాం. ప్రజలకు మేము క్లారిఫై చేయాల నుకున్నాం. మీరు కన్ఫ్యూజ్ చేద్దామనుకుంటున్నారు. ఇది డిస్కషన్‌కు రాకుండా చేద్దామను కుంటున్నారు. (ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం కొనసాగింపు) మీరు డిస్కషన్‌కు రాకుండా చేసి, బయట ప్రజలను కన్ఫ్యూజ్ చేద్దామనుకునేటటువంటి రీతిలో మాట్లాడడం కరెక్టు కాదు. మీకు ప్రజలే సరైనటువంటి గుణపాఠం చెబుతారు. (ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం కొనసా గింపు) మేము ప్రభుత్వం తరపున దీన్ని తీసుకోవాల్సిన అవసరముంది. మీరు చర్చకు తీసుకు రండి అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్ రెడ్డి గారూ దయచేసి వినండి. నియమం 344 కింద నదుల అనుసంధానం గురించి మాట్లాడదామని నోటీసును ట్రెజరీ బెంచెస్ ఇచ్చారు. మీరూ ఇచ్చారు. క్లబ్ చేశాం. One hour is the outer limit for any matter posted under Rule 344. ఎప్పుడైనా 344 మీద అర్ధగంట నుండి ఒక గంట సమయం దానిపై ఇంతవరకు డిస్కషన్ జరగ లేదు. (ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం కొనసాగింపు) శ్రీ జ్యోతుల నెహ్రూ గారు మా పార్టీ తర పున నేను మాట్లాడతాను అని నన్నడిగితే, ఇంత సమయం కంటే మీకు టైమ్ రాదు అని చెప్పాను. ఒక గంటలో ఇప్పటికి కూడా నేను లిబరల్‌గా నేనిస్తున్నది, 20 నిమిషాలు రూలింగ్ పార్టీ మాట్లాడుతారు, 20 నిమిషాలు ప్రతిపక్ష పార్టీ మాట్లాడతారు, మరో 20 నిమిషాలు మంత్రి గారు సమాధానం చెప్తారు. ఒకటి, రెండు క్లారిఫికేషన్స్ చెప్తారు. This is the way. దీనికి మించి జరగడానికి లేదు. I am helpless. You have to follow the rules. దాని ప్రకారం చేయండి. (ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం కొనసాగింపు) దీనికి మించి ఏం చర్చ చేస్తారు.

(ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం కొనసాగింపు)

(శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి తమకు మాట్లాడేందుకు అవకాశమివ్వాల్సిందిగా కోరసాగారు)

మీకు ఫస్ట్ సిగ్నిటరీతోపాటు, సెకండ్ సిగ్నిటరీకి కూడా సమానమైన టైమ్ ఇస్తున్నాం. మీకు ఇంతకంటే ఏమి కావాలి?

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి(పులివెందుల)ః అధ్యక్షా, ఎంత దారుణమంటే, మీరిచ్చిన 344 నోటీసునే యాక్సెప్ట్ చేస్తారు, మీ వాళ్ళతోనే మాట్లాడిస్తారు, మా తరపునుండి కేవలం ఒకరు మాట్లాడతారంట, టాపిక్ ఎండ్ అంట. ఎందుకు అధ్యక్షా? అసలు అసెంబ్లీ జరపడ మెందుకు? మీరు చేయాలనుకున్నది మీరు చేసేయ్యండి. అసలు వినే ఓపిక లేదు. జరుగు తున్న అన్యాయం తెలుసుకోవాలన్న ఆలోచన లేదు. ప్రజలెవ్వరికీ అన్యాయాలు తెలియకూడదని

మూసేస్తూ ఉన్నారు. వినండి, ప్రతిపక్షం ఏమి చెప్తోంది అన్నది కూడా వింటే మీకూ తెలుస్తుంద సలు. దానివల్ల జరిగే అన్యాయమేంటీ? దానివల్ల జరిగే నష్టమేమిటి? అని అందరికీ తెలు స్తుంది. దానివల్ల రాష్ట్రానికి మంచి జరుగుతుంది.కాస్తో, కూస్తో మీరు పలికితే. వినే ఓపిక ఉండాలి. ప్రతిపక్షానికి మీరు ఎక్కువ వాయిస్ ఇస్తేనే మీకు వినబడే అవకాశముంటుంది. ఇటు వంటి ఇంపార్టెంట్ టాపిక్స్ కూడా... అధ్యక్షా, మేము మళ్ళీ మళ్ళీ చెబుతూ ఉన్నాం. We have just not stopped by giving notice under Rule 344. బి.ఏ.సి. సమావేశంలో దీని గురించి సుదీర్ఘమైన చర్చ జరగాలని చెప్పాం. పలు సందర్భాల్లో మీకు అనేక రకమైన నోటీసులు ఇచ్చాం. చివరకు 344 కింద నోటీసు కూడా ఇచ్చాం. That does not mean that we are confining ourselves to half-an-hour discussion. We want detailed discussion on the subject. ఖచ్చితంగా మీరు దీనిగురించి టైమ్ కేటాయింపులు చేయండి. ఒకవేళ ఇప్పుడే మీరు టైమ్ కేటాయింపులు చేస్తే దానికైనా మేము రెడీగా ఉన్నాం. మా తరపునుండి మాత్రం మీరు ఖచ్చితంగా రెండున్నర గంట సేపు ఇస్తామని ఖచ్చితంగా చెప్పండి. దాని తరువాత let us start the discussion.

మిస్టర్ స్పీకర్: నేను చెప్తాను మీకు. 344లో ఈ సబ్జెక్ట్‌కు వాళ్ళకు ఎంత టైమ్ ఇస్తు న్నానో మీకు అంత టైమ్ ఇస్తున్నాను. మీలో ఎవరు మాట్లాడతారో అది మీరు మాట్లాడు కోండి. అది మీ ఇష్టం. రెండవది ఇంకా ఎలాబొరేట్ డిస్కషన్ కావాలంటే బడ్జెట్ డిస్కషన్ ఉంది. ఆ టైమ్ అంతా మీరు మాట్లాడుకోండి. ఇంకా కావాలంటే డిమాండ్స్‌మీద మాట్లాడుకోండి. అంతేగానీ 344 స్కోప్‌ను మించి మీరు మాట్లాడడానికి వీలు కాదు. మీరు అర్థం చేసుకోవాలి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల): అధ్యక్షా, ఇంత ఇంపార్టెంట్ డిస్కషన్‌కు కేవలం అర్థగంట మాత్రమే టైమ్ కేటాయిస్తామంటే మాత్రం, ఎట్టి పరిస్థితిలోనూ ఒప్పుకునే అవ కాశం ఉండదు. We will stall the House. చాలా గట్టిగా చెప్తూ ఉన్నాం. ప్రజలందరూ చూస్తూ ఉన్నారు, మీరు చేస్తున్న అన్యాయాన్ని. ఇంత ఇంపార్టెంట్ డిస్కషన్‌కు కేవలం అర్థగంట టైమ్ కేటాయింపులు చేసేసి, కార్పెట్ కింద పెట్టేసి, మీ ఇష్టమొచ్చిన కాంట్రాక్టరుకు 22శాతం ఎక్సెస్‌కు ఇచ్చేసి పనులు చేయించుకునే కార్యక్రమం చేసి ప్రజల జీవితాలతో...

(మైకు కట్ చేయబడింది)

(అధికార, ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

(శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులు శ్రీ యనమల రామకృష్ణుడు గారికి వారి కోరిక మేరకు మైకు ఇవ్వబడింది.)

శ్రీ యనమల రామకృష్ణుడు(ఆర్థిక మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి): అధ్యక్షా, సభలో చర్చ చేయండి, మేము సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నామని గౌరవ ప్రతిపక్ష నాయకుడికి చెబుతుంటే, ఎట్టి పరిస్థితులలో చర్చ సభలో రావడానికి వీలులేదన్న పరిస్థితులను ప్రతిపక్ష సభ్యులు కల్పిస్తున్నారు. దానికి కారణమేమని అడుగుతున్నాను. ఎందుకు చర్చకు రావద్దంటున్నారు, ఎందుకు చర్చ చేయరాదంటున్నారు. మీరు (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) చెప్పదలచుకుంటే సభాపతి కేటాయించిన సమయం 20 నిమిషాలలో మట్లాడండి. కేటాయించిన సమయంలో చెప్పలేరు. ఎక్కువ సమయం కావాలని అడుగుతున్నారు. ప్రభుత్వం తరపున ఈ చర్చను ఎట్టి పరిస్థితులలో చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల) : అధ్యక్షా, చర్చ ఎవరు వద్దంటున్నారు? అధికారపక్షం వారు చర్చ వద్దంటున్నారు. చర్చ ఇప్పుడు మొదలు పెడితే రెండున్నర గంటలు మేం మాట్లాడుతాం. మా పార్టీ తరపున నలుగురు మాట్లాడుతారు. నేను మధ్యలో మాట్లాడుతాను. చర్చలను మీరు (అధికారపక్ష సభ్యులనుద్దేశించి) తప్పుదోవ పట్టిస్తున్నారు.

(మైక్ కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ : జగన్మోహన్ రెడ్డి గారు, మీరు సభకు కొత్తకావచ్చు. మీ పక్షాన చాలా మంది అనుభవంగల వారు, సీనియర్ నాయకులు, పెద్దలు ఉన్నారు. సబ్జెక్ట్ పరిధిలో మీరిచ్చిన నోటీసు ప్రకారం చర్చ జరుగుతుంది తప్ప మీకు కావలసినంత, తగినంత సమయం కేటాయించమనడం సమంజసం కాదు. గౌరవసభ్యులు జ్యోతుల నెహ్రూ గారు తానొక్కడినే మాట్లాడుతానని చెప్పారు.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు జ్యోతుల నెహ్రూ గారు తన సీటులోనుంచి లేచి తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని సభాపతిని కోరసాగారు, తానొక్కడినే మాట్లాడుతానని చెప్పలేదని అన్నారు)

దయచేసి వినండి, దయచేసి కూర్చోండి.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి సభకు అంతరాయం)

మీ పార్టీ తరపున మీరెవరైనా మాట్లాడండి. It is immaterial. చర్చపై మాట్లాడడానికి సిగ్నేటరీస్ కావలసిన అవసరం లేదు, ఎవరైనా మాట్లాడవచ్చని, సిగ్నేటరీస్ కాని వారు కూడా మాట్లాడవచ్చని నేను చెప్పాను. So, we are very liberal. నా ఇష్టమొచ్చినంత సేపు నేను మాట్లాడుతాననడం సంప్రదాయ విరుద్ధం, చట్ట విరుద్ధం.

(అంతరాయం కొనసాగింపు)

రూల్ 344కు ఎంత ఆస్కారం ఉందో అంతవరకే చర్చ జరుగుతుంది, సభ్యులకు మాట్లాడడానికి అవకాశం వస్తుంది తప్ప ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం జరగదు, నా ఇష్ట ప్రకారం కూడా జరగదు. చట్టం, సంప్రదాయాల ప్రకారం జరుగుతుంది.

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులు శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని సభాపతిని కోరసాగారు)

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ (పొన్నూరు): అధ్యక్షా, ఇది అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశం.

(మైక్ కట్ చేయబడింది)

(ఈ సందర్భంలో కొంతమంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు ప్రతిపక్ష నాయకుడు మాట్లాడానికి అవకాశం కల్పించాలని పోడియం వద్దకు వచ్చి సభాపతిని కోరసాగారు)

MR.SPEAKER: Please go back to your seats, everybody has to follow the rules. మీరందరూ (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) లేచి మాట్లాడుతున్నారు. అది సరైన పద్ధతి కాదు. You have to follow the conventions. మీరు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతామంటే కుదరదు.

(ఈ సందర్భంలో పోడియం వద్దనున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు 'చర్చకు అధికారపక్షం వారు భయపడుతున్నారు' అని అన్నారు)

అలా మాట్లాడడం సరైంది కాదని మీకందరకు తెలుసు. దయచేసి కూర్చోండి.

(ఈ సందర్భంలో పోడియం వద్దనున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు 'పట్టిసీమపై చర్చ జరగాలి', 'చర్చ జరగాలి పట్టిసీమపై', 'పట్టిసీమపై సుదీర్ఘమైన చర్చ జరగాలి' అని పదే పదే నినాదాలు చేస్తూ, బల్లలు చరుస్తూ, చప్పట్లు కొడుతూ సభకు అంతరాయం కల్గించసాగారు)

(ఈ సమయంలో మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు తాను మాట్లాడడానికి మైక్ ఇవ్వాలని సభాపతిని కోరసాగారు)

Yes, Atchennaidu Naidu Garu, what do you want to say?

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (టెక్కలి): అధ్యక్షా, ఈ రోజు శాసనసభలో విచిత్రమైన పరిస్థితిని చూస్తున్నాను. రూల్ 344 క్రింద చర్చించడానికి మేం సిద్ధంగా ఉన్నామంటే ప్రతిపక్షం వారు పోడియం వద్దనే చర్చిద్దామంటున్నారు. ఎంత విచిత్రమైన ప్రతిపక్షమంటే నేను ఎప్పుడూ ఇలాంటి ప్రతిపక్షాన్ని చూడలేదు. జగన్మోహన్ రెడ్డి గారు కొత్తగా శాసనసభకు వచ్చారు. ఈ సభలో చాలామంది అనుభవం ఉన్న సభ్యులున్నారు. రూల్ 344 అంటే ఏమిటి, దానిపై ఎంత సమయంలో చర్చ జరుగుతుందో ప్రతిపక్షంలో ఉండే సీనియర్ సభ్యులు ప్రతిపక్ష నాయకుడికి చెప్పాలి. ఈ సభను ప్రతిపక్ష నాయకుడి సొంత ఇల్లులా, లోటస్ పాండ్‌లో ఉండే ఇల్లులా, ఆయన కార్యాలయంలా, నేను మాట్లాడానికి నాకు రెండు గంటలు ఇవ్వండని చెప్పడం సరికాదు. ఇంత దారుణమైన, విచిత్రమైన ప్రతిపక్షాన్ని ఎప్పుడూ చూడలేదు. రూల్ 344 క్రింద 'పట్టిసీమ' పై చర్చించడానికి మేం సిద్ధంగా ఉన్నామని చెబుతున్నాం. పట్టిసీమ ప్రాజెక్టు వస్తే ప్రతిపక్ష నాయకుడికి పుట్టగతులుండవని ఆయనకు భయం. ఈ రాష్ట్రం నుంచి ఆయన్ను ప్రజలు వెలివేసే పరిస్థితి వస్తుంది. రాయలసీమలో 1500 అడుగులలో నీరు రాని పరిస్థితులలో 'పట్టిసీమ'ను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తుంటే, రాయలసీమకు నీరు వస్తే, ఆ ప్రాంతం వారు ఆయనను (ప్రతిపక్ష నాయకున్ని ఉద్దేశించి) ఆ ప్రాంతం నుంచి వెలివేస్తారన్న భయంతో చర్చ జరగకుండా చేయాలని భావిస్తున్నారు. నీకు (ప్రతిపక్ష నాయకున్ని ఉద్దేశించి) దమ్ముంటే, సబ్జెక్ట్ ఉంటే, రాష్ట్రానికి గాని, ఏ ప్రాంతానికి నష్టం జరుగుతుందన్న సబ్జెక్ట్ నీతో ఉంటే చర్చించు, అంతేగాని రాష్ట్ర ప్రజానీకానికి గందరగోళ పరిస్థితులు కల్పించాలని, ప్రాజెక్ట్ రాకుండా అడ్డుకోవడం చాలా దారుణం. ప్రతిపక్షంలోనున్న సీనియర్ నాయకులు రూల్ 344 అంటే ఏమిటో, ఎంతసేపు చర్చిస్తారో, ఎంతమంది సభ్యులు మాట్లాడుతారో ప్రతిపక్ష నాయకుడికి తెలియజేసి సభను సజావుగా నడిపించాలని కోరుతున్నాను.

(ఈ సమయంలో శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని సభాపతిని కోరసాగారు)

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు (మైలవరం): అధ్యక్షా, పట్టిసీమపై, నదుల అనుసంధానంపై రాయలసీమ ప్రాంతం, చిత్తూరు, కడప, అనంతపురం, పార్ట్ ఆఫ్ కర్నూల్ జిల్లాలలో 1500 అడుగులకు భూగర్భజలాలు పడిపోయి, రాయలసీమకు మంచినీరు, సాగునీరు తెచ్చే ఉద్దేశంతో, లాభం వచ్చే విధంగా పట్టిసీమ ప్రాజెక్ట్ నిర్మాణం చేస్తుంటే, సమాధానం వినలేక, మాట్లాడలేక జగన్మోహన్ రెడ్డి గారు ఉత్తరకుమారుడిలాగా సభా సమయాన్ని వృథా చేస్తున్నారు. పట్టిసీమపై ప్రతిపక్షం వారు ఏ విషయం అడిగినా రాష్ట్ర ప్రభుత్వం తరపున సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. టెండర్లను పారదర్శకంగా పిలిచాం.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

పట్టిసీమ ప్రాజెక్టుపై చర్చించకుండా జగన్మోహన్ రెడ్డి గారు శాసనసభను అడ్డుకుంటున్నారు. శాసనసభ నియమ నిబంధనలు, రూల్ 344 గురించి ప్రతిపక్ష నాయకుడికి తెలియవు. సభా సమయం, సభా విలువలు, సభా సంప్రదాయాలు ఏ మాత్రం పాటించకుండా సభను అడ్డుకోవడం సరైంది కాదన్న విషయాన్ని ప్రతిపక్ష నాయకుడికి మీ ద్వారా తెలియజేస్తున్నాను అధ్యక్షా.

(అంతరాయం కొనసాగింపు)

SRI YANAMALA RAMAKRISHNUDU: Sir, it seems that the Opposition is perverted. ప్రతిపక్షం వారికి ఏంచేయాలో అర్థం కావడం లేదు. మంచి చర్చ చేద్దామంటే చేయనివ్వరు. ప్రతి విషయానికి వెల్‌లో, పోడియంలో రావడం సరైంది కాదు. వెల్‌లో, పోడియంలో రావడం ప్రతిపక్షం వారికి రోజు ఒక సాంప్రదాయం అయ్యింది. I request the Hon'ble Members to participate in the discussion. మీకు పర్వర్షన్ వచ్చినట్లుంది. It is not a good sign. రాష్ట్రం బాగుపడితే, రాష్ట్రానికి, ప్రజలకు న్యాయం జరిగితే మీకు (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) ఇష్టం ఉండదు. వెల్‌లో, పోడియంలో రావడం ప్రతిపక్షం వారికి ఇష్టం ఉంటుంది.

శ్రీ బొజ్జల గోపాలకృష్ణా రెడ్డి (శ్రీకాళహస్తి): అధ్యక్షా, ప్రతిపక్ష నాయకుడు వారి సభ్యులనందరినీ వెల్‌లో, పోడియంలోకి వెళ్ళమని చెబుతున్నారు. ఇది ఏమి సంప్రదాయమో అర్థం కావడం లేదు. ఒక మంచి ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు 2000 టీఎంసీ నీరు సముద్రంలోకి పోతుంటే ఆ నీటిని రాయలసీమకు మరలించాలనే సంకల్పంతో మంచి కార్యక్రమాన్ని చేస్తుంటే దానిని ప్రతిపక్షం వారు అడ్డుకుంటున్నారు. ఆ కార్యం ఏ విధంగా చెడు అవుతుందో ప్రతిపక్షం వారు చర్చల ద్వారా చెప్పవచ్చు. రాయలసీమకు రావలసిన నీరు సముద్రంలోకి పోతున్నదన్నది వాస్తవం. 2,000 నుంచి 3,000 టీఎంసీ వరకు సముద్రంలో పోతున్నాయి. ఈ కార్యక్రమాన్ని ప్రోత్సహించాల్సింది పోయి, సభలో గందరగోళ పరిస్థితులు సృష్టిస్తున్నారు.

(అంతరాయం కొనసాగింపు)

రాయలసీమలో ప్రతిపక్షం వారికి నూకలు చెల్లిపోతాయన్న భయంతో చర్చ చేయకుండా చేస్తున్నారని సవినయంగా చెబుతున్నాను. ఇది మంచి సంప్రదాయం కాదు. ఇటువంటి వ్యక్తులను (ప్రతిపక్ష నాయకున్ని ఉద్దేశించి) నాయకుడిగా పెట్టుకుంటే అందరూ బలికావల్సిందే.

ప్రతిపక్ష నాయకుడు ఒకవైపు కేసులలో మునిగిపోతున్నారు, మరొకవైపు నీటిలో మునుగుతానని భయపడుతున్నారు.

…

(పోడియం మరియు వెల్‌లోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు "పట్టిసీమ పై చర్చ జరగాలి" అంటూ నినాదాలు చేయసాగారు)

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి రూరల్) : అధ్యక్షా, నేను సగర్వంగా ప్రతిపక్ష నాయకుడికి విజ్ఞప్తి చేస్తున్నాను. అనుభవరాహిత్యంతో సభలో అరాచకం సృష్టించడం సరైన విధానం కాదు. ఎందుకంటే మీరు (ప్రతిపక్ష నాయకున్ని ఉద్దేశించి) లోటస్ పాండ్‌లో ప్రత్యేకంగా ఒక అసెంబ్లీని కట్టించుకుని, మీ ఇష్టారాజ్యంగా టైమ్ పెట్టుకుని, మీ ఇష్టారాజ్యంగా చర్చించుకుంటే మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. కానీ రాష్ట్రంలో అనేక సమస్యలు చర్చించడానికి వేదికైన శాసనసభని రోజూ ఈవిధంగా స్టాల్ చేయడం సరైన విధానం కాదు. ఆయన బాడీలాంగ్వేంజ్ మార్చుకోవలసిన అవసరముంది. ప్రతిపక్షసభ్యులందరినీ పోడియం వద్దకు ఆయన పంపిస్తున్నాడు. అసలు ఈయన ఒక వీధి నాయకుడు కంటే అన్యాయంగా ప్రవర్తిస్తున్నాడంటే చాలా దురదృష్టకరం. ఒక స్ట్రీట్ నాయకుడు సక్రమంగా ప్రవర్తిస్తాడు. మేము అడుగుతున్నాం. ఈయన సెంట్రల్ జైల్‌కు వెళ్లాలని, లేకపోతే ఎర్రగడ్డ ఆసుపత్రికి వెళ్లాలని కోరుకుంటున్నారో నాకు అర్థం కావటంలేదని భావిస్తున్నాను. ఆయనను ఎర్రగడ్డకు, సెంట్రల్ జైల్‌కు గానీ పంపిస్తే గానీ, ఈ రాష్ట్రం బాగుపడే పరిస్థితి లేదు. గోదావరి డెల్టా గురించి మాకు తెలిసినట్టు ఆయనకు తెలుసా? ఆయనకు తెలిసింది బెంగుళూరు ప్యాలెస్ గురించి, కుంభకోణాల గురించి మాత్రమే. మిగులు జలాలు రోజుకు ఎంత పోతున్నాయో గోదావరి ఒడ్డున, ధవళేశ్వరం ఒడ్డున కూర్చునే మా బోటి వాళ్లకు తెలుసు. రండి చర్చిందాం అని మేము సవాలు విసురుతున్నాం. వెనుకబడ్డ రాయలసీమ ప్రాంతానికి కరువు దాహం తీర్చేదానికి మేము సిద్ధంగా ఉన్నాం. దానిని ఉపయోగించనీయకుండా చేసి, మీ దుర్మార్గం, ఫ్యాక్షన్ రాజకీయం చెయ్యాలనుకుంటే రాయలసీమ ప్రాంతవాసులు గుణపాఠం చెబుతారు సుమా అని హెచ్చరిక చేస్తున్నాం. మేము ఏ త్యాగానికైనా సిద్ధంగా ఉన్నాం. మా రైతులను కాపాడుకుంటూ వృథాగా పోతున్న మిగులు జలాలను రాయలసీమకు, కృష్ణ డెల్టాకి ఇవ్వడానికి మేము సిద్దంగా ఉన్నాము. రండి డిబేట్ చేద్దాం అని సవాలు విసురుతున్నాం. ఏది రైటో ఏది తప్పో ప్రజలు నిర్ణయిస్తారు. దయచేసి ఇక్కడ ఉన్న వైఎస్సార్ పార్టీ శాసన సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాము. మీ నాయకుడు మిమ్మల్ని చరిత్రహీనులుగా మిగల్చబోతున్నాడు. ఆయన ట్రాప్‌లో పడవద్దని, మీరు మునుగుతారని, ఆ పార్టీ మునుగుతుదని, ఆయన జైలులో కూర్చుంటాడు. పోయేది మీ (ప్రతిపక్ష పార్టీ సభ్యులనుద్దేశించి) బ్రతుకులు. దయచేసి ఆలోచించి ఆయనకు జ్ఞానోదయం చేయమని ప్రతిపక్ష సభ్యులను విజ్ఞప్తి చేస్తున్నాను.

(పోడియంలోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు "పట్టిసీమ దోపిడిపై చర్చ జరగాలి" అని పదే పదే నినాదాలు చేయసాగారు.)

మిస్టర్ స్పీకర్ ః దయచేసి వినండి. ప్లీజ్ లిజన్. మీరు రూల్ 344 క్రింద డిస్కస్ చేయండి. మళ్లీ బడ్జెట్‌పై మాట్లాడడానికి కూడా అవకాశం వస్తుంది. దయచేసి కూర్చోండి.

(వైఎస్సార్ సీపీ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

(ప్రభుత్వ ఛీఫ్ విప్ శ్రీ కాలవ శ్రీనివాసులు తనకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వవల సిందిగా సభాపతిని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ః ఎస్. కాల వ శ్రీనివాసులుగారు.

శ్రీ కాలువ శ్రీనివాసులు (రాయదుర్గం)ః అధ్యక్షా, రాయలసీమ పేదరికాన్ని, దారిద్రాన్ని ఓట్ల రూపంలో మార్చుకుని తరతరాలుగా రాయలసీమకు అన్యాయం చేసిన పెద్దమనుషులకు వారసుడు, రాయలసీమ పొట్ట కొట్టడానికి, రాయలసీమకు భవిషత్తు లేకుండా చేయడానికి పన్నిన కుట్రలో భాగంగానే ఈరోజు "పట్టిసీమను" వ్యతిరేకిస్తున్నారు వీళ్లు (ప్రతిపక్ష పార్టీ సభ్యులనుద్దేశించి). పట్టిసీమ ఎవరికి లాభం? సముద్రంలోకి పోయే జలాలను రాయలసీమకి తెస్తున్న చంద్రబాబు నాయుడు గారి ప్రయత్నాలను అడ్డుకోనే వాళ్ళెవరైనా ఉన్నారంటే వాళ్లు రాయలసీమ ద్రోహులు కాక మరొకరు కాదు. రాయలసీమ ద్రోహులు వీళ్లు. తరతరాలుగా రాయలసీమ పేదరికాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేసిన వీళ్లు(ప్రతిపక్ష పార్టీ సభ్యులనుద్దేశించి). రాయలసీమలో పెత్తందారీ రాజకీయాలకు అడ్డుపడతారనీ, సామాన్య పేదరైతు ఈరోజు కడుపునిండా అన్నం తింటాడనీ, రాజకీయాల గురించి మాట్లాడతాడనీ, వాళ్ల భూములు సేద్యం మరియు సాగుకు యోగ్యం అవుతాయనే ఉద్దేశంతోనే ఈ రోజు "పట్టిసీమను" రాకుండా అడ్డుపడుతున్నారు. ఈ పెత్తందార్ల పోకడలకు అడ్డుకట్ట వేయకపోతే రాయలసీమ శాశ్వతంగా ఎడారి అయిపోయే ప్రమాదముంది. కాబట్టి, రాయలసీమ భవిష్యత్తును ఫణంగా పెట్టే ఏ ప్రయత్నాన్ని కూడా మేము ఎలాంటి పరిస్థితులలోను సహించే ప్రశక్తిలేదు. పట్టిసీమ మీద చర్చ జరగాలి. పట్టిసీమ వల్ల రాయలసీమకి ఎన్ని ప్రయోజనాలున్నాయో మేము చెప్పదలుచుకున్నాం.

అధ్యక్షా, ఈరోజు రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏ ప్రాంతానికీ అన్యాయం జరగకుండా, సముద్రంలోకి వృథాగా పోయే 3000 టి.ఎమ్.సీ.ల నీటిని తీసుకువచ్చి, ఈ రాష్ట్రంలో అడుగడుగునా ప్రతి అంగుళాన్ని సస్యశామలం చేయడానికి రాష్ట్రాన్ని కరవురహిత రైతు రాష్ట్రంగా రూపుదిద్దడానికి చంద్రబాబు నాయుడు గారు చేస్తున్న ప్రయత్నాలకు నిర్మాణాత్మకమైన ప్రతిపక్ష పాత్ర పోషించే యోగ్యత వాళ్లకు ఉంటే దయచేసి సహకరించమని చెప్పండి. ఇప్పటికే ప్రజలు బుద్ధి చెప్పి ప్రతిపక్షంలో కూర్చోపెట్టారు. రేపు ఆ స్థానం కూడా వాళ్లకి లేకుండా చేస్తారు.

దయచేసి రాయలసీమ పొట్టకొట్టే ఈ ప్రయత్నాలని మేము ఎంతమాత్రం సహించేది లేదు. రాయలసీమ వాసులుగా మేము ఈ ప్రాజెక్టును గట్టిగా కోరుకుంటున్నాము. ఏ ప్రాంతానికీ నష్టం లేకుండా రాయలసీమను సస్యశ్యామలం చేస్తామంటే వీళ్లకు ఎందుకు బాధ? చెప్పండి, అని మేము అడుగుతున్నాము. వీళ్ల పెత్తందారీ విధానాలకు గండి పడుతుందనా, తరతరాలుగా రాయలసీమ పేదలను పొట్ట గొట్టి రాజకీయాలు సాగిస్తున్న వీళ్ల (ప్రతిపక్ష పార్టీ సభ్యులనుద్దేశించి) నియంతృత్వానికి అడ్డుకట్ట పడుతుందనా, ఏమి జరుగుతుందని వీళ్ళు అడ్డుకుంటున్నారు? మాకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా వాళ్లని (ప్రతిపక్ష పార్టీ సభ్యులనుద్దేశించి) ఈ సభ ద్వారా నేను అడుగుతున్నాను. ఈ రోజు 'సాక్షి' (దిన పత్రిక) అజెండాను శాసనసభ అజెండాగా చేస్తున్నారు. సాక్షి పత్రికలో పొద్దున ఏదైతే వస్తుందో, మధ్యాహ్నం అదే అజెండాగా మారుతుంది. ఇది మంచి పద్ధతి కాదు. నియమ నిబంధనల ప్రకారం మీరు సభ జరపండి అధ్యక్ష.

మిస్టర్ స్పీకర్ః రఘునాథ రెడ్డి గారూ.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి (పుట్టపర్తి)ః అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు, వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి యొక్క ప్రవర్తన ఏమాత్రం సరిగ్గా లేదు. ఏమాత్రం బాధ్యతాయుతంగా ప్రవర్తించడం లేదు. రాయలసీమలో నాలుగు జిల్లాలూ కనీవినీ ఎరుగని రీతిలో అతి భయంకరమైన పరిస్థితులు ఎదుర్కొన్నాయి. ఈ రోజున మదనపల్లి, అనంతపురం,కడప జిల్లాల్లోని ప్రాంతాల్లో 600 నుంచి 1500 అడుగులు లోతుకు పోయినా కూడా కనీసం ఒక చుక్క నీరైనా లభించడంలేదు. మనుషులకు, పశువులకు త్రాగునీరు లభించడం లేదు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఒక మంచి ఆలోచన చేసి హంద్రీనీవా ద్వారా అనంతపురం జిల్లాకు 16.5 టిఎంసీల నీళ్ళు పంపిస్తే, ఈ రోజున 23వేల బోర్లు రిచార్జ్ అయినాయి. అదేవిధంగా 79వేల ఎకరాలు పంటలు పండించారు. వాళ్లు అడిగేది ఒకటే, తాగునీరు ఇస్తే చాలు, మాకు ఏమి అవసరం లేదు అనే పరిస్థితుల్లో ఉన్నారు.

...

ఈ రోజున గోదావరి నది నుంచి మూడు వేల టిఎమ్‌సీల నీరు వృథాగా సముద్రంలో కలిసిపోతున్నాయి. ఈ రోజున ఉభయ గోదావరి జిల్లాలలోని గోదావరి జలాలను ఒక పక్క పరిరక్షిస్తూనే మరో పక్క వృథాగా సముద్రంలో కలుస్తున్న జలాలను పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా రాయలసీమ జిల్లాలకు తరలించాలని ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంటే జగన్మోహన్ రెడ్డి గారికి కడుపు మంట వచ్చింది. కారణమేమంటే ఆల్‌రెడీ పార్టీ నుండి ఎంపీలు వెళ్లిపోతున్నారు. ఎమ్మెల్యేలు వెళ్లిపోతున్నారు. పార్టీ నాయకులు వెళ్లిపోతున్నారు. రాయలసీమ వాసుల ఉసురు ఆయనకు తప్పకుండా తగులుతుంది. ఆయనకు పుట్టగతులుండవు. ఆయన చరిత్రహీనుడిగా నిలిచిపోతారు. ఇప్పటికైనా ఆయన పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా రాయలసీమ ప్రాంతానికి వచ్చే నీటిని అడ్డుకునే ప్రయత్నం మానుకొని ఆ ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించాలి. ఆయనకు సభా

నియమనిబంధనలు తెలియవు. వాటి గురించి ఆయనకు సోమయాజులు గారు కాని, మైసూరా రెడ్డి గారు కాని సరిగా కన్విన్స్ చేసినట్లు లేదు. అందుకే పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా రాయలసీమకు జలాలు తీసుకురావడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకుంటున్నారు. ఈయన సబ్జెక్ట్ ప్రిపేర్ అయి రారు. ఎప్పుడైతే సబ్జెక్ట్ గురించి తెలియదో అప్పుడు వాళ్ల సభ్యులను వెల్‌లోకి పంపించడం ద్వారా విలువైన సభా సమయాన్ని వృథా చేయిస్తున్నారు. ఒక్క నిమిషం సభను నిర్వహించటానికి ఏడు వేల రూపాయలు ఖర్చవుతుంది. వాళ్లు ఇక్కడికి రావడం ఏ 20వ సారో 21వ సారో అధ్యక్షా. ఎటువంటి పరిస్థితుల్లో కూడా ఈ సభా సమయం వృథా కారాదు. సభ జరపాలి. రాయలసీమ ప్రాంతానికి గోదావరి నదీ జలాలివ్వాలి. అదే సమయంలో ఉభయ గోదావరి జిల్లాలకు కూడా న్యాయం జరగాలని కోరుకుంటున్నాను.

(పోడియం చుట్టుముట్టివున్న వైఎస్సార్సీపీ సభ్యులు "పట్టిసీమ ద్రోహి చంద్రబాబు డౌన్ డౌన్" అంటూ గట్టిగా పదే పదే నినాదాలు చేయసాగారు. )

**MR.SPEAKER: The House is adjourned for Ten Minutes.**

**(The House then adjourned for Ten Minutes at 12.02 Noon.)**

...

**(The House re-assembled at 12-58 p.m with Hon’ble Speaker in the Chair)**

MR. SPEAKER: Now we will take up discussion on Notice under Rule 344. Dhulipalla Narendra Kumar garu.

(Interruptions from YSRCP members)

దయచేసి అందరూ కూడా సహకరించండి.

జ్యోతుల నెహ్రూ (జగ్గంపేట): (మైక్ లేకుండా) అధ్యక్షా, 344వ నిబంధన కింద నోటీసు ఇచ్చినవారికే మాట్లాడే అవకాశం కల్పించాలి. 344వ నిబంధన కింద ఇచ్చిన నోటీసులో నరేంద్ర కుమార్ గారు సంతకం చేయలేదు కదా?

మిస్టర్ స్పీకర్: వారి పార్టీ తరపున ఎవరైనా మాట్లాడవచ్చు.

జ్యోతుల నెహ్రూ : (మైక్ లేకుండా) అధ్యక్షా, 344వ నిబంధన కింద ఎవరి పేర్లు ఇస్తారో, వారు మాత్రమే మాట్లాడాల్సి ఉంటుంది.

మిస్టర్ స్పీకర్: ఆ నిబంధన కింద నోటీసు ఇచ్చినందున వారి పార్టీ నుంచి ఎవరైనా మాట్లాడే అవకాశం ఉంది.

(వైఎస్సార్‌సీపీ సభ్యుల నుంచి అంతరాయం)

మీ పార్టీ నుంచి కూడా ఎవరైనా మాట్లాడవచ్చు. మీ పార్టీ నుంచి ఎవరు మాట్లాడతారో, వారి పేర్లు ఇవ్వండి. అందరికీ అవకాశం వస్తుంది. కానీ ఆ సబ్జెక్ట్ మీదే మాట్లాడాల్సి ఉంటుంది.

...

అదే సందర్భంలో మీకు కూడా చెప్పాను. మీ పార్టీ నాయకులు కూడా మీరు ఎవర్ని కావాలంటే వాళ్ల చేత మాట్లాడించమని చెప్పాను.

(అంతరాయం)

ఇది మీ ఇష్టం అంటున్నాను. మీరు ఎవరి చేత మాట్లాడిస్తారో మీ ఇష్టం. చెప్పండి.

శ్రీ జ్యోతుల నెహ్రూ(జగ్గంపేట) : ఏమి లేదు సార్. దీని ముందు డిస్కషన్ సందర్భంగా ఇందాక గౌరవ లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్ గారు చెప్పారు. వారు చెప్పినప్పుడు, ఎక్కడా కూడా ఇక్కడ మీకు అనుభవం లేదు, దీనికి సాంప్రదాయాలు ఉంటాయి, రూల్స్ ఉంటాయి రూల్-344 ఇది అని చెప్పారు. అయితే రూల్-344ని ఒక్కసారి మీరు పరిగణనలోనికి తీసుకుంటే, ఎక్కడా కూడా దీనికి పార్టీ ప్రమేయం లేదు. ఎవరైతే వ్యక్తులు రూల్-344 క్రింద నోటీసు ఇస్తారో, వాళ్లకు కన్‌ఫామ్‌గా మాట్లాడాల్సి ఉంటుందన్నది నా భావన. అంటే ఇందులో క్లారిఫికేషన్‌ని మాత్రమే నేను అడుగుతున్నాను. అంటే గౌరవ లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్ గారు మాకు అనుభవం లేదన్నారు. కాబట్టి ఏ అనుభవంతో మీరు ఈ విధంగా చేస్తున్నారు. ఇక్కడ ఎక్కడా కూడా మేము గానీ వాళ్లు గానీ పార్టీల పేర్లతో నోటీసులను ఇవ్వలేదు. వ్యక్తులుగా ఇచ్చాము. సాధ్యమైనంత వరకు ఎవరైతే ఇందులో వ్యక్తులు రూల్-344 క్రింద నోటీసు ఇవ్వడం జరిగిందో వాళ్లతో మాట్లాడిస్తే బాగుంటుంది. వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్నది మా అభిప్రాయం.

శ్రీ కాలవ శ్రీనివాసులు(రాయదుర్గం) : స్పీకర్ సార్. నెహ్రూ గారు సీనియర్ సభ్యులు. రూల్-344 నిబంధన క్రింద నోటీసు ఇచ్చిన సభ్యులు మాత్రమే ఇక్కడ మాట్లాడటానికి అర్హులు. అట్లాగే సంబంధిత మంత్రివర్యులు సమాధానం చెబుతారు. ఎవరైనా సభ్యులకు

సందేహాలు ఉన్నట్లయితే ఆ నోటీసును ఇచ్చిన సభ్యులు మాత్రమే అడగాల్సి ఉంటుంది. దీనికి కట్టుబడి ఇంక్లూడింగ్ గౌరవ ప్రతిపక్ష నాయకుడితో సహా ఎవరికి కూడా అవకాశం ఇవ్వకుండా, నోటీసు ఇచ్చిన సభ్యులకు మాత్రమే అవకాశం ఇచ్చి సభను నడిపించాల్సిందిగా మేము కూడా కోరుకుంటున్నాము. పూర్తిగా నిబంధనల ప్రకారం సభ నడపాలని ప్రతిపక్ష పార్టీ కోరుకుంటే మేము స్వాగతిస్తాం. నిజంగా ప్రతిపక్ష పార్టీకి అంత మంచి బుద్ధి వస్తే మేము చాలా సంతోషపడతాము. తప్పకుండా దాని ప్రకారమే సభను నడిపించండి. మాకు అభ్యంతరం ఏమి లేదు.

శ్రీ జ్యోతుల నెహ్రూ(జగ్గంపేట) ః అధ్యక్షా, గౌరవ చీఫ్ విప్ గారు సభను సమన్వయం చేసుకొని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యతను మర్చిపోయి, ఎప్పుడూ ఏదో ఒక కిరికిరి పెట్టి ఇష్యూ చేయాలనే ఆలోచన చేస్తారు. ఇక్కడ గౌరవ సభా నాయకుడికి గానీ గౌరవ ప్రతిపక్ష నాయకుడికి గానీ ఎప్పుడైనా సరే లేచి సభాపతి గారి పర్మిషన్ తీసుకొని మాట్లాడే హక్కు ఉంటుంది. ఏ సబ్జెక్ట్ మీద అయినా సరే. నేను చూసిన నా అనుభవంలో అది రూలా సాంప్రదాయమా అన్నది కాదు. ఆ మర్యాదను మనం పాటించాల్సిన అవసరం ఉంది. ఆ విధంగా కాకుండా చీఫ్ విప్ గారు ఈ విధంగా చీప్‌గా మాట్లాడటమన్నది బాగోలేదు.

శ్రీ కాలవ శ్రీనివాసులు(రాయదుర్గం) ః అధ్యక్షా, నెహ్రూ గారు చాలా సీనియర్ శాసన సభ్యులు. దయచేసి వారు ఆ మాటను విరమించుకోవాలి. ఎందుకంటే ఆయన రూల్స్‌ను గుర్తు చేస్తే నేను ఆ రూల్స్‌ను రీఇటరేట్ చేశాను తప్ప, నేను మరో మాటను మాట్లాడలేదు. నాకు ఎప్పుడు అలాంటి అలవాటు కూడా లేదు. దయచేసి మీరు రూల్స్ మాట్లాడితే మాట్లాడండి. గౌరవ సభ్యులు ఈ విధంగా అసభ్యకరంగా అప్రజాస్వామ్యకంగా మాట్లాడటం కరెక్ట్ కాదు. మీరు రూలు మాట్లాడితే మేము రూలు గుర్తు చేశాము. మీరు మాకు కూడా చర్చకు అవకాశం ఇవ్వమంటే స్పీకర్ గారు పెద్ద మనస్సుతో మీకు అవకాశమిస్తే మేము సరే అన్నాము. మేము 7వ తేదీన నోటీసు ఇస్తే మీరు 11వ తేదీన నోటీసు ఇచ్చినా సరే మీ పేరు ఇంక్లూడ్ చేస్తామంటే మేము ఒప్పుకున్నాము. ఇన్ని రకాలుగా మేము మాట్లాడటానికి మీకు అవకాశం ఇస్తున్నప్పటికీ మీరు ఈ విధంగా చీప్‌గా మాట్లాడుతున్నారు అనడం కరెక్ట్ కాదు. దయచేసి ఆ మాటను ఉపసంహరించుకుంటే ఆయన పెద్దరికానికి బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ ః నెహ్రూగారూ, ఏదైనా క్రిటిసైజ్ చేయొచ్చుగానీ Chief Whip is the responsible person in the House. వారు చీప్‌గా మాట్లాడుతున్నారు అనడం కరెక్ట్ కాదు. అందుకని ఈ డిస్కషన్‌ని ఇంతటితో ఆపేద్దాం. నరేంద్ర గారు ప్లీజ్ క్యారీ ఆన్.

(అంతరాయం)

శ్రీ డి.నరేంద్రకుమార్ (పొన్నూరు): అధ్యక్షా, భయం ఎవరికనేది ఇంత వరకు మనం చూశాము. ఎందుకంటే ఈ రాష్ట్రంలో రాష్ట్రం యొక్క ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకున్నప్పుడు, రాష్ట్రం యొక్క రైతాంగం యొక్క అవసరాలను దృష్టిలో పెట్టుకున్నప్పుడు నదుల అనుసంధానం అనేది అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా ఇవాళ సభ ముందుకు వచ్చింది. అటువంటి పరిస్థితుల్లో ఇందాకటి నుంచి రకరకాల పరిస్థితులను మనం చూశాము. ఎన్ని చిత్రవిచిత్రమైన సంఘటనలు ఈ సభలో జరిగాయో మనం చూశాము. ఇవాళ ఈ సభలో సభ్యులుగా మనమున్నాం. ఈ రాష్ట్రం కలిసున్నప్పుడు కూడా మేము ఈ సభలో సభ్యులుగా ఉన్నాము. 1994 నుండి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, ఆ తరువాత 10 సంవత్సరాల పాటు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా ఈ సభలో మేము సభ్యులుగా ఉన్నాము. ఈ రాష్ట్రం విడిపోతుందని ఏరోజూ మేము అనుకోలేదు. రాష్ట్రం విడిపోవడం వలన ఎన్నో సమస్యలు వస్తాయని ఆ రోజున కూడా మేము ప్రజలకు చెప్పే ప్రయత్నం చేశాము. ప్రధానంగా రాష్ట్ర విభజన వల్ల రాష్ట్రంలో ఉన్న రైతాంగానికి తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతాయని ఆనాడే మాట్లాడిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. రాష్ట్రంలో ఉన్న ప్రజానీకం ఎంతో నమ్మకంతో మనందరినీ ఈ సభకు ఎన్నుకున్నారు. రాష్ట్రం విడిపోయిన నేపథ్యంలో మనందరి పైన గురుతరమైన బాధ్యత ఉందనేది గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది. రాజకీయ ప్రయోజనాల కంటే రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని భావించాల్సిన సమయం ఇదని సభాముఖంగా గౌరవ సభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే ఇవాళ నదుల అనుసంధానాన్ని మనం చూస్తున్నాం. సమస్త మానవాళిని, ప్రపంచ చరిత్రను మనం చూసినా, మానవాళి జీవనాన్ని కొనసాగించాలంటే గాలి, నీరు అనేది ప్రధానమైనది. అటువంటి పరిస్థితుల్లో ప్రపంచంలో ఉన్న ఎన్నో చరిత్రలు,మొహంజదారో నుంచి ఇప్పటి వరకు మనం చూసుకున్నా ఎన్నో జీవ చరిత్రలు, కొన్ని అంతర్ధానమైన పరిస్థితి. ఆనాటి నుండి ఈనాటి వరకు మానవాళి మనుగడంతా నదుల ఆధారంగా జీవనం కొనసాగిందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. అటువంటి పరిస్థితుల్లో ఇవాళ ఈ రాష్ట్రాన్ని మనం చూస్తున్నాం, గతంలో పెద్దలు చెప్పేవాళ్లు, నీటి కోసం యుద్ధాలు జరిగాయని, నిన్నగాక మొన్న మనం చూశాము, ఆంధ్రప్రదేశ్ తెలంగాణా రాష్ట్రం విడిపోయిన తర్వాత రైతాంగం ప్రయోజనాల కోసం ఏ విధమైన సంఘటనలను మనం చూశామో ఒక్కసారి గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందనే విషయాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను. కాబట్టి నేను కోరేది ఒక్కటే, మనం తాత్కాలికమైన ప్రయోజనాల కోసం కాదు రాష్ట్రంలో ఉన్న ప్రజల యొక్క, రాష్ట్రం యొక్క దీర్ఘకాలిక ప్రయోజనాల గురించి ఆలోచన చేయాలి. ఎందుకంటే ఈ నదుల అనుసంధానం అనేది జాతీయ స్థాయిలో కూడా సుదీర్ఘమైన చర్చ ఎంతో కాలం నుండి జరుగుతోంది. చాలాసార్లు దేశ స్థాయిలో కూడా దీని పైన చర్చలు జరిగినాయి. కేంద్ర ప్రభుత్వాలు చర్చలు జరిపారు. అదే విధంగా సుప్రీం కోర్టు కూడా నదుల అనుసంధానం పైన ప్రత్యేకమైన దృష్టి పెట్టిన విషయాన్ని ఒక్కసారి గుర్తు చేస్తున్నాను. అటువంటి పరిస్థితుల్లో మనం ఒక్కసారి మన రాష్ట్రాన్ని కూడా అవలోకనం చేసుకోవాల్సిన అవసరం ఉంది. మన రాష్ట్రంలో ప్రధానమైన నదులు, ఉత్తరాంధ్ర నుండి మనం తీసుకుందాం, నాగావళి కావచ్చు, వంశధార

గానీ, గోదావరి, కృష్ణ, పెన్నా ఈ నదులన్నీ కూడా ప్రధానమైన నదులుగా మన రాష్ట్ర ప్రజా జీవితానికి, రాష్ట్రానికి జీవనదులుగా ఉన్న విషయాన్ని ఒకసారి గుర్తు చేస్తున్నాను.

...

అధ్యక్షా, ఈ సందర్భంగా మనం ఒక మహానుభావుడి గురించి ప్రస్తావన చేసుకోవాలి. సర్ ఆర్థర్ కాటన్ దొర గురించి మనం ప్రస్తావించుకోవాలి. ధవళేశ్వరం ఆనకట్ట గానీ, ప్రకాశం బ్యారేజ్ గానీ ఈనాటిది కాదు. ఆనాడు 1867వ సంవత్సర కాలంలో మా దగ్గర ప్రకాశం బ్యారేజ్ నిర్మాణం జరిగిందనే చరిత్ర చదివితే అంతా తెలుస్తుంది. ఆ కాలంలో రాష్ట్రంలో వరదలొచ్చిన కారణంగా గ్రామాలకు గ్రామాలు కొట్టుకునిపోయి ప్రజలు అల్లాడుతున్న పరిస్థితులు, కరువు వచ్చినప్పుడు తాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితులున్న తరుణంలో ఆ పరిస్థితికనుగుణంగా ఒక భారతీయుడు కాకపోయినా, బ్రిటీష్ జాతికి చెందిన వ్యక్తిగా గానీ, ఈ దేశానికి ఉద్యోగరీత్యా వలస వచ్చిన వ్యక్తిగా ఉద్యోగం పైన ఆధారపడిన వ్యక్తి సర్ ఆర్థర్ కాటన్ దొర గారు ఈ దేశానికి, ఈ రాష్ట్రానికి ఉద్యోగం కొరకు వచ్చిన వ్యక్తి. వారు ఈ రాష్ట్రంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఆనాడు గమనించి, ఆ ప్రాంతంలో ఉన్న ప్రజానీకాన్ని ఇబ్బందుల నుండి కాపాడాలనే ఉద్దేశంతో కట్టిన ప్రాజెక్టే ధవళేశ్వరం ప్రాజెక్టు. అదే ప్రకాశం బ్యారేజ్. రెండు ప్రాజెక్టులను చూసినట్లైతే నాకు తెలిసి 15 టి.ఎం.సి.ల నీటి కంటే ఎక్కువ నీటి సామర్థ్యం ఆయా ప్రాజెక్టుల్లో నిలవనటువంటి పరిస్థితి. ప్రకాశం బ్యారేజ్ నందు 6 లేదా 7 టి.ఎం.సి.ల నీటి సామర్థ్యం ఉంటుంది, ధవళేశ్వరం బ్యారేజ్ నందు పది నుంచి 15 టి.ఎం.సి.ల నీటి సామర్థ్యం ఉండే పరిస్థితి. కానీ, ఎన్ని లక్షల ఎకరాలకు ఆయా ప్రాజెక్టులు సాగునీటినందిస్తున్నాయి? అటువంటి పరిస్థితులను మనం గమనించినప్పుడు దాదాపు ఆ రెండు జిల్లాలను కలిపి చూసుకుంటే 25 నుంచి 30 లక్షల ఎకరాలకు ఆ రెండు ప్రాజెక్టులు సాగునీటినందిస్తున్నాయి. అందుకు దోహదపడిన సర్ ఆర్థర్ కాటన్ దొరను కూడా మనమంతా గుర్తుచేసుకోవాల్సిన అవసరముంది.

అధ్యక్షా, ఆ స్ఫూర్తికి అనుగుణంగా మనమంతా ఆలోచన చేయాల్సిన అవసరముంది. ఎందుకంటే ఈనాడు చిన్న చిన్న విషయాల కోసం, చిన్న, చిన్న అంశాల పైన రాజకీయం చేస్తూ, రాజకీయంగా బురదజల్లే ప్రయత్నం చేస్తే, శాశ్వతంగా నష్టపోయేది ఈ రాష్ట్రమేననే విషయాన్ని కూడా గుర్తు పెట్టుకోవాలని గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఎన్నో సందర్భాలు మనకందరికి తెలిసినవే. మీరు కూడా గతంలో ఇరిగేషన్ శాఖామాత్యులుగా బాధ్యతలు నిర్వర్తించారు. అన్ని విషయాలు మీకు కూడా విదితమే. గతంలో కర్ణాటక రాష్ట్రంలో నిర్మించిన ఆల్మట్టి, నారాయణాపూర్ ప్రాజెక్టుల ద్వారా మన రాష్ట్రానికి న్యాయంగా రావల్సిన నీటి వాటాను కూడా సాధించుకోలేని పరిస్థితులను మనం చూశాం. రాష్ట్రం కరువు రక్కసిలో ఉన్న వాస్తవ విషయాలను కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినప్పటికి కనికరించని పరిస్థితి ఆనాడు కనబడింది. కనీసం ఐదు, పది టి.ఎం.సి.ల నీటి తాగునీటి అవసరాల కోసం ఇవ్వమని కర్ణాటక రాష్ట్రాన్ని అడిగినప్పటికి కనికరించని పరిస్థితి ఆనాటిది. ఆనాడు కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే పార్టీ

ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికి కూడా న్యాయంగా ఆయా ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రానికి రావల్సిన నీటి వాటాను సాధించుకోలేకపోయాం. ఆ విషయాన్ని మనం గుర్తించుకోవాలి. ఎందుకంటే ఇవాళ ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం, మన రాష్ట్రానికి ఎగువన ఉన్న రాష్ట్రాలు ఆయా రాష్ట్రాల అవసరాలకనుగుణంగా, ఆయా రాష్ట్రాల ప్రయోజనాలకనుగుణంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి తప్పితే దిగువన ఉన్న రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడదామనే దిశగా ఆలోచన చేయలేని పరిస్థితిని మనమంతా చూశాం. ఉదాహరణకు గోదావరి, కృష్ణా నదులకు దిగువ భాగాన ఉన్నటువంటి మన రాష్ట్రానికి ఇబ్బందులు ఎదురైతే, కాపాడాలనే మానవతా దృక్పథం కూడా లేనటువంటి రాష్ట్రాలున్నాయి. ఎన్నో అక్రమ నదులను ఆయా ప్రాజెక్టుల క్రింద ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మిస్తున్నప్పటికి కూడా మనం ఏమి చేయలేనటువంటి పరిస్థితి నెలకొంది. అటువంటి వాస్తవిక దృక్పథాన్ని మనం గమనించాల్సిన అవసరముంది.

అధ్యక్షా, గోదావరి నదిపై మహారాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్న బాబ్లీ ప్రాజెక్టు విషయంలో గత శాసనసభలో ప్రతిపక్షపార్టీలో సభ్యులుగా ఉన్న మేమంతా మా నాయకుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో బాబ్లీ ప్రాజెక్టు వద్దకు వెళ్లి ధర్నా చేశాం. ఆనాడు మహారాష్ట్ర ప్రభుత్వం మా పట్ల గానీ, మహిళా శాసనసభ్యుల పట్ల గానీ నిర్బంధించి, ప్రవర్తించిన తీరు ఇవాల్టికి కూడా మా కళ్ల ముందు కనబడుతోంది. అటువంటి ప్రత్యేక పరిస్థితులను ఎన్నింటినో మనం చూశాం.

అదే విధంగా మన రాష్ట్రానికి ఎగువ భాగాన ఉన్న కృష్ణా నది క్రింద గానీ, గోదావరి నది క్రింద గానీ ఎన్నో అక్రమ ప్రాజెక్టులు నిర్మితమవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో మనం ఒకసారి ఆలోచన చేయాల్సిన అవసరముంది. ఎందుకంటే, ఈ రాష్ట్రంలో సుదీర్ఘకాలం పాటు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పాలనను సాగించింది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తరువాత ఈ రాష్ట్రంలో పార్టీని స్థాపించి కేవలం తొమ్మిది నెలల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి అధికారంలోకి వచ్చిన పార్టీ స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు గారు స్థాపించి నేతృత్వం వహించిన తెలుగుదేశం పార్టీ. సుదీర్ఘ కాలం పాటు గతంలో రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పెద్దలకు రాయలసీమ ప్రాంతానికి నీరు అందించాలనే ఆలోచన రాలేదు. ఆనాడు అధికారం చేపట్టిన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం శ్రీ నందమూరి తారకరామారావు గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే మొట్టమొదటిసారి రాయలసీమ ప్రాంతానికి నీరివ్వాలనే ఆలోచనచేసి, ఆ దృక్పథంతో "తెలుగుగంగ" పేరుతో ప్రాజెక్టుకు శంఖుస్థాపన చేసి త్వరితగతిన ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి రాయలసీమ ప్రాంతానికి నీరిచ్చిన విషయాన్ని మనమంతా గుర్తు చేసుకోవాల్సిన అవసరముంది.

(సభలో ట్రెజరీ బెంచ్ వైపు సభ్యుల నుంచి చప్పట్లు వినిపించాయి)

అధ్యక్షా, గౌరవ సభ్యులందరూ ఒక విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుపెట్టుకోవాల్సి ఉంది. ప్రభుత్వానికి గానీ, పాలకులకు గానీ దూరదృష్టి అవసరమని గుర్తించుకోవాలి. ఎందుకంటే, ఆనాడు శ్రీ ఎన్.టి.రామారావు గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించే కాలంలో కృష్ణా నదిని, పెన్నా నదిని అనుసంధానం చేయడం జరిగింది. ఆ ఘనత తెలుగు దేశం పార్టీకే దక్కింది. ఆ ఘనత తెలుగుదేశం పార్టీది, శ్రీ ఎన్.టి.రామారావు గారిది కాదా? ఎంతో మంచి దృక్పథంతో ఆనాడు శ్రీ ఎన్.టి.రామారావు గారు సాగునీరు, తాగునీటి అవసరాలను గుర్తించి ఎన్నో ప్రాజెక్టులకు రూపకల్పన చేసి, ఇరుగు పొరుగున ఉన్న తమిళనాడు రాష్ట్రానికి తాగునీటిని, సాగునీటిని అందిస్తే కొంత మంది వాస్తవికతను గుర్తించకుండా రాజకీయ ప్రయోజనం కోసం ఆనాడు ప్రభుత్వానికి సహకరించకుండా అడ్డుకునే ప్రయత్నం చేసిన గొప్ప వ్యక్తులు కూడా మన రాష్ట్రంలో ఉన్నారు. ఎందుకంటే, ఆనాడు వరద నీటిపైన ఆధారపడి ఉన్న మన రాష్ట్రం, వరద కారణంగా వచ్చిన నీటిని కాపాడటం కోసం శ్రీ ఎన్.టి.రామారావు గారు సాగునీటి ప్రాజెక్టులను నిర్మించే ప్రయత్నం చేస్తే, వరద జలాలు కాదు, మాకు కావల్సింది నికర జలాలని చెబుతూ ప్రాజెక్టుల నిర్మాణానికి అడ్డంపడిన గొప్ప చరిత్ర కల్గిన వ్యక్తులు కూడా మన రాష్ట్రంలో ఉన్నారు.

అధ్యక్షా, ఇవాళ రాయలసీమ ప్రాంతం కరువు ప్రాంతం. ఆ ప్రాంతానికి నీరందించాలనేది ప్రధానం. ఆరోజున మొట్టమొదటిసారిగా నదుల అనుసంధానం గురించి దేశంలో ఎవరు కూడా చర్చించకపోయి ఉండొచ్చు కానీ, ఆనాడు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన శ్రీ ఎన్.టి.రామారావు గారు తెలుగు గంగ ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకుని తద్వారా పెన్నా నదికి, కృష్ణా నదికి అనుసంధానం చేసి ఆ ప్రాంతంలో కరువుసీమైన రాయలసీమకు నీరందించిన ఘన చరిత్ర తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానిది, శ్రీ ఎన్.టి.రామారావు గారిదేనన్న విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదే విధంగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఈ సమైక్య రాష్ట్రంలో ఆనాడు ఎన్నో ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. అందులో దేవాదుల ప్రాజెక్టు కావచ్చు, శ్రీరాం సాగర్ ప్రాజెక్టు కావచ్చు, గాలేరు - నగరి గానీ, హంద్రీ - నీవా సుజల స్రవంతి కావచ్చు. అటువంటి ప్రాజెక్టుల నిర్మాణానికి రూపకల్పన చేసింది ఆనాటి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారే. మాకు బాగా గుర్తుంది.

అధ్యక్షా, గోదావరి నదికి అనుసంధానంగా చాగలనాడు ప్రాజెక్టు విషయం మాకు బాగా గుర్తుంది. ఆనాడు శ్రీ జ్యోతుల నెహ్రూ గారు మా పార్టీలోని సహచర శాసనసభ్యుడే. ఆనాడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దగ్గరకు వచ్చి మా నియోజకవర్గానికి చాగలనాడు ఎత్తిపోతల పథకం కావాలని పట్టుబట్టి సాధించుకోలేదా? అదే విధంగా ఆనాడు మా సహచర శాసనసభ్యుడైన కృష్ణాజిల్లాకు చెందిన స్వర్గీయ శ్రీ దేవినేని వెంకటరమణ గారు ఈనాడు మన దగ్గర లేకపోయినా ఆనాడు ఆయన పట్టుబట్టి కృష్ణానదిపై వేదాద్రి ప్రాజెక్టు కావాలని సాధించుకున్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు టేలెండ్‌లో ఉన్న ప్రజానీకానికి నీరందించాలనే

ఉద్దేశంతో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణానికి రూపకల్పన చేయలేదా? అలాంటివన్నీ ఆనాటి తెలుగు దేశం పార్టీ హయాంలో చేశాం. శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో కూడా ఎన్నో ప్రాజెక్టులకు రూపకల్పన చేసింది వాస్తవమనే విషయాన్ని నేను ఈ సందర్భంగా మీద్వారా గౌరవ సభ్యులకు గుర్తుచేస్తున్నాను. ఆనాటి ముఖ్యోద్దేశం కూడా ఒకటే. కృష్ణానదికి పైభాగం నుంచి వస్తున్న వరద జలాలను రాయలసీమ ప్రాంతానికి తీసుకువెళ్లాలనే దృక్పథంతో ప్రాజెక్టుల నిర్మాణానికి రూపకల్పన చేసిన మాట వాస్తవం. కానీ ఇవాళ మనం ఒకసారి ఆలోచన చేయాల్సిన అవసరముంది. ఎందుకంటే, కృష్ణానది పైభాగాన నిర్మితమవుతోన్న ప్రాజెక్టులను మనం తీసుకున్నట్లైతే ఇప్పటికే మన రాష్ట్రానికి పైనున్న మహారాష్ట్ర కానివ్వండి, కర్ణాటక రాష్ట్రం కానివ్వండి చాలా ప్రాజెక్టుల నిర్మాణాన్ని ఆయా ప్రభుత్వాలు అక్రమంగా చేపట్టడం జరిగింది. కృష్ణానది దిగువనున్న నెట్టెంపాడు ప్రాజెక్టు కావచ్చు, బీమా ఎత్తిపోతల పథకం కావచ్చు, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం కావచ్చు, వెలిగొండ ప్రాజెక్టు కావచ్చు, ఎస్.ఎల్.బి.సి. కావచ్చు, చివరకు ఆల్మట్టి ప్రాజెక్టు కావచ్చు. ఈ ప్రాజెక్టులన్నీ కూడా కృష్ణానది పైన నిర్మించినవే. కృష్ణా నదికి సంబంధించి ఇన్ని ప్రాజెక్టుల నిర్మాణం వరద నీటిపైన ఆధారపడి మనం చేపట్టామో, ఆయా ప్రాజెక్టులకు నీటి లభ్యత తగ్గినమాట వాస్తవం కాదా అనే విషయంలో ఆలోచన చేయాలని నేను కోరుతున్నాను. ఇనాడున్న పరిస్థితుల్లో గోదావరి నదికి సంబంధించి మనం చూస్తున్నాం. నీటి లభ్యత లేనికారణంగా ప్రజానీకం ఇబ్బందులు పడుతున్న విషయం వాస్తవం కాదా అని అడుగుతున్నాను.

అధ్యక్షా, మా ప్రాంతం డెల్టా ప్రాంతం. గతంలో జూన్ మాసంలో మా ప్రాంతంలో నారుమళ్లు పోసేవాళ్లు మా పెద్దలు. జూన్ మాసం నుంచి, జూలై, ఆగష్టు, సెప్టెంబర్ మాసాలకు ఈనాడు ఈ రోజున నారుమళ్లు వేసే సమయం పొడిగించడం జరిగింది. అందుకు గల కారణం నీటి లభ్యతే. చివరకు సెప్టెంబర్ మాసమైనా సరే, ఈరోజున నారుమళ్లు వేసి, నాట్లు వేసుకునే పరిస్థితి దాపురించిన విషయం వాస్తవం కాదా అనే ఆలోచన చేయాలని నేను సభాముఖంగా కోరుతున్నాను. కృష్ణానది పైన ఉన్న ప్రాజెక్టులు ఏ విధంగా వరద నీటిపైన ఆధారపడి ఉన్న వాస్తవ పరిస్థితిని గమనించాలని కూడా కోరుతున్నాను. నీటి లభ్యత తగ్గిపోయిన వాస్తవాన్ని గౌరవ సభ్యులందరూ గుర్తించుకోవాల్సిన అవసరముంది. అదే విధంగా ప్రభుత్వాల గతపాలనను కూడా మనం చూడాలి. గత పది సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ పాలనను కూడా మనం చూశాం. కాంగ్రెస్ పార్టీ హయాంలో 2004వ సంవత్సరంలో ఎనిమిది ప్రాజెక్టులను రెండు సంవత్సరాల కాలంలో పూర్తిచేయాలని సంకల్పించింది. అదేవిధంగా పద్దెనిమిది సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని ఐదు సంవత్సరాల్లో పూర్తిచేయాలని సంకల్పించి మొత్తం 26 సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని రూ.42 వేల కోట్ల అంచనా వ్యయంతో ఆనాటి ప్రభుత్వం చేపట్టింది. ఆనాడు ఇదే సభలో గౌరవ ప్రతిపక్షపార్టీ నాయకుడిగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో ప్రాజెక్టులపైన విస్తృతమైన చర్చ జరిగింది. ఆనాటి ప్రభుత్వం అవలంబించిన ఇ.పి.సి. విధానం సరైంది కాదనే విషయాన్ని మేం చెప్పడం జరిగింది.

ఆనాటి సభలో ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారికి ప్రతిపక్షపార్టీ నాయకుడిగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఒక మాట చెప్పారు. మీరు ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో తీసుకోండని చెప్పడం జరిగింది.

...

ఆరోజు మీరు తీసుకున్న ఈపీసీ విధానం సరైంది కాదని మేమ చెప్పాం. ఆనాటి ముఖ్యమంత్రిగారితో ఆనాటి ప్రతిపక్ష నాయకులు చంద్రబాబునాయుడు గారు మీరు ప్రాధాన్యతా క్రమంలో తీసుకొని ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేయమని చెప్పారు. మన దగ్గరనున్న నిధుల లభ్యతనుబట్టి ప్రధాన్యతాక్రమంలో తీసుకోమన్నారు. ఆ ప్రకారం ప్రాజెక్టులను పూర్తి చేస్తే రాష్ట్రానికి ప్రయోజనమని చెప్పారు. ఈ విధంగా చేస్తున్న కారణంగా ఆర్థిక వనరుల లేమి కారణంతో ప్రాజెక్టులు పూర్తి కాని పరిస్థితి వస్తుందని చెబితే, లేదు మేము ఎక్కడాలేని విధంగా బ్రహ్మాండమైన ఈపీసీ విధానాన్ని తీసుకు వచ్చామన్నారు. అయిదు సంవత్సరాల కాలంలో ప్రాజెక్టు ఖరీదు ఒక్క రూపాయి కూడా పెరగకుండా ఏదైతే ఈపీసీ విధానంలో ఇచ్చామో అదే రేటుతో కలిసివస్తాయని చెప్పారు. ఈరోజు మీరు మాట్లాడుతున్న విధంగా చంద్రబాబు నాయుడు గారు ఆనాటి ముఖ్యమంత్రిగారితో ఒక మాట చెప్పారు. మీరు చెప్పినట్లే 8 ప్రాజెక్టులు రెండు సంవత్సరాల కాలంలోనూ, 18 ప్రాజెక్టుల్ని అయిదు సంవత్సరాల కాలంలో మీరు పూర్తి చేసినట్లైతే, ప్రతిపక్ష నాయకునిగా ఉన్న నేను ముఖ్యమంత్రి గారైన మీకు కచ్చితంగా సన్మానం చేస్తామని శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఆనాడు ప్రతిపక్ష నాయకునిగా చంద్రబాబునాయుడుగారు ఆ విధంగా ఈ సభలో చెప్పారు.

మీరు ప్రాజెక్టులు తీసుకున్న ఉద్దేశం మంచిదే కానీ మీరు నడుస్తోన్న దారి సరైనది కాదు కాబట్టి ఆలోచన చెయ్యాల్సిందిగా కోరారు. దయచేసి ఆలోచన చేయాలని చెప్పారు. వారొక మార్గం ఎంచుకున్నారు, ఆ మార్గం ఈపీసీ విధానం. ఆ విధానంలో ఎన్ని టెండర్స్ పిలిచారు, ఎన్ని పూర్తయ్యాయి అంటే దాదాపు 26 ప్రాజెక్టులకు గాను 86 ప్రాజెక్టులయ్యాయి, దాదాపు రూ.1.70వేల కోట్లు వెచ్చించారు. ఆ ప్రాజెక్టుల పరిస్థితి ఎందుకు అలా ఉందని కాని, ఆయా టెండర్స్, ప్రాజెక్టుల వివరాల్లోకి కాని నేను వెళ్లదలచుకోలేదు. నేను చెబుతున్న విషయమేమనగా ఆ రోజు చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగారితో మీరు ప్రాజెక్టులు నిర్మించండి, అనుకున్న సమయానికి పూర్తి చెయ్యండి తప్పకుండా మిమ్మల్ని అభినందిస్తామని చెప్పిన విషయాన్ని గుర్తుచేస్తున్నాను.

అదేవిధంగా ఈరోజున మనం గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమనగా నీటికోసం ఇబ్బందిపడే ప్రాంతాల గురించి ఆలోచించాలి. మీరు సభలో ప్రాజెక్టు గురించి కావచ్చు, నీటి లభ్యత గురించి కావచ్చు, నీటి వినియోగంపై కావచ్చు అన్నిటి గురించీ చర్చించవచ్చు కానీ మనం ఇక్కడ ఆలోచించాల్సిన విషయం ఒకటుంది. మనకు మన రాష్ట్ర ప్రయోజనాలు

ముఖ్యం. బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ వచ్చినపుడు మీరు కూడా అపోజిషన్‌లో ఉన్నారు. ప్రభుత్వం అఖిలపక్షం సమావేశం నిర్వహించినప్పుడు మీరు కూడా వెళ్లి చెప్పారు. ట్రైబ్యునల్ ముందు రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతమైన వాదనలు వినిపించడం లేదు, రాష్ట్రం నష్టపోయే పరిస్థితి వస్తోంది, రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలుగుతోంది అని చెప్పిన విషయాన్ని మీకు గుర్తుచేస్తున్నాను.

ఆ రోజు ప్రభుత్వంలో ఉన్న పెద్దలు, ప్రభుత్వంలో ఉన్న పాలకులు బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ ముందు ఏమి చెప్పారనేది ఒకసారి గమనించాలి. ఏ ప్రాజెక్ట్‌లనైతే వరదనీటి ఆధారంతో చివరి రాష్ట్రంగా ఉన్న మనం గతంలో ఉన్న ట్రైబ్యునల్ ద్వారా మనకున్న హక్కుల్ని వినియోగించుకొని వేల కోట్ల రూపాయలతో మనం తీసుకున్న ప్రాజెక్టులేమైతే ఉన్నాయో వాటిపై మనకు గల హక్కులను కోరమని, వాటిపై ఆనాడున్న మన ప్రభుత్వ విధానాన్ని ట్రైబ్యునల్ ముందు అప్పటి ప్రభుత్వం చెప్పిన మాట వాస్తవమా కాదా? మీరు వినిపిస్తున్న వాదనలతో రాష్ట్ర ప్రయోజనాలకు, రైతాంగ ప్రయోజనాలకు నష్టం కలుగుతుందని మేము చెప్పాం. దయచేసి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడే విధంగా వాదనలు వినిపించండని చెప్పాం. ఆనాటి పాలకులు వినకుండా ఒక విధానపరమైన నిర్ణయం తీసుకొని ఏదైతే వరద నీటిపై ఆధారపడి వేలకోట్ల రూపాయలు ఖర్చుపెట్టారో, అవి గాలేరు-నగరి కావచ్చు, హంద్రీ-నీవా కావచ్చు, ఎస్ఎల్‌బీసీ కావచ్చు లేదా వెలిగొండ ప్రాజెక్టు కావచ్చు. వాటన్నింటిపై హక్కులు కోరము అని చెప్పి ట్రైబ్యునల్ ముందు చెప్పిన మాట వాస్తవమా, కాదా అని ఆలోచన చేయాలని నేను కోరుతున్నాను.

ఆ రోజు ప్రతిపక్షంగా మా బాధ్యత మేము నిర్వహించాం. మీరు చేస్తున్నది తప్పు, మీ తప్పుడు విధానాలవల్ల ఈ రాష్ట్రం శాశ్వతంగా నష్టపోయే పరిస్థితి వస్తుందని చెప్పాం. చివరిగా బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ తీర్పు చూస్తే ఏం జరిగిందంటే ఆల్మట్టి డ్యాం 520మీటర్లు ఎత్తు పెంచుకోడానికి అనుమతులు ఇవ్వడం జరిగింది. వాటాల కేటాయింపులో వారు తిరిగి లెక్కలు రాసి మనకంటే ఎగువన ఉన్న రాష్ట్రాలకు ఎక్కువ వాటాలు ఇచ్చే విధంగా తీర్పు ఇవ్వగా ఈరోజున కూడా ఇంకా కోర్టులో వివాదం కొనసాగుతోన్న నేపథ్యాన్ని గుర్తుంచుకోవాలని కోరుతున్నాను. ఈ విషయాలు ఎందుకు చెబుతున్నానంటే మేము అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా రాష్ట్ర ప్రయోజనాలే మాకు ముఖ్యం కనుక, అధికారం ముఖ్యం కాదు, శాశ్వతం కాదు కనుక. మనకు రాష్ట్రం శాశ్వతం రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు శాశ్వతం. దానిని దృ ష్టిలో ఉంచుకొని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా మా బాధ్యతను మేము నిర్వహించామన్న విషయాన్ని సభద్వారా తమకు గుర్తుచేస్తున్నాను. కృష్ణానదిపై నీటి లభ్యత లేని పరిస్థితిని ఈ రోజున మనం చూస్తున్నాం. గోదావరిలో ఈనాటి లెక్కలు తీసుకున్నా దాదాపు మూడువేల టిఎంసీల నీరు సముద్రం పాలవుతోంది. అటువంటి పరిస్థితుల్లో ఆ నీటిని కృష్ణానదికి అనుసంధానం చేసి ఆ విధంగా శ్రీశైలం జలాశయంలోని మిగులు జలాలను రాయలసీమకు

వినియోగించుకోవాలని ఆలోచన చేయడం ప్రభుత్వం చేసిన తప్పా? గతంలో ఉన్న పాలకులు చాలా ప్రయత్నాలు చేశారు. ఒకవైపు పోలవరం, రెండవవైపు దుమ్ముగూడెం, నాగార్జునసాగర్ టేల్‌పాండ్ తీసుకున్నారు. ఎందుకు తీసుకున్నారు? దేనికోసం తీసుకోవడం జరిగింది? ఉమ్మడి రాష్ట్రంలో గోదావరిమీద ప్రాణహిత–చేవెళ్ల తీసుకున్నారు. అంటే పోలవరం ఉన్నప్పుడు దుమ్ముగూడెం ఇందిరా సాగర్ ఎందుకు తీసుకున్నారు? దేనికోసం టెండర్స్ పిలిచారు? మొబిలైజేషన్ అడ్వాన్స్ ఎందుకోసం ఇచ్చారంటే మీ ఉద్దేశాల్ని తప్పుపట్టమని మమ్మల్ని చెప్పమంటారా? ఈరోజు నా విజ్ఞప్తి ఏమనగా పోలవరం అనేది కొంత సమయం పట్టే ప్రాజెక్టు కాబట్టి దానిని దృష్టిలో ఉంచుకున్నప్పుడు రకరకాల ప్రాజెక్టులు గురించి ఆనాటి ప్రభుత్వాలు ప్రపోజ్ చేశాయి. మూడువేల టిఎంసీల నీరు సముద్రంలోకి వృథాగా పోకుండా నిల్వ చేయడానికి పోలవరం ప్రాజెక్టు పూర్తవడానికి 2018వరకు సమయం ఉంది.

కాబట్టి ఈలోపు పట్టిసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా కృష్ణా నదికి అనుసంధానం చేస్తూ వరదల ద్వారా వచ్చే 80టిఎంసీల నీటిని కృష్ణానదికి తరలించి వాటిద్వారా వచ్చే నీరు ఏదైతే మనకు మిగులు జలాలుంటాయో వాటిని రాయలసీమ ప్రాంత ప్రజలకు అందించాలన్నది ప్రభుత్వ దృక్పథం అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఈమధ్య కాలంలో చిత్తూరు జిల్లాలోని పల్లెలకు వెళ్లాను. అక్కడ 1600 నుండి 1700 అడుగుల వరకు భూగర్భ జలాలు అడుగంటిన విషయాన్ని చూశాను.

అనంతపురం జిల్లాలో ప్రభుత్వం లిఫ్ట్‌చేసి 17 టిఎంసీల వరకు ఇచ్చారు. నాకు తెలిసి 45గ్రామాల్లో 95 చెరువులలో నీటిని నింపడం జరిగింది. దానిద్వారా ఆ ప్రాంతంలో ఉన్న రైతులకు ప్రయోజనం కలిగించలేదా? అందులో తప్పేమిటో నాకు అర్థం కాలేదు. వరద నీటిని రాయలసీమ ప్రాంతానికి వినియోగించుకుంటే తప్పేంటి? మన ప్రతిపక్ష నాయకులు మొన్న మాట్లాడుతూ 16వ తారీకున కడుగుతాను అన్నారు. ఏమి కడుగుతారు? అధ్యక్షా, మీరొక డాక్టరు, ప్రాణాపాయంతో ప్రాణం పోతుందని మీ దగ్గరకు వచ్చిన రోగికి మీరేమి చేస్తారంటే వైద్యం చేసి ప్రాణం రక్షిస్తారు. ఈరోజు రాయలసీమ ప్రాంతంలో మాకున్న సమాచారం ప్రకారం అత్యల్ప వర్షపాతం ఉంది. దాహంతో కటకటలాడుతున్న జిల్లాలకు నీరు ఇవ్వకూడదంటారా మీరు?

(ఈ దశలో ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

ఈ రోజు ఆ జిల్లాలలో నోరులేని పశువులు కూడా నీటికోసం అల్లాడుతున్న పరిస్థితి ఉంది. అటువంటి ప్రాంతాలకు నీటిని తీసుకెళ్లేందుకు మీరు (ప్రతిపక్ష పార్టీ సభ్యులనుద్దేశించి) వ్యతిరేకమా? పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ గురించి ఒకమాట చెప్పాల్సి ఉంది. ఆనాటి సభలో నేను కూడా అప్పటి ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేశాను. ఒక నిపుణుల కమిటీని వెయ్యమని కోరాను. వరద నీటిపై గానీ, మరేదైనా గానీ నిపుణుల కమిటీతో లెక్కలు వేయమని

కోరాను. అంతే తప్ప మరొకటి కాదు. ఇది సభలో ఉన్న రికార్డు కూడా. ఈ ప్రభుత్వం శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఎన్ని టిఎంసీల నీటిని పోతిరెడ్డిపాడు ద్వారా సోమశిల వరకు తీసుకువెళ్లారో ఒకసారి ప్రతిపక్షాలవారి గుండెమీద చెయ్యివేసుకొని చెప్పమనండి. కృష్ణానదిలో వరద వచ్చిన సమయంలో వరదనీటిని తీసుకువెళ్లాం, జగన్మోహన్‌రెడ్డి నియోజకవర్గానికి కూడా నీరు వచ్చిందని, ఆ ప్రాంతంలోని రైతాంగానికి కూడా నీరిచ్చామని అక్కడి ప్రజలే చెప్పారు. ఈ ప్రభుత్వ తపనను ఎందుకు అర్థం చేసుకోలేకపోతున్నారని తమ ద్వారా గౌరవ ప్రతిపక్ష నాయకులను అడుగుతున్నాను.

...

ఈ ప్రభుత్వం యొక్క సంకల్పాన్ని ఎందుకు తప్పు పడుతున్నారని అడుగుతున్నాను. కృష్ణా నదిలో వరదల సమయంలో నీళ్లు వెళ్తున్నప్పుడు ఆ నీటిని తీసుకెళ్లి ఆ ప్రాజెక్టుల ద్వారా తెలుగుగంగకో, సోమశిలకో, కడపకో, కర్నూలుకో, అనంతపూరుకో నీళ్లిస్తే వాళ్లెందుకు దానిని సమర్థించలేకపోతున్నారు? మరి ఇందులో వాళ్ల రాజకీయ దృక్పథం చూస్తుంటే వాళ్ల పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు. అలా వుంది వాళ్ల మానసికమైన పరిస్థితి.

ఇందాక మిమ్మల్ని ఒకటే కోరాను. అక్కడ ''దాహమో – నీళ్లో'' అని అక్కడి ప్రజలు అల్లాడుతున్నారు. ఇవాళ ఆ ప్రాంతంలో కరవు పరిస్థితులున్నాయి. కరవురహిత ప్రాంతంగా ఆ ప్రాంతాన్ని మార్చాలనే దృక్పథంతో వరద నీటిని తరలించే ప్రయత్నం చేసి, దాని ద్వారా శ్రీశైలం నుంచి ఆ ప్రాంతంలో ఉన్న రైతాంగానికి నీళ్లిచ్చేవిధంగా ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

అధ్యక్షా, ఇవాళ గోదావరి నుంచి 3,000 టి.ఎం.సి.ల నీళ్లు సముద్రంలోకి కలిసిపోతన్నాయి. కానీ ఈ పట్టిసీమ ఎత్తిపోతల ద్వారా తీసుకున్న నీళ్లు రోజుకు ఒక టి.ఎం.సి. కన్నా తక్కువ. ఇవాళ ప్రతిపక్షం వాళ్లు గోదావరి డెల్టా ప్రాంతంలో ఉన్న రైతాంగానికి అనవసర భయాందోళనలను రేకెత్తించే ప్రయత్నం చేస్తున్నారు. దయచేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీవాళ్లకి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే ఇవాళ రాజకీయపరమైన ప్రయోజనాల కోసం గోదావరి జిల్లాల్లో ఉన్న రైతాంగానికి లేనిపోని అపోహలు కల్పించి, భయాందోళనలను రేకెత్తించే ప్రయత్నం చేయటం ఎంతవరకు సబబు అని ప్రశ్నిస్తున్నాను.

ఏ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ను పెట్టినా గోదావరి జిల్లా రైతాంగానిదే ప్రథమ హక్కు. వాళ్ల ప్రథమ హక్కుకు భంగం కలుగకుండా ఏదైతే వరదనీరు వెళ్తూ ఉంటుందో, ఆ వరద నీటిని కృష్ణా నదికి తరలించే విధంగా చేయటం, ఆ దృక్పథంతోనే ప్రభుత్వం ఈ పట్టిసీమ ప్రాజెక్టును చేపట్టిందనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

MR. SPEAKER: Please conclude.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్(పొన్నూరు): అధ్యక్షా, ఈ పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా 80 టి.ఎం.సి.ల నీటిని కృష్ణానదికి తరలించాలనేది ప్రభుత్వ దృక్పథం. మరి ఎందుకు చిత్ర విచిత్రమైన ఆలోచనలు చేస్తున్నారు? గోదావరి నదిలో వరద వస్తుంది, కృష్ణా నదిలో వరద వస్తుందని అంటున్నారు. కృష్ణా నదికి వరద వచ్చినప్పుడు గోదావరికి రాదు. గోదావరికి వరద వచ్చినప్పుడు కృష్ణా నదికి రాదు. ఒకవేళ రెండు నదులలో వరద వస్తే ఎవరైనా లిఫ్ట్ ఆపరేట్ చేస్తారా? ఎందుకు లేనిపోని అపోహలు కల్పించే ప్రయత్నం చేస్తున్నారో ఒక్కసారి ఆలోచించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ఇంకో విషయం. మనందరికీ తెలుసు. పోలవరం ప్రాజెక్టు పూర్తి కాలేదు. కానీ పోలవరం కాలువ పనులు 70 శాతం వరకు దాదాపుగా పూర్తయ్యాయి. ఇంకా 30 శాతం పూర్తి కావలసి ఉన్నాయి. పోలవరం కాలువను కూడా వినియోగంలోకి తేవాలనేది ప్రభుత్వం యొక్క దృక్పథం. (ప్రతిపక్ష సభ్యులు శ్రీ భూమా నాగిరెడ్డిగారు కోర్టులో ఉంది, దానికి సంబంధించి చెప్పండి అని మైకు లేకుండా అన్నారు) ఏంటి అంత ఖచ్చితంగా చెబుతున్నారు. మీరే వేయించారా ఏంటి?

అధ్యక్షా, మేం కూడా పోలవరం కాలువ మీద వెళ్లాం. పోలవరం కాలువను చాలామంది చూసే ఉంటారు. వేల కోట్లు ఖర్చుపెట్టి కాలువను తెచ్చారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి కాలేదు. ఇవాళ పట్టిసీమను వినియోగించుకుని 6 కిలో మీటర్లు పైపులైన్ ద్వారా పోలవరం కుడి కాలువలో నీళ్లు పోస్తే, కృష్ణా నది వరకూ నీళ్లు తీసుకెళ్లటానికి ఆస్కారం ఉంటే, అది ఎలా తప్పు అవుతుంది? ఇప్పుడు పోలవరం కాలువను వినియోగించుకునే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుంది. పోలవరం కాలువను వినియోగించుకోవడమే కాదు, ఈ ప్రాజెక్టు ద్వారా పోలవరం కాలువకు దగ్గర్లో ఉన్న దాదాపు లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే విధంగా ప్రభుత్వం రూపకల్పన చేసింది. ఎందుకంటే విశాలమైన దృక్పథంతో ఈ ప్రాజెక్టుని చేపట్టడం జరిగిందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. దయచేసి గౌరవ ప్రతిపక్షాన్ని నేను కోరేదేమంటే ప్రతీ అంశాన్ని రాజకీయం చేయకండి. రాజకీయం చేయడానికి ఐదు సంవత్సరాలు సమయం ఉంది. ఎవరు అధికారంలో ఉండాలి, ఎవరు ప్రతిపక్షంలో ఉండాలన్నది ప్రజలు నిర్ణయించారు. మళ్లీ ఐదు సంవత్సరాల తర్వాత ఎన్నికలు వస్తాయి. అప్పుడు రాజకీయాల గురించి మాట్లాడుకోవచ్చు. చాలా సమయం ఉంది. కానీ ఇవాళ మనమందరం మాట్లాడుకోవల్సింది ఒకటే. ఈ రాష్ట్రం యొక్క నీటి మీద, నీటి వినియోగం మీద మన హక్కుల గురించి, మన హక్కులను కాపాడటం గురించి మాట్లాడుకోవాలి. మనకు ఎగువన ఉన్న రాష్ట్రాలు మన హక్కులను హరించేవిధంగా, మనకున్న హక్కులను కొల్లగొట్టేవిధంగా ఇవాళ చేస్తున్నాయి. వాటిని ఉమ్మడిగా అందరం కలిసి ఈ సభ మొత్తం, ఈ రాష్ట్రం మొత్తం ఈ అంశాలపై ఏకగ్రీవంగా ఉండి, ఏకాభిప్రాయంతో ఉండి, మేమందరం కూడా కలిసి ఉన్నాం, మాకు మా రాష్ట్రం ముఖ్యమని చెప్పేవిధంగా ముందుకు

రావల్సిన సమయమిది అని చెప్పి మీకందరుకూ విజ్ఞప్తి చేస్తున్నాను. (మైకు కట్ చేయబడింది).

MR. SPEAKER: Last sentence please conclude.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్(పొన్నూరు): అధ్యక్షా, ఎగువ రాష్ట్రాలైన కర్నాటక, మహారాష్ట్రలను గుర్తుంచుకోవాలి. పైనున్న రాష్ట్రాలకు సంబంధించి, వాళ్ల హక్కులు వచ్చినప్పుడు, ఆ హక్కుల కోసం వాళ్లందరూ కలిసి ఏవిధంగా నడుచుకుంటారో చూడవలసిన అవసరం ఉంది. కొన్ని ప్రాజెక్టులు ముఖ్యంగా కృష్ణా, గోదావరి నదులకు కొన్ని ప్రాజెక్టులను అనుసంధానం చేసేటప్పుడు బయటి రాష్ట్రాలు కూడా మనవైపు చూస్తుంటాయి. కాబట్టి మనం మాట్లాడే ప్రతీ అంశం కూడా ఎగువ రాష్ట్రాలకు, పక్కనున్న రాష్ట్రాలకు ఊతమిచ్చే విధంగా, మన రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగించే విధంగా కాకుండా మన రాష్ట్ర రైతాంగానికి మేలు చేకూర్చేలా వుండేందుకు సహకరించాలని దయచేసి ప్రతిపక్షాన్ని కోరుతున్నాను.

(ఇంతలో వైఎస్సార్సీపీ సభ్యులు శ్రీమతి ఆర్.కె.రోజా మరియు ఇతర సభ్యులు మైకు లేకుండా మాట్లాడుతూ భంగం కలిగించేలా చూడాలంట తెలుగు నేర్చుకోండి, షేమ్ షేమ్ అని అన్నారు)

MR. SPEAKER: Please conclude.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్(పొన్నూరు): అధ్యక్షా, ఇవాళ ప్రతిపక్షంగా మీ బాధ్యతను గుర్తుంచుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రాష్ట్ర ప్రయోజనాల్ని, రైతాంగం యొక్క ప్రయోజనాల్ని కాపాడాలని మీరు భావిస్తే, రాజకీయాల్ని పక్కన పెట్టండి. ఇవాళ అయినా రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమని అనుకున్నప్పుడు మంత్రిగారున్నారు, మీకు సందేహాలుంటే తీర్చుకోవచ్చు. దీన్ని ఒక వివాదంగా చూపి, బయటి రాష్ట్రాల ముందు మనం తలదించుకునే విధంగా కాకుండా, మన రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగే విధంగా మాట్లాడవద్దు అని చెప్పి గౌరవ ప్రతిపక్ష నాయకుడితో సహా, గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

MR. SPEAKER: Please conclude.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్(పొన్నూరు): అధ్యక్షా, ఈ ప్రాజెక్టులో స్పష్టంగా లక్ష్యాలు నిర్దేశించబడ్డాయి. ఒక సంవత్సర కాలంలో పూర్తిచేసి నీళ్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యం. దీన్ని పూర్తిచేయాలనే ఉద్దేశంతో, దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం పారదర్శకంగా ముందుకుపోవాలని నిర్ణయం తీసుకుంది. కాబట్టి నేను కోరేది ఒక్కటే. హంద్రీనీవా కావొచ్చు, గాలేరు-నగరి కావొచ్చు, ఒంగోలులో వెనుకబడి ఉన్న వెలిగొండ ప్రాజెక్టు కావొచ్చు, ఇటువంటి ప్రాజెక్టులన్నిటినీ మనం పూర్తి చేసుకోవాలంటే, గోదావరి, కృష్ణా నదుల అనుసంధానం ద్వారానే అవి సాధ్యమవుతాయి. ఆ లక్ష్యాలను సాధించాలనే ఉద్దేశంతో పట్టిసీమ ప్రాజెక్టును చేపట్టడం

జరిగింది. దయచేసి నేను చేతులు జోడించి జగన్మోహన్‌రెడ్డిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలుగకుండా, ఈ రాష్ట్ర రైతాంగానికి, ప్రయోజనాలకు, హక్కులకు భంగం కలిగించే విధంగా మీరు ప్రవర్తించవద్దు. మీరు ఏం మాట్లాడినా ఈ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంకల్పం ఏదైతే నదుల అనుసంధానం తీసుకుని ప్రభుత్వం ముందుకు వెళ్తుందో దానికి తోడ్పాటునందించే విధంగా మీరు ముందుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నాను. గోదావరి డెల్టా ప్రాంతంలో ఉన్న రైతాంగానికి ప్రతిపక్ష సభ్యులు కానివ్వండి, కొంతమంది రైతు సంఘాలు కానివ్వండి, అక్కడికి వెళ్లి కొన్ని అపోహలు సృష్టించే ప్రయత్నం, భయాందోళనలు కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. కాబట్టి ప్రభుత్వానికి కూడా విజ్ఞప్తి చేసేది ఒక్కటే. మీరు ఏ రూల్స్ ఫ్రేం చేసినా దానిలో మొట్టమొదటి ప్రాధాన్యత గోదావరి డెల్టాలో ఉన్న రైతులకు చెందే విధంగా ఇవ్వండి. ఏదైతే వరద నీరు సముద్రంలో కలుస్తుందో, ఆ 3,000 టి.ఎం.సీల నీటిని వినియోగించుకునే విధంగా ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలివ్వాలని కోరుతున్నాను. నాకీ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకొంటున్నాను. జైహింద్.

...

మిస్టర్ స్పీకర్ః అనౌన్స్‌మెంట్.

## అనౌన్స్‌మెంట్

ఈరోజు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి 115వ జయంతి.

దీక్షలోనే కాదు, కర్తవ్యదీక్షలో కూడా శ్రీ పొట్టి శ్రీరాములు గారు ఘనమైన వ్యక్తి. తెలుగువాడి ఐక్యత కొరకు ప్రాణాలర్పించిన శక్తి. సత్యాన్ని, అహింసను ఆరాధించిన ప్రేమ మూర్తి. దరిద్ర నారాయణుల ఉన్నతికి అంకితమైన మహానుభావుడు. చాలా మందికి ఆయన ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన వ్యక్తిగానే గుర్తుండిపోయారు. కానీ ఆయన దళిత జనోద్ధరణ కోసం తన జీవితంలో పలుమార్లు నిరాహార దీక్షలు చేసి, వారి అభ్యున్నతిని కాంక్షించిన గొప్ప వ్యక్తి. గుజరాత్, రాజపూర్‌లో, ఏ.పీ.లోని కొమరవోలులో పునర్నిర్మాణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నెల్లూరు జిల్లాలో చరఖా వ్యాప్తికి కృషి చేశారు. కులమతాల పట్టింపులు లేకుండా ఎవరి ఇంటిలోనైనా భోజనం చేసేవారు. 1946లో నెల్లూరు మూలపేటలోని శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆలయంలో దళితుల ప్రవేశం కోసం నిరాహార దీక్ష చేసి, విజయం సాధించారు. దీనజనోద్ధరణ కోసం, వారి శాసనాలకోసం మరోసారి నిరాహారదీక్ష చేసి మద్రాస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. మద్రాసు ప్రావిన్సులోని అన్ని దేవాలయాల్లో, దళితులకు ప్రవేశం కల్పించాలని శ్రీ పొట్టి శ్రీరాములు గారు మరొకసారి దీక్ష చేశారు. జీవితం చివరి దశలో నెల్లూరులో ఉంటూ దళిత జనోద్ధరణకు కృషి చేశారు. దీని గురించిన నినాదాలను అట్టలపై రాసి,

మెడకు వ్రేలాడేసుకుని ప్రచారం చేశారు. కాళ్ళకు చెప్పులు, తలకు గొడుగు లేకుండా, మండుటెండలో తిరుగుతూ ప్రచారం చేసే అయన్ను పిచ్చివాడనేవారు. ఆ పిచ్చివాడే ఆంధ్రుల చిరకాల స్వప్నమైన ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించేందుకు మరో త్యాగానికి పూనుకుని అమరజీవి అయ్యారు. అలాంటి అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి జయంతి సందర్భంగా ఈ సభ వారికి ఘనమైన నివాళి అర్పించుకుంటుంది.

మిస్టర్ స్పీకర్ః శ్రీ విశ్వేశ్వర రెడ్డి గారూ.

శ్రీ వై.విశ్వేశ్వర రెడ్డి (ఉరవకొండ) ః అధ్యక్షా, ఈరోజు శాసనసభలో ఒక మంచి చర్చ జరుగుతోంది. రాష్ట్రమంతా చాలా తీవ్రమైన కరువు వచ్చి, 500 మండలాలకు పైగా మైనస్ రెయిన్‌ఫాల్ ఉన్న సందర్భంలో, రాష్ట్రంలో నదుల అనుసంధానం గురించి చర్చించడం చాలా అవసరమైన విషయం. అదేవిధంగా ఈ నదుల అనుసంధానానికి విఘాతం కలిగించేటువంటి పట్టిసీమ ప్రాజెక్టు గురించి ఈరోజు ప్రధానమైన చర్చచేయడమనేది చాలా సంతోషం. (అధికార పక్ష సభ్యులచే సభకు అంతరాయం) ఈరోజు రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలు చాలా దారుణమైన పరి స్థితుల్లో, నిత్య కరువులతో అల్లాడే ప్రాంతాలు. అదే సందర్భంలో మరికొన్ని ప్రాంతాల్లో చారిత్రాత్మకంగా కొన్ని వందల సంవత్సరాల నుంచి కూడా ఇరిగేషన్ సౌకర్యాలు అభివృద్ధి కావ డం, భిన్నమైన పరిస్థితుల్లో కొన్ని ప్రాంతాల్లో విపరీతమైన వెనుకబాటుతనం, మరికొన్ని ప్రాంతాల్లో అభివృద్ధి అనేటువంటిది మన ముందు స్పష్టంగా కనిపిస్తోంది.

రాష్ట్రంలో ఈరోజు వరదల వల్ల వందల కోట్ల రూపాయల నష్టం ఒకవైపు, కరువు వల్ల కూడా వందల, వేల కోట్లరూపాయల నష్టం మరోవైపు జరుగుతున్న పరిస్థితి మన కళ్ళముందు ఉంది. ఈ సందర్భంలో నీటి కొరత ఉన్న ప్రాంతాలకు నీటిని మళ్ళించాల్సిన అవసరముంది. ముఖ్యంగా ఇప్పటికే యుటిలైజేషన్ దాదాపుగా ఉన్న కృష్ణా నదికి, గోదావరి వరద నీరు అందించాలన్నది అందరు కూడా అంగీకరిస్తున్న విషయమే. దీనిలో ఎలాంటి వివాదం లేదు. కొన్ని దశాబ్దాలుగా జరుగుతున్న చర్చ. కొన్ని దశాబ్దాలుగా ఈ ప్రతిపాదనలు కూడా ఉన్నటు వంటి మాట కూడా వాస్తవమే.

అయితే, ఈరోజు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం సరైనటువంటి పరిష్కారమనేది ఈ రాష్ట్రంలో అందరూ కూడా అంగీకరించాల్సిన విషయమే. పోలవరం ప్రాజెక్టు ద్వారా నదుల అను సంధానం చేయగలిగితే, ఈ రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో కూడా నీటి సౌకర్యం కల్పించడానికి, అభి వృద్ధి జరగడానికీ అవకాశం ఉంటుదనేది అందరం కూడా అంగీకరించాం. అందుకనే పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి, గోదావరి ట్రైబ్యునల్‌కు సంబంధించిన సుదీర్ఘమైన చర్చ జరగడం, అనేక రాష్ట్రాలు కూడా అంగీకారానికి రావడం ఇదంతా కూడా చాలా కాలం పట్టింది. ఎప్పుడో, 1960లో శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారు ప్రతిపాదిస్తే, పోలవరం ప్రాజెక్టు అనుమతులు

తెచ్చుకోవడానికే ఎన్నో దశాబ్దాలు పట్టింది. ఈరోజు పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన టువంటివన్నీ కూడా రావడం జరిగింది. భూసేకరణ, పునరావాసం, ప్రాజెక్టుకు సంబంధించిన పనులు, ఇవన్నీ కూడా కలిపి దాదాపు రూ.16,010కోట్లు శాంక్షన్స్ రావడం జరిగింది. దాదాపు రూ.9412కోట్ల పనులకు అగ్రిమెంట్ కూడా కుదుర్చుకోవడం జరిగింది. ఇప్పటికే దాదాపు రూ.5000 కోట్లు ఖర్చు పెట్టడం కూడా జరిగింది. ఈ సందర్భంలో నదుల అనుసంధానం గురించి మాట్లాడుతున్నారు.

నదుల అనుసంధానం గురించి ఇంత ఆలస్యంగానైనా తెలుగుదేశం వాళ్ళు మాట్లాడడం సంతోషకరమే. అయితే మీరు అధికారంలో ఉన్న 9 సంవత్సరాల కాలంలో, పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి మీరు ఏమి చేశారనేది ఈ సందర్భంగా ప్రశ్నించుకోవాల్సిన అవసరముంది. (అధికార పక్ష సభ్యులచే సభకు అంతరాయం) ఈరోజైనా సరే, ఇన్ని శాంక్షన్స్ వచ్చిన తరువాతైనా సరే, రాష్ట్ర విభజన తరువాత, కేంద్రం పోలవరం ప్రాజెక్టును ఒక జాతీయ ప్రాజెక్టుగా గుర్తించిన తరువాత, ఇప్పుడైనా సరే మీ బాధ్యతను గుర్తెరుగుతారా అని నేను అడు గుతున్నాను. 9 సంవత్సరాల కాలంలో ఏమీ చేయలేకపోయారు. (అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు) కనీసం ఇప్పుడైనా సరే, పోలవరం ప్రాజెక్టును కేంద్రం ఒక జాతీయ ప్రాజెక్టుగా గుర్తించిన తరువాత, స్వర్గీయ శ్రీ రాజశేఖర రెడ్డి గారి హయాములో దాదాపు రూ.4000కోట్లకు పైన ఖర్చు పెట్టి, ఇప్పటికే రూ.5000కోట్లు ఖర్చు పెట్టేసిన పోలవరం ప్రాజెక్టుని పూర్తి చేయడానికి కేంద్ర ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకురావలసిన సందర్భంలో అన్ని పార్టీలను కలుపుకొని ముందుకు పోవలసిన సందర్భంలో పోలవరం ఉనికికే ఒక ప్రమాదం తెచ్చే అడుగుల్ని ఈరోజు ప్రభుత్వం వేస్తోందని స్పష్టంగా చెప్పదలచుకున్నాను. (అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం).

పట్టిసీమ ప్రాజెక్టు గురించి చెబుతూ ఉన్నారు. పట్టిసీమ ప్రాజెక్టుకు ఎన్ని పార్టీలు ఈ రాష్ట్రంలో సపోర్టు చేస్తున్నాయని అడుగుతున్నాను. మమ్మల్ని వదిలిపెట్టండి. మేము ప్రధాన ప్రతి పక్ష పార్టీ కాబట్టి, మమ్మల్ని మీరు నిందించవచ్చు. మా పార్టీ కాకుండా, ఈ రాష్ట్రంలో ఏ ఒక్క పార్టీ అయినా, ఏ ఒక్క రైతు సంఘమైనా ఈ పట్టిసీమ ప్రాజెక్టు వల్ల ఈ రాష్ట్రంలో నదుల అను సంధానం జరుగుతుందనీ, కృష్ణా డెల్టా ఆయకట్టు స్థిరత్వం కలుగుతుందని గానీ, రాయలసీ మకు ప్రయోజనం కలుగుతుందని గానీ, ఎవరైనా మాట్లాడుతున్నారా? ఒక్క తెలుగుదేశం పార్టీ తప్ప. (అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం) ఎందుకంటే, ఈరోజు పట్టిసీమ ప్రాజెక్టును రూ.1300కోట్లతో ప్రారంభిస్తున్నారు. వెంటనే దాదాపు 22 శాతం ఎక్సెస్ రేట్లకు పట్టిసీమ ప్రాజె క్టును చేపడుతున్నారు. పట్టిసీమ ప్రాజెక్టుకు సంబంధించి, ఎక్స్‌పర్ట్సనీ, ఇరిగేషన్ ఇంజనీర్లనీ, ఎవ్వరిని అడిగినా కూడా ఇవన్నీ కూడా బూస్టెడ్ రేట్లని చెప్తున్నారు. ఇంత అవసరం లేదని స్పష్టంగా చెప్తున్నారు. తీవ్రమైన ఆర్థిక పరిస్థితులు ఎదుర్కొంటున్నామని ఆర్థిక మంత్రిగారు, ముఖ్యమంత్రి గారు పదే, పదే చెబుతూ ఉన్నారు. కూర్చోనే పరిస్థితులు లేవని కూడా పదే పదే

చెబుతూ ఉంటారు. జీతాలు ఇవ్వడానికి డబ్బులు కూడా లేవని చెబుతూ ఉంటారు. ఈ సందర్భంలో రూ.1300 కోట్లు ఖర్చుపెట్టి, 22 శాతం ఎక్సెస్ రేట్లతో, అదికూడా ఏదో గూడు పుఠాని చేసినట్లుగా....

(అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

రెండు సంస్థలు మాత్రమే టెండర్లు వేసి, హడావిడిగా..

(నీటిపారుదల శాఖామాత్యులు శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు గారు తమకు సమాధానం చెప్పేందుకు అవకాశమివ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరారు.)

డిసెంబరు 15వ తేదీ సమావేశం జరిగితే, జనవరి 1వ తేదీ...

(మైకు కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ : ఎస్.. మినిస్టర్ గారూ.

...

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు (మైలవరం): అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా పట్టిసీమ లిఫ్ట్ ఇరిగేషన్ చాలా పారదర్శకంగా ఓపెన్ టెండర్ల ద్వారా ఆన్‌లైన్‌లో జగన్మోహన్ రెడ్డి గారితోసహా అందరూ పోటీలో పాల్గొనే విధంగా టెండర్లను పిలిచాం.

(ట్రెజరీబెంచెస్ నుంచి హర్షధ్వానాలు)

దీనికి గాను ఎల్ అండ్ టి సంస్థ 28.9 శాతం, ఎంఈఎల్ కంపెని 21.9 శాతం కోట్ చేశారు. మొబిలైజేషన్ అడ్వాన్సు లేదనే ఒక నిబంధన అందులో పెట్టాం మరియు అనుకున్న సంవత్సరంలోపు చేస్తేనే 16.9 శాతం కట్టడం పూర్తి చేయకుంటే కట్టే పరిస్థితి లేదనే విషయాన్ని సభాముఖంగా మీ ద్వారా రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తున్నాను.

శ్రీ వై.విశ్వేశ్వర రెడ్డి(ఉరవకొండ) : అధ్యక్షా, రూ.1,300 కోట్లతో పట్టిసీమ ప్రాజెక్టు పనులు ప్రారంభించడానికి ఆగమేఘాలపై అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్స్ ఇచ్చారు.

(మైక్ కట్ చేయబడింది)

(ఈ సందర్భంలో సభా నాయకుడు తాను మాట్లాడడానికి అవకాశం కల్పించాలని సభాపతిని కోరసాగారు)

MR.SPEAKER: Chief Minister Garu.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (కుప్పం) ః అధ్యక్షా, గౌరవసభ్యుడు విశ్వేశ్వర రెడ్డి గారు అనంతపురం జిల్లా నుంచి వచ్చారు. ఈ సంవత్సరం మొట్టమొదటిసారిగా హంద్రీ-నీవా నుంచి 16.5 టీఎంసీ అనంతపురం జిల్లాకు, కొద్దిగా కర్నూలు జిల్లాకు, తాడిపత్రికి కూడా 1.5 టీఎంసీలు ఇచ్చాం. 20,000 బోర్‌వెల్స్ రీచార్జ్ అయ్యాయి.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

చివరకు పులివెందులలో చీని చెట్లు పూర్తిగా ఎండిపోయాయని సమాచారం వస్తే రెండు టీఎంసీ నీరు ఇచ్చి చీని చెట్లను పూర్తిగా కాపాడాం. మదనపల్లి, పుంగనూరు, చిత్తూరు ప్రదేశాలలో గ్రౌండ్‌వాటర్ ఉంది కాని త్రాగడానికి నీరు రాని పరిస్థితి ఉంది. ఎన్ని వందల కోట్లు నిధులు ఖర్చు అయినా పరవాలేదని, రెండు రోజులకొకసారి త్రాగునీటిని అందివ్వలేని పరిస్థితి ఉంది. ఇటీవల నేను కుప్పంకు వెళ్ళినపుడు, ఆ ప్రదేశంలో నీరు లేదని, ప్రజలకు సమాధానం ఏం చెబుతారోనని ఈ సభలో ఉండే సభ్యులు అధైర్యపడ్డారు. పోలవరం ప్రాజెక్ట్ రావాలని, ఎన్‌డీఏ కూటమితో పనిచేసి ఆ ప్రాజెక్ట్‌ను తప్పకుండా పూర్తిచేస్తామని, దానిలో అనుమానం, రాజీ లేదని తెలియజేస్తున్నాను. అదేవిధంగా కుడికాలువ పనులు పూర్తి అవుతున్నాయి, కాని నిధులు లేవు. రూ1,300 కోట్లు పట్టిసీమ ద్వారా పూర్తి చేస్తే, ఈ నాలుగు సంవత్సరాలు నీరు తీసుకొని, అటు గండికోట నుంచి ఇటు మదనపల్లి వరకు హంద్రీ-నీవా ద్వారా నీరు ఇస్తే ఆయా ప్రాంతాలలో భూగర్భజలాలు పెరిగి, త్రాగడానికి, పంటలు వేసుకోడానికి అవకాశం ఉంటుంది. రూ.1,300 కోట్లు ఖర్చుపెడితే ఎన్నో వేల కోట్లు ఆదాయం multifarriouse effectలో వస్తుంది. దీనివల్ల పంటలు బాగా పండి రైతులకు చాలా లాభాలు వస్తాయి. మీ (ప్రతిపక్ష పార్టీ సభ్యులనుద్దేశించి) మాదిరిగా జలయజ్ఞాన్ని ధనయజ్ఞంగా చేసే సమస్య లేదు.

(ట్రెజరీబెంచెస్ నుంచి హర్షధ్వానాలు)

అవినీతిపరులకు 'చండశాసనుడు' గా ఉంటాను తప్ప ఎవరినీ ఉపేక్షించే సమస్య లేదు. వీటిని మీరు (ప్రతిపక్ష పార్టీ సభ్యులనుద్దేశించి) గుర్తుపెట్టుకోండి.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరచడం ద్వారా తమ హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు)

అది నా ట్రాక్ రికార్డ్. అవినీతి మీ (ప్రతిపక్షం వారినుద్దేశించి) ట్రాక్ రికార్డ్. నీతివంతమైన పరిపాలన ఇవ్వడం నా ట్రాక్ రికార్డ్. ప్రతిపక్షం వారు ఏ విధంగా వక్రీకరించుకుంటున్నారంటే చేసిన తప్పులకు అప్రతిష్టపాలై మా ప్రభుత్వాన్ని ఎదురు విమర్శించే పరిస్థితికి వచ్చారు. రాయలసీమ ప్రాంతానికి, కరువు ప్రాంతాలకు నీరు ఇవ్వాలని దృఢ సంకల్పంతో మా ప్రభుత్వం

ముందుకు వెళుతుంది. ఎట్టి పరిస్థితులలో నీరు రాకుండా చేయాలని ప్రతిపక్షం వారు ప్రయత్నిస్తున్నారు.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

రాష్ట్రానికి గత ప్రభుత్వం ఎన్ని ప్రాజెక్టులిచ్చింది. మా ప్రభుత్వం పారదర్శకంగా ప్రాజెక్టులను ఇచ్చింది. పారదర్శకత పాటిస్తున్నాం కనుక రెండు కంపెనీలతో కాకుండా పది కంపెనీలతో టెండర్లలో పాల్గొనేవిధంగా చేసుకోవచ్చు. సంవత్సర కాలంలో పూర్తి చేసే ఏ కంపెనీకైనా కేటాయించడానికి మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

(ట్రెజరీబెంచెస్ నుంచి హర్షధ్వానాలు)

రెండు కంపెనీలు వచ్చాయంటే, టెండర్ నోటీసులు మీరు (ప్రతిపక్షం వారినుద్దేశించి) చూడలేదా, మీ దగ్గర అవినీతి డబ్బు ఉంది, దానిని ఖర్చుపెట్టి ప్రాజెక్టులు పూర్తిచేయాల్సింది. ప్రాజెక్టులను ఎందుకు పూర్తిచేయలేదని నేను ప్రతిపక్షం వారిని అడుగుతున్నాను. కర్ణాటక ముఖ్యమంత్రి గారితో మాట్లాడి తుంగభద్ర హైలెవెల్ కెనాల్‌కు లైనింగ్ కోసం ఒప్పించాం, ఎవరూ చేయలేని పని మేం చేయగలిగాం. ఎప్పుడూ రాని నీరు 32 టీఎంసీలు రావాలని, ఎక్కువగా రాయలసీమ ప్రాంతానికి నీరు తీసుకొని వచ్చే అవకాశం వస్తుంది. అదేవిధంగా పోలవరం ప్రాజెక్ట్ కోసం చత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి వెళ్ళి ముఖ్యమంత్రితో మాట్లాడాం. అలాగే ఒరిస్సా ముఖ్యమంత్రి గారితో కూడా మాట్లాడుతున్నాం.

ఆనాటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గారు హంద్రీ-నీవా, నగరీ-గాలేరు, తెలుగుగంగా ప్రాజెక్టులను ప్రారంభించారు.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరచడం ద్వారా తమ హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు)

తోటపల్లి, వెలిగొండ ప్రాజెక్టులను నేను ప్రారంభించాను. మా ప్రభుత్వం ప్రారంభించిన ప్రాజెక్టులను మా ప్రభుత్వమే పూర్తి చేస్తుంది. ఆ దశ తొందరలోనే ఉంది దానికి మీకు (ప్రతిపక్షం వారినుద్దేశించి) అసూయ ఉంది. అనంతపురం జిల్లాకు నీరు కావాలా, లేదా, ఐదు సంవత్సరాలు త్రాగు నీరు ఇవ్వకపోతే ఓపిక పడతారా అని అనంతపురం జిల్లా నుంచి వచ్చిన గౌరవసభ్యులు విశ్వేశ్వర రెడ్డి గారిని అడుగుతున్నాను. అనంతపురం జిల్లాకు నీరు వస్తుందంటే ఎందుకు బాధపడుతున్నారు?

నేను పుట్టిన జిల్లా చిత్తూరు జిల్లా. ఆ జిల్లాలో చాలా ఇబ్బందులున్నాయి. ఈ సంవత్సరం ఎట్టి పరిస్థితులలో కూడా పుంగనూరు వరకు నీరు తీసుకొనిపోయే బాధ్యతను నేను తీసుకుంటున్నాను. మదనపల్లికి, గండికోటకు కూడా నీరు ఇస్తాం. ఇవి తప్పకుండా జరుగుతాయని తెలియజేస్తున్నాను. నీరు కావాలంటే రూ.1,300 కోట్లు ఖర్చుపెడితే ఐదు సంవత్సరాలలో రూ.13,000 కోట్లకు పైగా ఆదాయం రైతులకు వస్తుంది. ఇది తెలుగుదేశం పార్టీ దూరదృష్టితో చేస్తుంది. అవినీతి జరిగిందంటే శాసనసభ్యులు, అధికారులు నిద్రపోతున్నారని అర్థం. మీకు (ప్రతిపక్షం వారినుద్దేశించి) శక్తి ఉంటే ఒక కాంట్రాక్ట్ వేయించండి, దానికి నేను కేటాయించకుంటే నా తప్పు పట్టమని మరొకసారి చెబుతున్నాను.

ఆనాడు ప్రాజెక్టులలో క్వాలిటీ లేకుంటే క్వాలిటీ కంట్రోల్ కోసం సుబ్బరామి రెడ్డి అన్న వ్యక్తిని పెట్టి ప్రతి ప్రాజెక్టులో క్వాలిటీ ఉండేటట్లు పరిపూర్ణంగా చేశాం. ఇప్పుడు కూడా క్వాలిటీలో రాజీపడబోము. జీవో నం.22 గురించి, చాలా జీవోల గురించి ప్రతిపక్ష పార్టీ సభ్యులు మాట్లాడుతున్నారు. జీవోల విడుదలలో ప్రభుత్వం పారదర్శకంగా ఉంటుంది. ఒక పరిమిత సమయం పెట్టుకొని పనులు పూర్తి చేస్తాం. రాబోయే ఐదు సంవత్సరాలలో రాష్ట్రాన్ని కరువురహిత రాష్ట్రంగా చేయాలన్నది తెలుగుదేశం పార్టీ ఆలోచన.

(ట్రెజరీబెంచెస్ నుంచి హర్షధ్వానాలు)

దీనిని సాధించి తీరుతామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

పట్టిసీమ ప్రాజెక్టు వల్ల తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా రైతాంగానికి నష్టం వాటిల్లుతుందని వక్రీకరించి ప్రతిపక్షం వారు మాట్లాడుతున్నారు. ఈ రెండు జిల్లాలు తెలుగుదేశం పార్టీని అభిమానించిన జిల్లాలు. ఈ జిల్లాలకు అన్యాయం చేసే పరిస్థితి ఉండదు. సముద్రంలోకి వెళ్ళే నీటిని మాత్రమే కృష్ణా డెల్టాకు తీసుకొని వచ్చి, అక్కడ మిగిలిన నీటిని రాయలసీమకు మళ్ళిస్తాం. ఈ విషయంలో ఏ మాత్రం అనుమానం లేదు. నీరు తగ్గితే, ఒక నీటి చుక్కను మళ్ళించే సమస్య రాదు. వ్యవసాయానికి, త్రాగునీరును ఉపయోగించిన తరవాత మిగిలిన నీరు మాత్రమే రాయలసీమకు వస్తాయి తప్ప, కృష్ణాడెల్టాకు అన్యాయం చేసే పరిస్థితి ఉండదని తెలియజేస్తున్నాను.

**The House stands adjourned to meet again tomorrow at 9.00 A.M i.e. Tuesday 17th March, 2015.**

**(Then the House adjourned at 2.00 PM to meet at again at 9.00 AM on Tuesday the 17th of March 2015)**

* * *